# సూర్య

SURYA

www.surya.news

సంపుటి : 17 | సంచిక : 233 | విజయవాడ | ఆదివారం 05, జనవరి 2025 | పేజీలు : 8 | వెల : రూ.5/-




ప్రధాన మంత్రి కేంద్రంలో వర్గీకరణ చెయ్యాలి 02



కమీషనర్‌పై వైసీపీ నాయకుల ఆగ్రహం 02





## ఏపీ పోలవరం ప్రాజెక్టుతో తెలంగాణకు ముప్పు?

- ఐఐటీ బృందంతో అధ్యయనానికి రేవంత్ రెడ్డి ఆదేశాలు
- నెల రోజుల్లో నివేదిక సిద్ధం చేయాలని ఆదేశం
- సమన్వయం కోసం ప్రత్యేక అధికారిని నియమించాలన్న రేవంత్ రెడ్డి
- భద్రాచలం ఆలయానికి ముప్పు ఏర్పడే అవకాశాలపై అధ్యయనం చేయనున్న బృందం

**హైదరాబాద్, సూర్యప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు కారణంగా తెలంగాణ మీద పడే ప్రభావాన్ని అధ్యయనం చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఐఐటీ హైదరాబాద్ బృందంతో అధ్యయనం చేయించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నెల రోజుల్లో దీనికి సంబంధించి సమగ్ర నివేదిక సిద్ధం చేయాలన్నారు. ఐఐటీ హైదరాబాద్ బృందంతో సమన్వయం చేసుకోవడానికి ప్రత్యేక అధికారిని నియమించాలని సీఎం ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టు వల్ల భద్రాచలం ఆలయానికి ముప్పు ఏర్పడే అవకాశాలపై ఐఐటీ హైదరాబాద్ 02

## ట్రంప్‌కు శిక్ష తప్పదు..

### కానీ జైలుకు వెళ్లే పరిస్థితి రాదు.. అదెలాగంటే!

- హష్ మనీ కేసులో ఈ నెల 10 న తుదితీర్పు
- ఈ కేసులో ట్రంప్ ను ఇప్పటికే దోషిగా తేల్చిన జ్యూరీ

02




8న విశాఖకు రానున్న

## ప్రధాని మోదీ



- ఏపీలో ప్రధాని మోదీ పర్యటన
- విశాఖలో ఏయూ ఇంజినీరింగ్ కాలేజి మైదానంలో సభకు హాజరు
- వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్న ప్రధాని

02

**ఢిల్లీ, సూర్యప్రతినిధి:** ప్రధాని నరేంద్ర మోదీ ఏపీకి రానున్నారు. ఈ నెల 8న మోదీ విశాఖలో పర్యటించ నున్నారు. జనవరి 8 సాయంత్రం 4.15 గంటలకు

అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో

## ఓడిపోయాం!



- కేసీఆర్ దేశాన్ని శాసించే రోజులు వస్తాయన్న కేటీఆర్
- పరిపాలన చేతకాక తెలంగాణ దివాళా తీసిందంటున్నారని ఆగ్రహం
- దెబ్బతిన్నది మేడిగడ్డ బ్యారేజీ కాదు... రేవంత్ రెడ్డి బుర్ర అని మండిపాటు

02

జస్ప్రీత్ బుమ్రా

## గాయం




- సిడ్నీ వేదికగా ఆసీస్, భారత్ ఐదో టెస్టు
- గాయం కారణంగా మ్యాచ్ మధ్యలో మైదానం వీడిన బుమ్రా
- బుమ్రా వెన్నునొప్పితో బాధపడుతున్నట్లు తెలిపిన ప్రసిద్ధ్ కృష్ణ
- స్కానింగ్ రిపోర్ట్స్ వచ్చిన తర్వాత మరింత స్పష్టత వస్తుందని వెల్లడి

02




## విశాఖకు త్వరలోనే మెట్రో రైలు రాబోతోంది: సీఎం చంద్రబాబు

- విశాఖలో నేవీ డే వేడుకలు
- చీఫ్ గెస్టుగా హాజరైన సీఎం చంద్రబాబు
- విశాఖ ఏపీకి ఆర్థిక రాజధాని అని వ్యాఖ్యలు
- నేవీ విన్యాసాలు అద్భుతంగా ఉన్నాయని కితాబు

**విశాఖ, సూర్యప్రతినిధి:** విశాఖపట్నంలో నేడు నిర్వహించిన నేవీ డే వేడుకలకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, విశాఖ నగరం ఏపీకి ఆర్థిక రాజధాని అని పేర్కొన్నారు. విశాఖకు త్వరలోనే మెట్రో రైలు రాబోతోందని వెల్లడించారు. విశాఖపట్నం నగరం ప్రశాంతతకు మరోపేరు అని అభివర్ణించారు. విశాఖ నగరాన్ని టెక్నాలజీ హబ్ గా మార్చేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తెలిపారు. ఇక, విశాఖ 02

## పవన్ కల్యాణ్ రియల్ గేమ్ చేంజర్



- రాజమండ్రిలో గేమ్ చేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్
- ముఖ్య అతిథిగా పవన్ కల్యాణ్
- పవన్ నాడు రాజమండ్రిలో నిర్వహించిన ర్యాలీ గుర్తొస్తోందన్న రామ్ చరణ్

**రాజమండ్రి, సూర్యప్రతినిధి:** రాజమండ్రిలో ఏర్పాటు చేసిన గేమ్ చేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్లో హీరో రామ్ చరణ్ మాట్లాడారు. సినిమా మీద, సినీ పరిశ్రమ మీద ప్రేమతో చాలా దూరం 02





# జగన్ గాలిలో కాకుండా రోడ్లపైకి వచ్చి చూడాలి



- విజయవాడలో లోకేశ్ ప్రెస్ మీట్
- తమది ప్రజా ప్రభుత్వమని స్పష్టీకరణ
- ఇచ్చిన హామీలే కాకుండా, హామీ ఇవ్వనివి కూడా అమలు చేస్తున్నామని వెల్లడి
- ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఎవరూ అడగకుండానే అమలు చేస్తున్నామని వివరణ

**అమరావతి, సూర్యప్రతినిధి:** విజయవాడ పాయకాపురం జూనియర్ కళాశాలలో ఇవాళ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించిన అనంతరం రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను 02

### నాంపల్లి కోర్టుకు వచ్చి పూచీకత్తు పత్రాలు సమర్పించిన అల్లు అర్జున్



- సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో నిన్న బెయిల్
- మామ చంద్రశేఖర్ రెడ్డితో కలిసి వచ్చిన అల్లు అర్జున్
- పూచీకత్తు పత్రాలను న్యాయమూర్తికి సమర్పించిన నటుడు

02

## ఈడీ మళ్లీ నోటీసులు



- కాకినాడ పోర్టు వ్యవహారంలో వైసీపీ సీనియర్ నేతకు ఈడీ నోటీసులు
- ఇప్పటికే జారీ చేసిన పలు నోటీసులకు వివిధ కారణాలతో విచారణకు హాజరుకాని వైనం
- తాజాగా మళ్లీ నోటీసులు జారీ చేసిన ఈడీ.. సోమవారం విచారణకు హాజరు కావాలని ఆదేశం

02

ఆ మూడు తేదీల్లోనే శ్రీవారిని


## దర్శించుకోవాలని అనుకోవద్దు



**తిరుమల, సూర్యప్రతినిధి:** త్వరలో తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాలు కల్పిస్తున్న నేపథ్యంలో, భక్తులకు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు కీలక విజ్ఞప్తి చేశారు. జనవరి 10 నుంచి 19 వరకు శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వారాలు తెరిచే ఉంటాయని... జనవరి 10, 11, 12 తేదీల్లోనే స్వామివారిని దర్శించుకోవాలని అనుకోకండి అని పేర్కొన్నారు. 02

మంచు తెరల చాటున ఉత్తర భారతం..

## రవాణా వ్యవస్థ అస్తవ్యస్తం



- ఉత్తరాది రాష్ట్రాలను వణికిస్తున్న విపరీతమైన చలి, పొగమంచు
- కనిష్ట స్థాయికి పడిపోయిన విజిబిలిటీ
- ఢిల్లీ ఎయిర్‌పోర్టులో పెద్ద సంఖ్యలో విమానాల రద్దు
- కొన్ని ఫ్లైట్స్‌ను దారి మళ్లిస్తున్న ఎయిర్‌లైన్స్
- రైలు సర్వీసులపైనా పొగమంచు ప్రభావం

**ఢిల్లీ, సూర్యప్రతినిధి:** గత రెండు రోజులుగా మంచు తెరల చాటున ఉన్న ఉత్తర భారతదేశంలో పరిస్థితులు అదే విధంగా కొనసాగుతున్నాయి. ఇవాళ (శనివారం) కూడా తీవ్రమైన చలితో పాటు దట్టమైన పొగమంచు కురుస్తోంది. శనివారం ఉదయం విజిబిలిటీ కనిష్ఠ స్థాయికి పడిపోయింది. రెండు మూడు మీటర్ల దూరం కూడా స్పష్టంగా కనిపించే పరిస్థితి లేదు. దీంతో ఉత్తర భారత రాష్ట్రాలలో రవాణా వ్యవస్థ అస్తవ్యస్తమైంది. ఎయిర్‌పోర్టులో రన్‌వేపై విజిబిలిటి మూడు మీటర్ల కంటే ఎక్కువ 02



ఒక్క పథకం అమలు

## చేయట్లేదు

**అమరావతి, సూర్యప్రతినిధి:** ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరునెలలు గడుస్తున్నా మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల్ని అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ వైసీపీ అధినేత వైఎస్ జగన్ సీఎం చంద్రబాబుపై 02



# గుంటూరు జీఎంసీ కమీషనర్‌పై వైసీపీ నాయకుల ఆగ్రహం

## విధులను బహిష్కరించి నిరసన చేపట్టిన కార్పొరేషన్ సిబ్బంది

**గుంటూరు కార్పొరేషన్ సూర్యన్యూస్:** శనివారం ఉదయం గుంటూరు నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశం గందరగోళంగా మారింది. కౌన్సిల్ సమావేశం ప్రారంభం కాగానే ఆదాయ-వ్యయాలపై చర్చ జరుగుతోంది. వచ్చిన ఆదాయం.. చేసిన వ్యయాల గురించి సమావేశంలో వివరిస్తున్నారు. వెంటనే డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు జోక్యం చేసుకున్నారు . అవన్నీ తప్పుడు లెక్కలంటూ విరుచుకుపడ్డారు. ఆవేశంతో కొన్ని అభ్యకరమైన వ్యాఖ్యలు చేశారు. దీంతో అధికారులు మండిపడ్డారు. ఈలోగా కమిషనర్ జోక్యం చేసుకున్నారు. అధికారులను ఇబ్బంది పెట్టే విధంగా మాట్లాడడం సరికాదన్నారు. కొన్ని పదాలను వాడడం మంచిది కాదని, వాటిని ఉపసంహరించుకోవాలన్నారు. మళ్లీ అలాంటి పదాలు రిపీట్ కావడంతో కమిషనర్ ఆగ్రహంతో రగిలిపోయారు. డిప్యూటీ మేయర్ వ్యాఖ్యలు సరిగా లేవని, జోక్యం చేసుకోవాలని మేయర్ మనోహర్ నాయుడుకు వివరించారు కమిషనర్. మేయర్ సైలెంట్‌గా ఉండిపోయారు. ఇలాంటి వ్యాఖ్యల వల్ల సమావేశం నుంచి తాము వెళ్లిపోతున్నట్లు తెలిపారు.



### ఆ మూడు తేదీల్లోనే శ్రీవారిని దర్శించుకోవాలని అనుకోవద్దు

**మొదటిపేజీ తరువాయి**

టోకెన్లు తీసుకోవాలన్న ఆత్రుతలో తోసుకోవద్దని సూచించారు. 10 రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనాలు ఉంటాయని, ఈ నెల 19 లోపు ఎప్పుడైనా శ్రీవారిని దర్శించుకోవచ్చని బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. వైకుంఠ ఏకాదశి టోకెన్లు జారీ చేయనున్న కేంద్రాల్లో ఏర్పాట్లు వేగవంతంగా జరుగుతున్నాయని, ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు సమీక్ష చేపడుతున్నానని వివరించారు. టీటీడీ ఈవో శ్యామలరావుతో ఏర్పాట్లపై చర్చించానని వెల్లడించారు. సామాన్య భక్తులకే పెద్దపీట వేస్తున్నామని స్పష్టం చేశారు. సామాన్య భక్తులకు అనుగుణంగానే ఏర్పాట్లు చేస్తున్నామని, వీఐపీలకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వడంలేదని తెలిపారు.

### మంచు తెరల చాటున ఉత్తర భారతం... రవాణా వ్యవస్థ అస్తవ్యస్తం

**మొదటిపేజీ తరువాయి**

లేకపోవడంతో వందలాది విమాన సర్వీసులు రద్దవుతున్నాయి. ఈ అనివార్య పరిస్థితుల్లో ఢిల్లీ ఎయిర్‌పోర్టు నుంచి బయలుదేరాల్సిన విమానాలను ఎయిర్‌లైన్స్ సంస్థలు పెద్ద సంఖ్యలో తాత్కాలికంగా రద్దు చేస్తున్నాయి. మరికొన్నింటిని దారి మళ్లిస్తున్నాయి. రాత్రి 12.15 గంటల నుంచి 1.30 గంటల సమయంలో 15 విమానాలను వేరే విమానాశ్రయాలకు పంపించాల్సి వచ్చింది. రాత్రి నుంచి ఉదయం వరకు దాదాపు 43 సర్వీసులు రద్దయ్యాయి. 255 ఫ్లైట్స్ ఆలస్యమయ్యాయి. దీనిని బట్టి అక్కడ పొగమంచు ప్రభావం ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఉత్తర భారతదేశంలో శుక్రవారం నుంచి ఇవే పరిస్థితులు కొనసాగుతున్నాయి. మూడు రోజుల్లో 400లకు పైగా ఫ్లైట్స్ ఆలస్యమయ్యాయి. రైలు సర్వీసుల విషయంలో కూడా ఇవే ఇబ్బందులు ఎదురవుతున్నాయి. విజిబిలిటీ సరిగా లేకపోవడంతో ఉత్తర భారతదేశంలోని చాలా రాష్ట్రాల్లో పెద్ద సంఖ్యలో రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి.

## ఈడీ మళ్లీ నోటీసులు

కాకినాడ పోర్టు వ్యవహారంలో వైసీపీ సీనియర్ నేత, రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మరోసారి నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే పలు నోటీసులు జారీ చేసినప్పటికీ వివిధ కారణాలతో ఆయన విచారణకు హాజరుకాలేదు. ఈ నేపథ్యంలో తాజాగా మళ్లీ నోటీసులు జారీ చేసిన ఈడీ.. సోమవారం తమ ఎదుట విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. కాకినాడ సీ పోర్టు లిమిటెడ్, సెజ్‌లో కర్నాటి వెంకటేశ్వర రావు వాటాలను బలవంతంగా లాక్కున్నారని విజయసాయిరెడ్డి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో కేవీ రావు ఫిర్యాదును పరిశీలించిన ఈడీ.. విజయసాయిరెడ్డి మనీ లాండరింగ్‌కు పాల్పడినట్లు గుర్తించింది. ఈమేరకు ఆయనకు నోటీసులు జారీ చేసింది. అయితే, ఇప్పటికే జారీ చేసిన నోటీసులకు పలు కారణాలతో విచారణకు హాజరుకాలేనంటూ విజయసాయిరెడ్డి తెలిపారు. ఇక తాజా నోటీసుల నేపథ్యంలో ఆయన విచారణకు హాజరవుతారా? లేదా? అనేది చూడాల్సి ఉంది.

### నాంపల్లి కోర్టుకు వచ్చి పూచీకత్తు పత్రాలు సమర్పించిన అల్లు అర్జున్

సినీ నటుడు అల్లు అర్జున్ ఈరోజు మధ్యాహ్నం నాంపల్లి కోర్టుకు హాజరయ్యారు. నాంపల్లి కోర్టులో బెయిల్ పూచీకత్తు పత్రాలను న్యాయమూర్తికి సమర్పించారు. ఆ తర్వాత అక్కడి నుంచి నేరుగా తన ఇంటికి వెళ్లారు. తన మామ చంద్రశేఖర్ రెడ్డితో కలిసి ఆయన నాంపల్లి కోర్టుకు వచ్చారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్ ఏ11గా ఉన్నారు. గత నెలలో పుష్ప-2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందారు. ఆమె కొడుకు తీవ్రంగా గాయపడి సికింద్రాబాద్‌లోని కిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ కేసుకు సంబంధించి చిక్కడపల్లి పోలీసులు అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేశారు. ఆ తర్వాత హైకోర్టు ఆయనకు నాలుగు వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. నిన్న నాంపల్లి కోర్టు షరతులతో కూడిన పూర్తిస్థాయి బెయిల్ ఇచ్చింది. రూ.50 వేల చొప్పున రెండు పూచీకత్తులు సమర్పించాలని కోర్టు ఆదేశించింది. సాక్షులను ప్రభావితం చేయవద్దని, కేసును ప్రభావితం చేసేలా వ్యాఖ్యలు చేయవద్దని షరతులు విధించింది. రెండు నెలల పాటు ప్రతి ఆదివారం చిక్కడపల్లి పోలీసుల ఎదుట వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశించింది. ఈ క్రమంలో ఈరోజు నాంపల్లి కోర్టుకు వచ్చిన అల్లు అర్జున్ పూచీకత్తు పత్రాలు సమర్పించారు.

### పవన్ కల్యాణ్ రియల్ గేమ్ చేంజర్

**మొదటిపేజీ తరువాయి**

నుంచి వచ్చిన అభిమానులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని వెల్లడించారు. ఇవాళ రాజమండ్రిలో ఈ జనసముద్రాన్ని చూస్తుంటే, నాడు పవన్ కల్యాణ్ గారూ ఇదే రాజమండ్రిలో మొదటిసారి నిర్వహించిన ర్యాలీ గుర్తుకొస్తోందని అన్నారు. "రాజమండ్రిలో గేమ్ చేంజర్ షూటింగ్ ను చాలా రోజుల పాటు చేశాం. ఎంతో బిజీ షెడ్యూల్ లో కూడా ప్రీ రిలీజ్ ఈవెంట్ కు వచ్చినందుకు పవన్ కల్యాణ్ గారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాం. ఈ కార్యక్రమానికి వచ్చిన సినిమాటోగ్రఫీ మంత్రికి, ఇతర మంత్రులకు ధన్యవాదాలు. చాలా మాట్లాడదాం అనుకుని వచ్చాను కానీ, చాలా టెన్షన్ గా ఉంది. ఈ సినిమాకు గేమ్ చేంజర్ అని శంకర్ గారు ఎందుకు పెట్టారో తెలియదు కానీ... నిజంగానే ఈ సినిమా గేమ్ చేంజర్. నేను తెరపై గేమ్ చేంజర్ పాత్రను చేసి ఉండొచ్చు కానీ... మీకందరికీ తెలుసు... ఇవాళ భారతదేశ రాజకీయాల్లో ఉన్న ఏకైక గేమ్ చేంజర్ పవన్ కల్యాణ్ గారే. ఇవాళ ఆయన పక్కన నిల్చోవడాన్ని అదృష్టంగా భావిస్తాను. జనం కోసం ఇంత తపన పడి, ఇంత ఆలోచించే వ్యక్తి పక్కన ఉండడం... ఆయన కుటుంబంలోనే పుట్టడం అదృష్టంగా భావిస్తాను. శంకర్ గారు తన సినిమాల్లో నిజజీవితంలోని వ్యక్తులనే పాత్రలుగా మలిచి కథలు రాస్తుంటారు. నిజజీవితంలో పవన్ కల్యాణ్ వంటి వ్యక్తిని చూసి రాసిన క్యారెక్టరే గేమ్ చేంజర్. సమయాభావం వల్ల ఎక్కువ సేపు మాట్లాడలేకపోతున్నాను... మరో వేదికపై ఎక్కువ సేపు మాట్లాడతాను... మా డిప్యూటీ సీఎం గారు, మా ఓజీ మాట్లాడితే వినాలని నాకు కూడా ఉంది... ఓకేనా" అంటూ రామ్ చరణ్ తన బాబాయి పవన్ పాదాలకు నమస్కరించారు.

### విశాఖకు త్వరలోనే మెట్రో రైలు రాబోతోంది: సీఎం చంద్రబాబు

**మొదటిపేజీ తరువాయి**

సాగరతీరంలో భారత నావికాదళం నిర్వహించిన విన్యాసాలు కళ్లు చెదిరేలా ఉన్నాయని పేర్కొన్నారు. నేవీ సిబ్బంది క్రమశిక్షణ చూస్తుంటే ముచ్చటేస్తోందని, గతంలో అనేక పర్యాయాలు తాను విశాఖ వచ్చానని, కానీ ఈసారి చాలా సంతోషంగా అనిపిస్తోందని తెలిపారు. గతంలో హుద్ హుద్ తుపాను విలయం సృష్టించిన సమయంలో, ఆపన్నులను ఆదుకునేందుకు నేవీ సహకారం మరువలేనిదన్నారు.

# ప్రధాన మంత్రి కేంద్రంలో వర్గీకరణ చెయ్యాలి

**బీజేపి పాలిత రాష్ట్రాలలో వర్గీకరణ చేయాలి - రేవంత్ రెడ్డికి మాదిగలు రుణపడి ఉంటారు : ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ జాతీయ అధ్యక్షుడు డా మామిడి సుదర్శన్**

హైదరాబాద్, సూర్య ప్రతినిధి: కొందరు నాయకులు తప్పుడు నిర్ణయాల మేరకు ఎన్నికలలొ రేవంత్ రెడ్డికి మాదిగలు ఓట్లు వేయనప్పటికి అవన్నీ మనస్సులో పెట్టుకోకుండా ఎస్సీ వర్గీకరణ చేస్తున్న సీయం రేవంత్ రెడ్డి కి తెలంగాణ మాదిగ సమాజం రుణపడి పడి ఉంటారని, అలాగే లోకసభ ఎన్నికలలో ఓట్లు చేయించుకున్న ప్రధాని మోడీ వెంటనే కేంద్రం ప్రభుత్వంలో కమిటీ వేయాలని, అలాగే బీజేపి పాలిత రాష్ట్రాలలో వర్గీకరణ చెయ్యాలని ఆయా ముఖమంత్రులను ఆదేశించాలని ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ జాతీయ అధ్యక్షులు డా మామిడి సుదర్శన్ డిమాండ్ చేశారు.. ఈరోజు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన పత్రికా సమావేశంలో అయన మాట్లాడుతూ..దేశంలో మొదటసారిగా 1975 లో పంజాబ్ రాష్ట్రంలో వర్గీకరణ చేసి ఎస్సీలలోని ఉప కులాలకు సామజిక న్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీనే అని గుర్తు చేశారు. తెలుగు రాష్ట్రాలలో మాల సివిల్ సర్వీస్ అధికారులు 35 పైగా ఉండగా మాదిగలు కేవలం ఇద్దరు ఐఏఎస్, ముగ్గురు ఐపీఎస్ లు మాత్రమే ఉన్నారని వారిలో 3 ప్రమోషన్ ద్వారా అయ్యారని, కాబట్టి బీజేపి ప్రభుత్వం కేంద్రం ప్రభుత్వంలో మరియు సెంట్రల్ సర్వీసెస్, ప్రభుత్వ రంగ కంపెనీలలో, %చీూఖీణజ% లోన్స్, పారిశ్రామిక లోన్స్ లలో వర్గీకరణ అమలు చేయాలని, బీజేపి అధికారంలో ఉన్న గుజరాత్, మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్ గడ్, అస్సాం రాష్ట్రాలలో వర్గీకరణ చేయాలని సుదర్శన్ డిమాండ్ చేశారు. ఈ దిశగా కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు కృషి చెయ్యాలని కోరారు. దేశంలోని 1097 ఎస్సీ ఉప కులాలకు న్యాయం చెయ్యాలంటే అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలోని వర్గీకరణ చెయ్యాలని సుదర్శన్ అన్నారు. 1998 లో చేసిన తప్పుల తడక వర్గీకరణ సుప్రీంకోర్టు కొట్టేయడంతో తెలుగు రాష్ట్రాలనుండి ఎవ్వరు రివ్యూ పిటిషన్ వేయలేదని, పార్లమెంట్ లో కూడా చట్టం తేలేదని కొందరు నాయకులు కేవలం రాజకియ పార్టీలకు మాదిగల ఓట్లు వేయించి ఉపాధి పొందరని సుదర్శన్ ఘాటుగా విమర్శించారు. పంజాబ్ కు చెందిన దావేందర్ సింగ్ అనే మహానుభావుడు సుప్రీంకోర్టు తీర్పుపై రివ్యూ పిటిషన్ వేసి వీరోచితంగా ఒంటరి పోరాటం చేసి 2024 లో వర్గీకరణ సాధించాడు. 2024 ఆగస్టులో సుప్రీంకోర్టు వర్గీకరణ అనుకూల తీర్పు ఇచ్చిన తర్వాత, పంజాబ్, హర్యానా, తమిళనాడు ప్రభుత్వాలు కోర్టులో "స్టే" ఎత్తేసారు కాబట్టి కమిటీలు కాకరకాయలు అంటూ కాలయాపన చేయకుండా తమ రాష్ట్రాలలో వర్గీకరణ అమలు చేస్తూ సామజిక న్యాయం పట్ల తమ చిత్తశుద్ధిని నిరూపించుకున్నాయి. కాంగ్రెస్ వర్కింగ్ నేషనల్ ప్రెసిడెంట్ శ్రీ రాహుల్ గాంధీ ఆదేశం మేరకు కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలు వర్గీకరణపై కమిటీలు వేసి వర్గీకరణ అమలుకు జెట్ స్పీడుతో వెళుతున్నాయి. ఈ రాష్ట్రాలలో మాదిగలు కొందరి తప్పుడు ప్రచారాలకు మోసపోయి కాంగ్రెస్ పార్టీలకు ఓటు వేయలేదు. అయినా సరే ముఖ్యమంత్రులు శ్రీ సిద్దరామయ్య, శ్రీ రేవంత్ రెడ్డిలు వర్గీకరణ ప్రక్రియను చేస్తున్నారు వారికీ మాదిగలు రుణపడి ఉంటారని సుదర్శన్ అన్నారు. సుప్రీంకోర్టులో మేమె వర్గీకరణ చేశామని తప్పుడు ప్రచారం చేసి, ప్రతి



ఎన్నికలలో మాదిగల ఓట్లతో అధికారంలోకి వచ్చిన బీజేపి వర్గీకరణ విషయం మర్చిపోయిందని సుదర్శన్ అన్నారు.

**ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ ఢిమాండ్స్ :**

- బీజేపీ ఆద్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం కేంద్రంలోను ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి.
- ప్రధాని మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు వెంటనే కేంద్ర ప్రభుత్వంలో వర్గీకరణ చేయడానికి ఒక కమిటీ వేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఇందుకోసం జస్టిస్ ఉష మెహ్రా కమిషన్ ఇచ్చిన సూచనలు తీసుకోవాలి.
- ఐఏఎస్ ఐపీఎస్, ఐఆరెస్స్ ఉద్యోగాలతో పాటు సెంట్రల్ సర్వీసెస్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, బ్యాంకులు, రైల్వేలు, విమానయాన శాఖ, ఎల్ఐసి, పోర్టులు, ఇలా అన్ని ప్రభుత్వ రంగ కంపెనీలలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి.
- కేంద్రం అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకాలైన %చీూఖీణజ% లోన్స్, పారిశ్రామిక లోన్స్ లలో వర్గీకరణ అమలు చేయాలి.
- బీజేపీ పాలిత రాష్ట్రాలలో వర్గీకరణ చేయాలి.
- బీజేపీ అధికారంలో ఉన్న ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, ఒరిస్సా, ఛత్తీస్ గడ్, గోవా, అస్సాం లలో వెంటనే వర్గీకరణ చేయాలి వర్గీకరణ చేయాలి
- అలాగే బీజేపీ కాంగ్రెసేతర పార్టీలు కూడా తాము అధికారంలో ఉన్న సీఎంలు నితీష్ కుమార్ బీహార్ లో, మమతా బెనర్జీ పశ్చిమ బెంగాల్ లో కూడా వర్గీకరణ చేయాలనీ డిమాండ్ చేస్తున్నాము.
- దేశంలోని 33 రాష్ట్రాలు %ు% కేంద్ర పాలిత ప్రాంతాలలో దాదాపు 1097 ఎస్సీ ఉప కులాలకు న్యాయం చెయ్యాలంటే అన్ని రాష్ట్రాలలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి.
- అపుడు మాత్రమే బాబాసాహెబ్ అంబెడ్కర్ కలలుగన్న ఆశయాలు నెరవేరతాయి దేశంలో సామజిక న్యాయం వస్తుంది, సమ సమాజము వస్తుందని ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ బలంగా నమ్ముతున్నది. ఈ కార్యక్రమంలో డా మామిడి సుదర్శన్ తో పాటు తెలంగాణ ఇంచార్జి పులిగిల్ల బాలయ్య, ఆంధ్రప్రదేశ్ గోదావరి జిల్లాల కన్వీనర్ కొడమంచిలి రమణ, రాయలసీమ ఇంచార్జి మేనుగ గోపాల్, ఏలూరు జోన్ జొన్నకూటి ప్రసాద్, తెలంగాణ నాయకులు రమేష్, హైకోర్టు లాయర్ విజయ తదితరులు పాల్గొన్నారు.

### ఒక్క పథకం అమలు చేయట్లేదు

**మొదటిపేజీ తరువాయి**

మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన పలు హామీలు, వాటిని పెంచి ఇస్తామంటూ చంద్రబాబు ఇచ్చిన హామీలు, వాటిని అమలు చేయకుండా ఆలస్యం చేస్తున్న తీరును టార్గెట్ చేస్తూ ఎక్స్ లో జగన్ సుదీర్ఘ పోస్టు పెట్టారు. చంద్రబాబు గారూ.. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలపై ఇంతటి బరితెగింపా? మేనిఫెస్టోపై ఇంతటి తేలిక తనమా? ప్రజలకు ఇచ్చిన మాటను అమలు చేయకుండా టేక్ ఇట్ గ్రాంటెడ్‌గా తీసుకుంటారా? లక్షలమంది తల్లులకు, పిల్లలకు, రైతులకు ఇంతటి ద్రోహం తలపెడతారా? అంటూ జగన్ ట్వీట్ లో ఏకి పారేశారు. అధికారంలోకి వస్తే తల్లికి వందనం అని, ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ ఏడాదికి రూ.15వేలు చొప్పున ఇస్తామన్నారు, అధికారంలోకి రాగానే అంతకుముందు మేం ఇస్తున్న అమ్మ ఒడి పథకాన్ని సైతం ఆపేశారని గుర్తుచేశారు.

# కేజ్రీవాల్‌కు పోటీగా మాజీ ఎంపీ..

దిల్లీ: దేశ రాజధాని దిల్లీలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘం ఇంకా షెడ్యూల్ ప్రకటించనప్పటికీ.. రాజకీయ వేడి మాత్రం రాజుకుంది. ఇప్పటికే ప్రధాన పార్టీలు అభ్యర్థుల పేర్లను ఖరారు చేస్తున్నాయి. తాజాగా భారతీయ జనతా పార్టీ దిల్లీ ఎన్నికలకు అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు పోటీగా మాజీ ఎంపీని బరిలోకి దింపింది. తొలి జాబితాలో 29 స్థానాలకు భాజపా అభ్యర్థులను ప్రకటించింది. న్యూదిల్లీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మాజీ ఎంపీ పర్వేశ్‌వర్మ పేరును ఖరారు చేసింది. ఇదే స్థానం నుంచి ఆప్ నేత కేజ్రీవాల్ పోటీ చేస్తున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ కూడా ఈ స్థానానికి మాజీ సీఎం షీలాదీక్షిత్ కుమారుడు సందీప్ దీక్షిత్ పేరును ప్రకటించింది. దీంతో ఈసారి ఎన్నికల్లో న్యూదిల్లీ నియోజకవర్గ పోరు ఆసక్తికరంగా మారింది. దిల్లీ మాజీ ముఖ్యమంత్రి సాహిబ్ సింగ్ వర్మ కుమారుడైన పర్వేశ్ వర్మ.. 2014 నుంచి 2024 వరకు పశ్చిమ దిల్లీ నుంచి లోక్‌సభ సభ్యుడిగా కొనసాగారు. 2019లో జరిగిన ఎన్నికల్లో ఈయన రికార్డు స్థాయిలో 5.78 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. దిల్లీ చరిత్రలో ఓ లోక్‌సభ అభ్యర్థి సాధించిన అత్యధిక మెజార్టీ ఇదే కావడం విశేషం.ఇక, దిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీకి పోటీగా కల్కాజీ స్థానం నుంచి మరో మాజీ ఎంపీ రమేశ్ బిధూడీని నిలబెట్టింది. ఇటీవలే ఆమ్‌ఆద్మీ పార్టీ నుంచి భాజపాలో చేరిన మాజీ మంత్రి



కైలాశ్ గహ్లోత్‌కు ఈ ఎన్నికల్లో టికెట్ దక్కింది. బిజ్వాసన్ నుంచి ఆయన పోటీ చేయనున్నట్లు భాజపా ప్రకటించింది. దిల్లీ కాంగ్రెస్ మాజీ చీఫ్ అరవింద్ సింగ్లీ లవ్లీ కూడా గతేడాది కమలదళంలో చేరగా.. తాజా జాబితాలో గాంధీనగర్ స్థానం నుంచి నిలబెట్టింది. 70 శాసనసభ స్థానాలు ఉన్న దిల్లీ ప్రస్తుత అసెంబ్లీ గడువు ఈ ఏడాది ఫిబ్రవరితో ముగియనుంది. మరికొన్ని రోజుల్లో ఈసీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉంది. ఇప్పటికే ఆమ్‌ఆద్మీ పార్టీ మొత్తం అభ్యర్థుల పేర్లను ఖరారు చేసింది. కాంగ్రెస్ కూడా కొంతమందిని ప్రకటించింది.

## గేమ్ చేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్ కు పవన్ వస్తుండడంతో భారీ ఏర్పాట్లు: మంత్రి కందుల దుర్గేశ్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, కియారా అద్వానీ జంటగా, స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపుదిద్దుకున్న గేమ్ చేంజర్ చిత్రం జనవరి 10న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నేడు రాజమండ్రిలో గ్రాండ్ నిర్వహించనున్నారు. ఈ వేడుకకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లను ఏపీ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సినిమా వాళ్లు, రాజకీయ నేతలు హాజరవుతున్నారు కాబట్టి ఇదొక ముఖ్యమైన ఈవెంట్ అని తెలిపారు. డిప్యూటీ సీఎం ఈ కార్యక్రమానికి వస్తుండడంతో... జిల్లా కలెక్టర్, ఎస్పీ సూక్ష్మస్థాయి నుంచి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు. గేమ్ చేంజర్ ఈవెంట్ కోసం మంచి ప్రాంతాన్ని ఎంపిక చేసుకున్నారని, ఇది చాలా పెద్ద ప్రదేశమని, పైగా నేషనల్ హైవేకి ఆనుకుని ఉందని మంత్రి కందుల దుర్గేశ్ వివరించారు. ఇక్కడ ఎంతమందితో అయినా సభ నిర్వహించవచ్చని, రవాణా కూడా సులభం అవుతుందని తెలిపారు. "డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బ్రహ్మాండమైన క్రేజ్ ఉన్న నాయకుడు. మరోవైపు గ్లోబల్ స్టార్ గా ఎదిగిన రామ్ చరణ్... వీళ్లిద్దరూ వస్తున్నప్పుడు అభిమానులు, సాధారణ ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, అందరి భద్రత ఏర్పాట్లకే అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. ఈ అంశంపై కలెక్టర్, ఎస్పీ ప్రత్యేకమైన దృష్టి పెట్టారు. ఓవైపు భద్రత, మరోవైపు కార్యక్రమం బాగా జరిగిందన్న భావన కలిగించడం... ఈ దిశగా మేం చర్యలు తీసుకుంటున్నాం. టైమ్ కూడా మరీ పొడిగించడం కాకుండా... ఈ కార్యక్రమాన్ని సాయంత్రం 6 గంటల నుంచి 8 వరకు నిర్వహిస్తామని నిర్మాత నిన్న నాకు చెప్పారు. సమయం కుదించడం వల్ల, ఈ సభకు వచ్చినవాళ్లు తమ ఇళ్లకు సకాలంలో చేరుకునేందుకు వీలవుతుంది. మొత్తమ్మీద ఈ సభ గ్రాండ్ సక్సెస్ అవుతుందని ఆకాంక్షిస్తున్నాం" అని మంత్రి కందుల దుర్గేశ్ వివరించారు.

### చైనాలో కొత్త వైరస్ వ్యాప్తి... తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన

చైనాలో హెచ్ఎంపీవీ వైరస్ వ్యాపిస్తోందంటూ కథనాలు వస్తున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఫ్లూ లక్షణాలు ఉన్నవారు మాస్కులు ధరించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సూచించింది. ఇప్పటి వరకు రాష్ట్రంలో ఎలాంటి హెచ్ఎంపీవీ వైరస్ కేసులు నమోదు కాలేదని తెలిపింది. జలుబు, దగ్గు లక్షణాలు ఉన్నవారు సమూహాలకు దూరంగా ఉండాలని సూచన చేసింది. చైనాలో వెలుగు చూసిన కొత్త వైరస్ గురించి ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తెలంగాణలో కేసులు నమోదు కాలేదని పబ్లిక్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ డాక్టర్ బి. రవీంద్ర నాయక్ తెలిపారు. హ్యూమన్ మెటాన్యూమో వైరస్ నివేదికలకు సంబంధించి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కేంద్రంతో కలిసి పరిస్థితిని సునిశితంగా పరిశీలిస్తోందన్నారు. 2023తో పోలిస్తే 2024లో శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ల సంఖ్యలో గణనీయమైన మార్పు లేదన్నారు.

### ఏపీ పోలవరం ప్రాజెక్టుతో తెలంగాణకు ముప్పు?

**మొదటిపేజీ తరువాయి**

బృందం అధ్యయనం చేయనుంది. 2022లో 27 లక్షల క్యూసెక్కుల వరద వచ్చిన సమయంలో భద్రాచలం వద్ద ముంపునకు గురైనట్లు అధికారులు... ముఖ్యమంత్రికి వివరించారు. అలాగే ఏపీ ప్రభుత్వం చేపట్టిన గోదావరి-బనకచర్ల మెగా ప్రాజెక్టు అంశాన్ని కూడా అధికారులు... సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. వరద జలాల ఆధారంగా నిర్మించనున్న ఈ ప్రాజెక్టుకు ఇంకా ఎలాంటి అనుమతులు లేవన్నారు. తెలంగాణ అభ్యంతరాలను ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి చెప్పాలని సీఎం సూచించారు.

### ట్రంప్‌కు శిక్ష తప్పదు..

అమెరికా అధ్యక్షుడిగా ఈ నెల 20న డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అయితే, హష్ మనీ కేసులో ట్రంప్ ను న్యూయార్క్ కోర్టు ఇప్పటికే దోషిగా తేల్చింది. ఈ కేసులో ట్రంప్ కు ఈ నెల 10 న శిక్ష ఖరారు చేస్తామని న్యూయార్క్ జడ్జి జస్టిస్ హవాన్ మర్చన్ పేర్కొన్నారు. దోషిగా తేలిన ట్రంప్ కు శిక్ష విధించడం తప్పదని చెబుతూనే ఆయన జైలుకు వెళ్లే అవసరం మాత్రం లేదని జస్టిస్ హవాన్ పేర్కొన్నారు. ఎలాంటి జరిమానా చెల్లించాల్సిన అవసరం కూడా లేదని, ట్రంప్ కు అన్ కండిషనల్ డిశ్చార్జ్ అమలు చేస్తానని స్పష్టం చేశారు. ఈ నెల 10వ తేదీన హష్ మనీ కేసులో తుది తీర్పు వెలువరిస్తామని, ఆ రోజు వ్యక్తిగతంగానైనా లేక వర్చువల్ గా నైనా ట్రంప్ కోర్టుకు హాజరుకావొచ్చని తెలిపారు. ఒకవేళ ట్రంప్ కు శిక్ష ఖరారైతే.. దోషిగా తేలి శిక్ష ఖరారైన తొలి అధ్యక్షుడిగా ట్రంప్ నిలుస్తారు. హష్ మనీ కేసులో నుంచి ట్రంప్ ను తప్పించేందుకు ఆయన లాయర్లు విశ్వప్రయత్నం చేశారు. ట్రంప్ పై ఆరోపణలను కొట్టివేయాలంటూ కోర్టుకు విజ్ఞప్తి చేశారు. ప్రెసిడెంట్ హోదాలో ట్రంప్ కు ఈ కేసు నుంచి రక్షణ లభిస్తుందని వాదించారు. అయితే, ట్రంప్ లాయర్ల వాదనలను న్యూయార్క్ జ్యూరీ తోసిపుచ్చింది. ప్రెసిడెంట్ హోదాలో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించి మాత్రమే రక్షణ ఉంటుందని, వ్యక్తిగతమైన కేసులకు అలాంటి మినహాయింపులు ఏవీ లేవని జ్యూరీ స్పష్టం చేసింది. హష్ మనీ కేసులో ట్రంప్ దోషిగా నిర్ధారణ కావడంతో శిక్ష విధించడం తప్పదని పేర్కొంది. ఈమేరకు జస్టిస్ హవాన్ మర్చన్ 18 పేజీల తుది తీర్పును ఈ నెల 10న వెలువరిస్తామని చెప్పారు.

**హష్ మనీ కేసు..** డొనాల్డ్ ట్రంప్ ప్రముఖ పోర్న్ స్టార్ స్టార్మీ డేనియల్స్ తో గతంలో సన్నిహితంగా గడిపారని, అమెరికా అధ్యక్ష ఎన్నికల సమయంలో ఆమె నోరు విప్పకుండా డబ్బు చెల్లించారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ కేసును హష్ మనీ పేరుతో వ్యవహరిస్తున్నారు. ఎన్నికల ప్రచారం కోసం సేకరించిన విరాళాల నుంచి స్టార్మీ డేనియల్స్ కు సొమ్ము చెల్లించారని, ఈ విషయం బయటపడకుండా రికార్డులను తారుమారు చేశారని ట్రంప్ అభియోగాలు ఎదుర్కొన్నారు. బిజినెస్ వ్యవహారాలకు సంబంధించిన రికార్డుల్లో అవకతవకలకు పాల్పడ్డారని, అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చారని ట్రంప్ పై అభియోగాలు నమోదయ్యాయి. విచారణలో ట్రంప్ పై అభియోగాలన్నీ నిజమేనని ప్రాసిక్యూషన్ నిరూపించింది. స్టార్మీ డేనియల్ ను కోర్టులో హాజరుపరిచి సాక్ష్యం ఇప్పించింది. ప్రాసిక్యూషన్ వాదనలతో ఏకీభవించిన న్యూయార్క్ జ్యూరీ.. ట్రంప్ ను దోషిగా నిర్ధారించింది.

### జగన్ గాలిలో కాకుండా రోడ్లపైకి వచ్చి చూడాలి

**మొదటిపేజీ తరువాయి**

పద్ధతి ప్రకారం నెరవేరస్తున్నామని స్పష్టం చేశారు. హామీ ఇవ్వని పథకాలను కూడా అమలు చేస్తున్నామని వెల్లడించారు. ఎవరూ అడగకుండానే ఇంటర్ విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. గౌరవ పులివెందుల ఎమ్మెల్యే గారు గాలిలో కాకుండా రోడ్డుపైకి వచ్చి తాము చేస్తున్న మంచి పనులను చూడవచ్చని లోకేశ్ పేర్కొన్నారు. "జగన్ ప్రజల్లోకి వచ్చి సమస్యలు తెలుసుకోవడంలో తప్పులేదు. ఇప్పుడు రోడ్లు కూడా మంచివి వేశాం, ఆయన నిర్భయంగా రోడ్లపైకి రావచ్చు. ఇంకా మేం చేయాల్సి చాలా ఉంది, అన్నీ చేస్తాం. జగన్ వచ్చి మేం అమలుచేస్తున్న మంచి కార్యక్రమాలు చూడాలని కోరుతున్నాం. రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తాం. గత ప్రభుత్వంలో మాదిరి మాది ప్రజా వ్యతిరేక ప్రభుత్వం కాదు. ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నాం. ప్రజాదర్బార్ ద్వారా సమస్యలు తెలుసుకుంటున్నాం. గత ప్రభుత్వ తప్పుల వల్ల రాష్ట్రం అప్పుల ఊబిలో చిక్కుకుంది. రూ.4 వేల కోట్ల వడ్డీ చెల్లించాల్సి వస్తోంది. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.4 వేల పెన్షన్ అందజేస్తున్నాం. గత ప్రభుత్వం మూసివేసిన అన్నక్యాంటీన్లు తెరిచాం. ఉచిత గ్యాస్ పథకాన్ని ఇప్పటికే అమలు చేస్తున్నాం" అని వివరించారు.

### 8న విశాఖకు రానున్న ప్రధాని మోదీ

**మొదటిపేజీ తరువాయి**

ఆయన విశాఖ చేరుకుంటారు. సిరిపురం నుంచి ఆంధ్రా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీ మైదానం వరకు నిర్వహించే రోడ్ షోలో పాల్గొంటారు. అనంతరం, ఏయూ ఇంజినీరింగ్ కాలేజీ గ్రౌండ్ లో నిర్వహించే భారీ సభలో పాల్గొంటారు. ఈ సభ గంట పాటు జరగనుంది. ఈ సందర్భంగా వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. అనంతరం, అదే రోజు రాత్రి 7 గంటలకు విశాఖ నుంచి భువనేశ్వర్ బయల్దేరనున్నారు.

### అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం!

**మొదటిపేజీ తరువాయి**

అతి విశ్వాసం, చిన్న చిన్న తప్పిదాల కారణంగా అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయామని, కేసీఆర్ దేశాన్ని శాసించే రోజులు వస్తాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా... కాంగ్రెస్ నేతలు ఇంకా కేసీఆర్ పేరే తలుస్తున్నారని విమర్శించారు. పరిపాలన చేయడం చేతకాక... రాష్ట్రం దివాళా తీసిందని కాంగ్రెస్ నేతలు అంటున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీకి పరిపాలన చేతకావడం లేదన్నారు. మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతిన్నదని అంటున్నారని... కానీ అసలు దెబ్బతిన్నది రేవంత్ రెడ్డి బుర్ర అన్నారు. సిరిసిల్లలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ఆరు గ్యారంటీల్లో అర గ్యారంటీ మాత్రమే అమలు అయిందన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ వంద శాతం అమలైతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని అసెంబ్లీ సాక్షిగా చెప్పానని గుర్తు చేశారు. కానీ రుణమాఫీ కాలేదన్నారు. సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు రెగ్యులరైజేషన్ కోసం వేచి చూస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ ఏడాది కాలంలో కల్యాణలక్ష్మి, రైతుబంధు ఇలా ఏ హామీని నెరవేర్చలేదన్నారు. రైతు భరోసా విషయంలో రైతులనే బద్నాం చేసే ప్రయత్నం జరుగుతోందన్నారు. ప్రభుత్వ ఉద్యోగం, ఐటీ ఉంటే రైతు బంధు కట్ అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి కటింగ్ సీఎం అయ్యారని ఎద్దేవా చేశారు. కోటి ఎకరాలకు నీరు ఇవ్వాల్సి వస్తుం దనే కాళేశ్వరం ప్రాజెక్టును బాగు చేయడం లేదని ఆరోపించారు. తప్పు చేస్తే కొట్లాడాల్సిందేనని... ప్రేక్షక పాత్ర వహించొద్దని పార్టీ కేడర్‌కు సూచించారు.

### జస్ప్రీత్ బుమ్రా గాయం

ఆస్ట్రేలియాతో సిడ్నీ వేదికగా జరుగుతున్న ఆఖరిదైన ఐదో టెస్టు రెండో రోజు మధ్యలోనే భారత జట్టు తాత్కాలిక కెప్టెన్ బుమ్రా మైదానం వీడిన విషయం తెలిసిందే. 31వ ఓవర్ ముగిసిన తర్వాత గాయం కారణంగా అకస్మాత్తుగా మైదానం వీడాడు. రెండో రోజు మొదటి సెషన్‌లో కీలకమైన మార్నస్ లబుషేన్‌ను పెవిలియన్‌కు పంపించిన బుమ్రా... రెండో సెషన్ మధ్యలోనే గ్రౌండ్ నుంచి బయటకు వెళ్లిపోయాడు.

సూర్య
విజయవాడ
ఆదివారం 05
జనవరి 2025

# రైతుల సమస్యల ప రిష్కారానికే రెవెన్యూ సదస్సులు

సూర్య ప్రతినిధి -కేవీబీపురం

సుదీర్ఘ కాలం రైతులు ఎదుర్కొంటున్న సమ స్యలను పరిష్కారం చే యడానికే రాష్ట్ర ప్రభు త్వం రెవెన్యూ సదస్సు లను ఏర్పాటు చేసింద ని టీడీపీ మండల అ ధ్యక్షులు రామాంజుల నాయుడుపేర్కొన్నారు. మండలంలోని బ్రాహ్మ ణపల్లె గ్రామంలో తహ సీల్దార్ మునిరత్నం ఆ ధ్వర్యంలో శనివారం రెవెన్యూ సదస్సులు ని ర్వహించారు.ఈ సందర్భంగా రామాంజుల నా యుడు మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల తోపాటు గ్రామాల్లోని అ నేక సమస్యలను పరి ష్కారం చూపడానికి రా ష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సుల కార్యక్రమాని కి శ్రీకారం చుట్టిందని అన్నారు.ఈ క్రమంలో గ్రామంలో నెలకొన్న స మస్యలపై45ఫిర్యాదులు అందాయని తెలిపా రు.అందులోఇంటిపట్టాలు,పట్టాదారు పాసుపు స్తకాలు,డీకేటి పాస్ పు స్తకాలు,నూతన రేషన్ కార్డులతో పాటు తుఫా న్ కారణంగా రైతులు వేసిన పంట కొట్టుకుపో వడంతో ప్రభుత్వం నుంచి నష్ట పరిహారం కావాలని ఫిర్యాదుల తోపాటు,వినతులు అందాయని అన్నారు. తమ పరిధిలోని అన్నీ సమస్యలను పరిష్కరి స్తామని,కొన్ని వినతుల ను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి సూచనల ప్రకారం చ ర్యలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్ర మంలో జనసేన మండ ల అధ్యక్షుడు థామస్, జిల్లా రైతు అధ్యక్షుడు కనపర్తి గోపీ నాథ్ రెడ్డి, రాయపేడు సర్పంచ్ బాలాజీ,మాజీ సర్పంచ్ అవసరం సురేష్ రెడ్డి, రైతులు,గ్రామస్తులు పాల్గొన్నారు.




## పాశం సునీల్ కుమార్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన వెలగపల్లి వరప్రసాద్ రావు



సూర్య అర్బి ఇంచార్జి – గూడూరు

తిరుపతి జిల్లా గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ సతీమణి సంధ్య రాణి వారి నివాసము నందు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన తిరుపతి జిల్లా మాజీ పార్లమెంట్ సభ్యులు మరియు గూడూరు మాజీ శాసన సభ్యులు వెలగపల్లి వరప్రసాద్ రావు. ఈ కార్యక్రమంలో తాళంకి రమణయ్య, నరసప్ప ,వినీష్ యాదవ్, తూపిలి లక్ష్మి, వంకా రమణయ్య, పరమేష్ తదితరులు పాల్గొన్నారు...

## రైల్వే రూట్ మ్యాప్ సిద్ధం



సూర్య–ప్రతినిధి నారాయణవనం

తమిళనాడు రాష్ట్రంలో ని అత్తిపట్టు నుంచి పు త్తూరు మార్గంలో రైల్వే రూట్ మ్యాప్ సిద్ధమైం దని దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. తిరుపతి జిల్లాలో సింగి ల్ విద్యుత్ లైన్ మార్గం లో ఎనిమిది స్టేషన్లు ప్ర తిపాదించినట్లు తెలిపా రు.నారాయణవనం, పి చ్చాటూరు,నాగలాపురం, కృష్ణరాజు కండ్రిగ స్టేషన్లు ఆంధ్ర రైల్వే మ ధ్య ప్రాంతం నుంచి ఉ న్నట్లు సమాచారం.పు త్తూరు నుంచి నారాయ ణవనం స్టేషన్ కేవలం మూడు కిలోమీటర్లువ్య త్యాసం మాత్రమే ఉంద ని చెప్పారు.ఇది పూర్తి అయితే 60శాతంరోడ్డు తిప్పలుతప్పుతాయాని విశ్లేషకులు అంటున్నారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకంను ప్రారంభించిన ఎమ్మెల్యే కురుగొండ్ల



సూర్యప్రతినిధి – వెంకటగిరిటౌన్

తిరుపతి జిల్లా వెంకటగిరి మండల ప్రభుత్వ జూనియర్ కళాశాలాలలో ఇంటర్మీడియట్ విద్యార్థిని, విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకంను వెంకటగిరి పట్టణములోని విశ్వోదయ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్ తో కలిసి పాల్గొన్ని విద్యార్థిని, విద్యార్థులతో భోజనము చేసిన వెంకటగిరి శాసనసభ్యులు శ్రీ కురుగొండ్ల రామకృష్ణ. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి, మున్సిపల్ చైర్ పర్సన్, పట్టణ అధ్యక్షులు, మాజీ ఎఎమ్ సి ఛైర్మన్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్, 5వ వార్డ్ కౌన్సిలర్, మాజీ కౌన్సిలర్లు, తెలుగు దేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం




సూర్య–ప్రతినిధి కేవీబీపురం

డొక్కా సీతమ్మ పేరుతొ రాష్ట్ర ప్రభు త్వం శనివారం నుండి అమలులోకి తీసుకువచ్చిన ఇంటర్ విద్యార్థుల కుమధ్యాహ్న భోజన పథకాన్ని కెవిబి పురంలో టీడీపీ నేతలు అట్టహాసంగా ప్రారంభిం చారు.మండలంలోని మోడల్ స్కూల్లో టీడీపీ మండల అధ్యక్షులు రా మాంజులు నాయుడు చేతుల మీదుగా ఈ కా ర్యక్రమాన్ని ప్రారంభిం చారు.ఈ సందర్భంగా రామాంజుల నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్ర యోజనాలకోసం తండ్రి చంద్రబాబు విజనరీ పా లనను అందిస్తుంటే,వి ద్యార్థుల ప్రయోజనాల కోసం ఆయన కుమారు డు లోకేష్ విద్యాశాఖ మంత్రిగా అద్భుత పా లనను అందిస్తున్నారని అన్నారు.అనంతరం నాయకులు విద్యార్థుల తొ కలిసి భోజనం చేసి ఆహార నాణ్యతలను ప రిశీలించారు.పదవ తర గతి వరకు మాత్రమే ప రిమితం అయిన మ ధ్యాహ్నం భోజన పథ కాన్ని నేటి నుండి ఇంట ర్ విద్యార్థులకు కూడా అందిస్తున్నారని అన్నా రు.ఈ కార్యక్రమాన్ని ప్ర తీ విద్యార్థి సద్వినియో గం చేసుకోవాలని కోరా రు.ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు రైతు విభాగం అధ్యక్షు లు గోపీనాథ్ రెడ్డి గారు మోడల్ స్కూల్ కమిటీ చైర్మన్ అవసరం సురేష్ రెడ్డి,కమిటీ సభ్యులు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి,మ రియు ఉపాధ్యాయు లు పాల్గొన్నారు.

## క్వారీ కాలుష్యం నుండి ప్రజలను కాపాడండి

### - రెవెన్యూ సదస్సులో రైతుల ఆందోళన



సూర్య ప్రతినిధి – కేవీబీపురం

పెరిందేశం రెవెన్యూలో ఉన్న వీ.జే ఇన్ఫ్రా స్ట్ర క్చర్ క్వారీ నుండి వెలు వడుతున్న కాలుష్యం నుండి పంటలను,ప్రజ ల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరుతూ బ్రాహ్మణ పల్లి గ్రామస్తులు శని వారం రెవెన్యూసదస్సులొ తహసీల్దార్ కుఫిర్యాదు చేస్తూ వినతీ పత్రాన్ని అందించారు.ఈ మేరకు శనివారం నాడు బ్రా హ్మణపల్లిలో జరిగిన రె వెన్యూ సదస్సులో బ్రా హ్మణపల్లి,గురుకులకండ్రిగ గ్రామాల మాట్లాడు తూ పెరిందేశంరెవెన్యూ పరిధిలో ఉన్న కంకర క్వారీ నుంచి వెలువడే విషవ్యర్థాలు, రసానాల, కాలుష్యాల వల్ల పంటలు పూర్తిగా దెబ్బతిని దిగుబడి నష్టం వస్తుంద ని,జలకాలుష్యం వల్లఆ నీళ్లు తాగిన పశువులు రోగాల బారిన పడి అకాల మరణం చెందుతు న్నాయనిఆవేదన వ్యక్తం చేసారు.పచ్చగా ఉన్న పల్లె గ్రామాలను క్వారీ కాలకూట విషంలా మారుస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేసారు.ముఖ్యంగా అ నుమతులకు మించి వి చ్చలవిడిగా పేల్చుతు న్న బాంబుల దాటికి త మ ఇల్లు బీటలు బారు తున్నాయని మండిప డ్డారు.ఎన్నిసార్లు చెప్పి నా క్వారీ యాజమాన్యం పట్టించుకోవడం లోదని ఆరోపించారు. ఇప్పటికైనా సంభంది అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కో రారు.ఈ కార్యక్రమంలొ మాజీ మార్కెటింగ్ కమి టీ చైర్మన్ విజయ్ కు మార్ నాయుడు, సిపి ఎం కార్యదర్శి నాగరా జు,జయప్రకాష్ నాయు డు,శ్యామ్ నాయుడు, రఘుపతి నాయుడు, ధనంజయలు నాయు డు, దొరవేలు, గురునా థం ఎర్రబాబు మనోహర్,కొండేటి గంగయ్య,వీరాస్వామి, వెంకటయ్య వెంకటస్వామి, చిన్న సిద్దయ్య తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పల్లెల అభివృద్ధే తెలుగుదేశం పార్టీ లక్ష్యం

- ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి చంద్రన్న ధ్యేయం
- ఆంధ్ర రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రంగా మార్చే ధీరుడు చంద్రన్న
- ఓజిలి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు
- తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్



సూర్య ప్రతినిధి ఓజిలి

పల్లెల అభివృద్ధే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తుందని అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశానికి దిక్సూచిగా మారిందని సీఎం చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవలవిజయశ్రీ అటు రాష్ట్ర పాలన సూళ్లూరుపేట నియోజకవర్గ పాలనలో అభివృద్ధి పరుగులు పెడుతుందని ఓజిలి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వల్లూరు మురలీధర్ అన్నారు. ఓజిలి మండల కేంద్రంలోని అరుంధతి వాడ కాలనీలో సిమెంట్ రోడ్లు కార్యక్రమానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సులూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవలవిజయశ్రీ మాజీ ఎంపీ డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం సహకారంతో వారి ఆదేశాల మేరకు సిమెంట్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు.ఎన్నో ఏళ్లగా అరుంధతి వాడ కాలనీకి ఎన్ని ప్రభుత్వాలు మారిన రోడ్డు వేసిన పరిస్థితి లేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎమ్మెల్యే డాక్టర్ నెలవలవిజయశ్రీ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం చొరవతో సిమెంట్ రోడ్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది అన్నారు.గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవలవిజయశ్రీ పనిచేస్తుందని కొనియాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గాన్ని, ఓజిలి మండలా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా మన ఎమ్మెల్యే డాక్టర్ నెలవలవిజయశ్రీ మాజీ ఎంపీ డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం కృషి చేస్తానన్నారు.రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వంతో గ్రామాలను అభివృద్ధి చేయాలని సంకల్పంతో సీఎం నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వము ఆలోచనలతో గ్రామాలకు మహర్దశ వచ్చిందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవలవిజయశ్రీ ,మాజీ ఎంపీ డాక్టర్ నెలవల సుబ్రహ్మణ్యం సహకారంతో పల్లెలు అభివృద్ధి వైపు పరుగులు పెడుతున్నాయి అని వారు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న గ్రామాలను రూపురేఖలను మారుస్తామని తెలిపారు.కూటమి ప్రభుత్వం వచ్చాక నిధులు పుష్కలంగా వస్తున్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తక్కువ రోజుల్లోనే ఎక్కువ మంది ప్రజల మెప్పు పొందిన ఘనత సీఎం నారా చంద్రబాబునాయుడు కే దక్కుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పుడు నుంచి సంక్షేమానికి అభివృద్ధికి పెద్ద పీట వస్తుందని తెలిపారు.ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవలవిజయశ్రీ ప్రభుత్వం ఏర్పడిన తక్కువ రోజుల్లోనే ప్రజల నుంచి మంచి స్పందన పొందడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మైలం జయ చంద్ర రెడ్డి, ఓజిలి వెంకటయ్య,తిరుపతి పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి నన్నూరు వెంకటేశ్వర్లు,రాజుపాలెం ఆయకట్టు వైస్ చైర్మన్ అందనమాల మల్లికార్జున్ యాదవ్, యువ నాయకులు కోటేశ్వరరావు, ఓజిలి నవీన్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు,పాల్గొన్నారు.

## పిల్లల ప్రాణాలతో చెలగాటమా

- అంగన్వాడీ కేంద్రంలో కుంగిన ఫ్లోరింగ్
- పట్టించుకోని అధికారులు




సూర్య–ప్రతినిధి కేవీబీపురం

అభం శుభం తెలియని చిన్నారులు చదివే అం గన్వాడీ కేంద్రాలను నిర్ల క్ష్యపు నీడలు కమ్మేసా య్.చిన్న పిల్లలు ఉన్న అంగన్వాడీ కేంద్రాలు ప్ర మాదకరంగా మారి, హె చ్చరికలు జారీచేస్తున్నా పట్టించుకునే నాధుడు కరువయ్యాడు.ఇది కేవీ బీపురం మండలంలోని అంగన్వాడీల పరిస్థితి. వివరాల్లోకి వెళితే మం డలంలోని పీవీ కండ్రిగ గ్రామంలోఉన్నప్రభుత్వ అంగన్వాడీ కేంద్ర భవనం ఫ్లోరింగ్ సుమారు మూడు అడుగులు మెరా కృంగి పోయింది. ఈ ఘటన గత ఎన్నికల సమయంలో జరిగినప్పటికీ అధికారులు మరమ్మ త్తులుచేపట్టలేదు.పిల్లలు క్రుంగిన వైపు వెళ్ల కుండా బ్లీ చింగ్ చల్లి హెచ్చరిస్తున్నారు.అంగన్వాడీ కేంద్రానికి మర మ్మత్తులు చేపట్టాలని గత 7 నెలలుగా అధికారులను స్థానికులు కోరు తున్నా పట్టించుకున్న పాపాన పోలేదని మం డిపడుతున్నారు.

**వరండాలో అంగన్వాడీ** : అంగన్వాడీ కేంద్రంలోని ఫ్లోరింగ్కృంగి పోవడంతో విధిలేక వరండాలో అంగన్వాడీని నిర్వహి స్తున్నారు.ప్రస్తుతం నిర్వహిస్తున్న వరండాలో కూడా ఇదే ప్రమాదం హెచ్చరిస్తుంది.అడుగుపెడితే క్రుంగిపోవడానికి సిద్ధంగా ఉన్న కేంద్రంలొ పిల్లలు దిన దిన గండంగా కాలం వెళ్ళదీస్తున్నారు. ఇప్పటికైనా సంభందిత అధికారులు పీవీ కండ్రిగ అంగన్వాడీ కేం ద్రానికి మరమ్మత్తులు జరిపి పిల్లలకు పొంచి ఉన్న ప్రమాదాన్ని అరిక ట్టాలని స్థానికులు కోరు తున్నారు.

## ఎస్సీ వర్గీకరణ చేయండి - గోవిందు రంగయ్య మాదిగ



సూర్య ప్రతినిధి – రాపూరు

2024 ఆగస్టు 1న ఎస్సీ వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఇస్తూ సుప్రీం కోర్టు ధర్మాసను తీర్పు ఇవ్వడాన్ని కూటమి ప్రభుత్వం స్వాగతించిన విషయం తెలిసిందే అయితే ఇందుకు గాను విశ్రాంతి ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా చైర్మన్గా నియమించింది. ఆయన జిల్లాల వారిగా పర్యటన చేసి ఎస్సీ కులాల నుంచి వినతి పత్రాలు స్వీకరిస్తున్న సందర్భంలో శనివారం నెల్లూరు జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం తిక్కన వాటికలో ఎమ్మార్పీఎస్ నెల్లూరు జిల్లా అధికార ప్రతినిధి గోవిందు రంగయ్య మాదిగ రాజీవ్ రంజాన్ మీశ్రాకు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా గోవిందు రంగయ్య మాదిగ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 2004 నుండి 9 వరకు వర్గీకరణలో ఉన్న సమయంలో మాదిగ,మాదిగ ఉప కులాలకు విద్య ఉద్యోగ అవకాశాలు వచ్చాయని వర్గీకరణ రద్దయినప్పటినుండి జనాభా అధికంగా ఉన్న మాదిగలు అని రంగాల్లో వెనకబడిపోయారని ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను త్వరగా ముగించి ఉప వర్గీకరణ అమలు చేయాలని ఏక సభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు వినతిపత్రం సమర్పించారు.తదానంతరం జిల్లాలో ఉన్న మాదిగల అందరు ఒక్కొక్కరిగా వినతి పత్రాలు ఇవ్వాలని అప్పుడు ఎక్కువ అర్జీలు ప్రభుత్వం దృష్టికి వెళ్తాయని సమస్య త్వరగా పరిష్కారం అవుతుందని సూచించారు.

## నాగలాపురంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం




సూర్య ప్రతినిధి – నాగలాపురం

నాగలాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూని యర్ కళాశాలలో శనివారం మధ్యాహ్నం కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. పేద విద్యార్థుల అభివృద్ధి, సంక్షేమం కోరి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఈ గొప్ప పథకాన్ని ప్రవేశపెట్టారని ఆమె అన్నారు. జూనియర్ కళాశాల లో చదువుతున్న ఇంటర్ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. విద్యాభివృద్ధికి మంత్రి నారా లోకేష్ వివిధ రకాల పథకాలను ప్రవేశపెడుతున్నారని తెలిపారు. అనంతరం టిడిపి, వైకాపా, భాజపా నేతలు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించారు. రాజకీయ నాయకులు సైతం మధ్యాహ్న భోజనం తిని రుచి చూశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు నారా లోకేష్ ఇంటర్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు బాబయ్య, జనార్ధన రాజు, సర్పంచ్ చిన్న దొరై సుధా, మాజీ సర్పంచ్ కే.విజయ కుమార్, టిడిపి మండల అధ్యక్షుడు శ్రీనివాస యాదవ్, మాజీ ఎంపీపీ మురళి, మాజీ వైస్ ఎంపీపీ అన్బు, నెల్సన్ మండేలా, బిజెపి మండల అధ్యక్షుడు విజయన్, అధ్యాపకులు దేవేంద్ర, వేలాయుధం, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి రైల్వే స్టేషన్ ఎదురుగా విచ్చలవిడిగా అనధికార దుకాణాలు

### - మున్సిపల్ అధికారులే పర్మిషన్లు ఇచ్చారని బుకాయింపు






సూర్య ప్రతినిధి– తిరుపతి నగరం

తిరుపతి నగరంలోని రైల్వే స్టేషన్ ఎదురుగా రోడ్లపైనే అనధికారికంగా దుకాణాలు విచ్చలవిడిగా చేసుకున్నారు. ఈ దుకాణాలకు ఎవరు అనుమతి ఇచ్చారని కోరగా తిరుపతి మున్సిపల్ కార్యాలయ అధికారులు పర్మిషన్లు ఇచ్చారని బుకాయిస్తున్నారు. అదేవిధంగా బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గత ప్రభుత్వంలో రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో అనేక మందికి అనధికారికంగా దుకాణాలు ఏర్పాటు చేసుకో వడానికి కొంతమంది చోటా నాయకులు డబ్బులు వసూలు చేసి దుకాణాలను పెట్టించి నెల మామూలు వసూలు చేస్తున్నట్లు పలువురు ఆరోపించారు. అయితే కూటమి ప్రభుత్వము ఏర్పాటు అయిన తర్వాత రైల్వే స్టేషన్ రోడ్ల పైన గాని, ప్లాట్ ఫామ్ల పైన కానీ దుకాణాలు ఉండకూడదని మున్సిపల్ అధికారులు వాటిని తొలగించారు. తొలగించిన కొన్ని రోజుల వ్యవధిలోనే మళ్లీ అదే ప్రాంతాలలో దుకాణాలు ఏర్పాటు చేసుకొని తమ వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. రైల్వే స్టేషన్ కు భారతదేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాల నుంచి భక్తులు శ్రీవారి దర్శనానికి వస్తుంటారు. ఈ భక్తుల రద్దీని వ్యాపారాలుగా మలుసుకొని దుకాణదారులు విచ్చలవిడిగా దుకాణాలు ఏర్పాటు చేసుకుని జేబులు చిల్లు మనిపిస్తున్నారు. విష్ణు నివాసం ఎదురుగా భక్తుల సౌకర్యార్థం మున్సిపల్ అధికారులు మరుగుదొడ్లను ఏర్పాటు చేసినారు. కానీ ఆ మరుగుదొడ్లను మూసివేసినారు. మరుగుదొడ్ల పక్కనే దుకాణం ఏర్పాటు చేసుకొని వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. అదేవిధంగా రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న రోడ్డును హొటల్ వ్యాపారస్తులు నడిరోడ్డుకు అడ్డంగా నేమ్ బోర్డులు ఏర్పాటు చేయడంతో వాహనదారులు, మరియు యాత్రికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై మున్సిపల్ అధికారులు మరియు ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## వైఎస్ఆర్సీపీ అధికార ప్రతినిధిగా దామోదర్ రెడ్డి



సూర్య ప్రతినిధి – వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలం వైయస్సార్సీపి సీనియర్ నాయకుడు నేదురుమల్లి కుటుంబానికి అనుచరుడు కొడవలూరు. దామోదర్ రెడ్డి పార్టీకి తన వంతు సేవలు అందించినందుకు గాను అధిష్టానం గుర్తించి తిరుపతి జిల్లా అధికార ప్రతినిధిగా నియమించింది. కొడవలూరు దామోదర్ రెడ్డి ఉన్నత చదువులు చదువుకున్న వ్యక్తిగా ప్రజా సేవకు నిర్ణయించుకొని దృఢ నిశ్చయంతో రాజకీయ ఆరంగేట్రం చేసి సుదీర్ఘ ప్రయాణాన్ని చేస్తున్న దురంధురుడు. ప్రజా సేవలో భాగంగా ఏ విషయాన్ని అయినా అనర్గళంగా చర్చా వేదికల మీదైనా అధికారులతోనైనా మాట్లాడి విశ్లేషించగలిగిన గొప్ప మేధావి. ప్రజా జీవితంలో యువతకు ఎన్నో ఉద్యోగాలు తన వైపు నుంచి ఇప్పించిన వ్యక్తి. వాకాడు మండలంలో గ్రామ గ్రామాన ఎన్నో పనులు చేసి పెట్టి పేదవారిని కాపాడిన వ్యక్తిగా వారి హృదయాల్లో ఉన్నారని ప్రజలు చెబుతున్నారు. రాజకీయ చరిత్రలో పార్టీలు కతీతంగా రాష్ట్ర మంతటా ఎంతో మంది రాజకీయ ఉద్దండులతో మరియు రాష్ట్రమంతటా ఉన్నటువంటి ప్రతి శాఖ ప్రభుత్వ అత్యున్నత ఉద్యోగులతో సంబంధాలు కలిగి ఉన్నటువంటి వ్యక్తి కొడవలూరు దామోదర్ రెడ్డి. చిన్నతనం నుంచి ప్రజా సేవకు అంకితమై అభ్యున్నత భావాలు కలిగి తన జీవితాన్ని ప్రజల కోసమే నిర్ణయించుకున్నట్టు సాధారణ జీవితాన్ని గడుపుతూ ఉన్నటువంటి వ్యక్తి కొడవలూరు. దామోదర్ రెడ్డి. అలాంటి వ్యక్తికి వైయస్సార్ సిపి అధిష్టానం గూడూరు డివిజన్ స్థాయిలో పార్టీ కీలక పాత్ర పోషించినందుకు గుర్తించి తిరుపతి జిల్లా అధికార ప్రతినిధిగా నియమించినందుకు ప్రజలందరూ హర్షిస్తూ అభిమానాన్ని తెలిపేందుకు ఎదురు చూస్తున్నారని చెబుతున్నారు...

## కేవీబీపురం ఎస్ఐ గా నరేష్



సూర్య ప్రతినిధి – కేవీబీపురం

కేవీబీపురం మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా నరేష్ శనివా రం బాధ్యతలు స్వీక రించారు. అనంతపురం నుండి ఈయన ఇక్కడి కి బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజీ పడబొమని, చట్ట వ్యతిరేక కార్యకలాపా లపై ఉక్కు పాదం మోపుతామనిపేర్కొన్నారు. గతంలొ ఇక్కడ పని చే సిన అనుభవం కూడా తనకి ఉందని కావట్టి మండల పరిస్థితులపై అవగాహన ఉందన్నారు.



# ఉపాధ్యాయులు విద్యార్థులను దత్తత తీసుకొని చదివించాలి

## - శ్రీమతి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన ఉప విద్యాశాఖ అధికారి

సూర్య ప్రతినిధి – సంబేపల్లి

పాఠశాలలోని ప్రతి ఉపాధ్యాయుడు కొంతమంది విద్యార్థులను దత్తత తీసుకొని వారిని చదివించాలని జిల్లా ఉప విద్యాశాఖ అధికారి సూర్య ప్రకాష్ రెడ్డి ఉపాధ్యాయులకు సలహా ఇచ్చారు. శనివారం సంబేపల్లి ఆదర్శ పాఠశాలలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇంటర్ విద్యార్థులకు ప్రవేశపెట్టిన శ్రీమతి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇంటర్ విద్యార్థులకు శ్రీమతి డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకాన్ని అమలు చేయడం శుభ పరిణామం అని ఇంటర్ విద్యార్థులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలన్నారు. పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల దృష్ట్యా పలు సూచనలు చేశారు. ఇప్పటికే దాదాపు సిలబస్ పూర్తయిందని సమయ భావం తక్కువ ఉన్నదని విద్యార్థులు ఉన్న సమయాన్ని వృధా చేయక సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంచి ఫలితాలను సాధించి తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాల కు మంచిపేరు తీసుకురావాల అన్నారు. ఉపాధ్యాయులను విద్యార్థుల ప్రగతి గురించి అడిగి తెలుసుకున్నారు.వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, ఆదర్శ కళాశాల ప్రిన్సిపాల్ సి.దిలీప్ కుమార్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



సూర్య ప్రతినిధి – ప్రొద్దుటూరు

టిడిపి బీసీ నాయకులు, ప్రొద్దుటూరు కృష్ణలయ కమిటీ చైర్మన్ చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం సందర్భంగా స్థానిక కొరపాడు రోడ్డులోని పాత బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. స్వీటు కేసరి. వెజిటేబుల్ పలావ్. వెజిటేబుల్ కుర్మా. పెరుగు అన్నం. పల్లీల చట్నీ. అరటి పండ్లు. దాదాపు 1000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

## - జోన్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్



సూర్యప్రతినిధి – రాయచోటి టౌన్

లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో లండన్ నివాసస్థులు యం.లోకనాథ్ రెడ్డి ఆర్థిక సహాయంతో మదనపల్లి రోడ్డు మార్గాన గుడిసెలలో నివసించే పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జోన్ చైర్మన్ లయన్ షేక్ మహమ్మద్ తెలిపారు.అనంతరం దాత లండన్ నివాసస్థులు యం.లోకనాధ్ రెడ్డి మాట్లాడుతూ తన వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే మదనపల్లి రోడ్డు మార్గాన గుడిసెలలో నివసించే పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్ వి.హరీష్ చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# లూయిస్ బ్రెయిలీ 216వ జన్మదిన వేడుకలు



సూర్య ప్రతినిధి – జమ్మలమడుగు

జమ్మలమడుగు పట్టణంలోని ఈడిగ పేట జడ్పీ హైస్కూల్ లో శనివారం లూయిస్ బ్రెయిలీ 216వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు అనురాధ మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ అంధుల కొరకు 6 చుక్కల లిపిని రూపొందించి వారి పాలిట దేవుడయ్యారని కొనియాడారు అనంతరం ఇదే పాఠశాలలో పనిచేస్తున్న తెలుగు అంధ ఉపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ బాల్యంలోనే తన రెండు కళ్ళను పోగొట్టుకుని అంధుడయ్యాడని, కానీ తాను చదువుకోవాలని ప్రగాఢ సంకల్పంతో ప్రపంచంలోనే అంధులందరూ చదువుకోవాలని వారి కొరకు ఆరు చుక్కల బ్రెయిలీ లిపిని రూపొందించాడని తెలిపారు. అంధుల పాలిట ఆరాధ్య దైవంగా లూయిస్ బ్రెయిలీ ఉన్నారన్నారు. అనంతరం లూయిస్ బ్రెయిలీ జన్మదిన పురస్కరించుకుని విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వపు పోటీలు నిర్వహించారు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం అంధ ఉపాధ్యాయుడు భాస్కర్ రెడ్డిని ప్రధానోపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయులు అందరూ కలిసి ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం

## - ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే



సూర్య ప్రతినిధి – కడప అర్బన్

ఇంటర్మీడియట్ చదువుతున్నవిద్యార్థులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే మాధవి రెడ్డి ప్రారంభించారు.కూటమి ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం చాలా గొప్ప విషయమన్నారు. నగరంలోని ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలలో, బాలికల కళాశాలలో పథకాన్ని ప్రారంభించడం జరిగింది. విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించడం ఎంతో అభినందనీయమని, కూటమి ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమంపై ఏమాత్రం వెనుకంది వేయదని ఎమ్మెల్యే తెలిపారు.ఈకార్యక్రమంలో పోలిట్ బ్యూరో సభ్యుడు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వ ఎప్పుడు కట్టుబడి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు, పలువురు నేతలు పాల్గొన్నారు.

# మదర్ థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

సూర్యప్రతినిధి – పోరుమామిళ్ల



మండలంలోని రంగసముద్రం పంచాయితీ 1వ సచివాలయం దగ్గర మదర్ తెరిసా ఫౌండేషన్ ఆధ్వర్యంలోకీర్తిశేషులు పోలూరి సుబ్బరాయుడు ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు పోలూరి అమర్నాథ్ కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా ఫౌండేషన్ వ్యవస్థాపకులు రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యాలయం వద్ద ప్రతిరోజు మధ్యాహ్నం ఐదు రూపాయల కాంటీన్ నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. శుక్రవారం సుబ్బరాయుడు కుటుంబ సభ్యుల కోరిక మేరకు ఐదు రూపాయలు కూడా తీసుకోకుండా మాంసాహార విందు భోజనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇలాగే దాతలు తమ ఇండ్లలో జరుగుతున్నటువంటి శుభకార్యాలలో కానీ మరణించిన వారిని స్మరించుకుంటూ కానీ భోజనం ఏర్పాటు చేయాలనుకుంటే తమను సంప్రదించాలని ఆయన అన్నారు. అదేవిధంగా పోరుమామిళ్ల జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ మాట్లాడుతూ సుబ్బరాయుడు తను ఒకే హాస్టల్ లో చదువుకున్నామని మిత్రుని మరణం వారి కుటుంబానికే కాక తనకు బాధ కలిగించిందని ఆయన ప్రథమ వర్ధంతి సందర్భంగా ఇక్కడ భోజన ఏర్పాటు చేయడం అభినందనీయమని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బరాయుడు బంధువులు హరి, వెంకటసుబ్బయ్య, ఎమ్ టి ఎఫ్ సభ్యులు, రంగసముద్రం పంచాయతీ వర్కర్స్, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, యూత్ లీడర్స్ శీలి శివ, గంప శ్రీను, అంజి, ఎంపిటిసి చెంద్రాయుడు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి సమన్వయకర్త రితీష్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

## -రోగులకు పండ్లు పంపిణీ చేసిన ఎంపిటిసి కలువ కల్వకూరి రమణ...

సూర్యప్రతినిధి – పోరుమామిళ్ల



బద్వేలు తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త రితీష్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా పోరుమామిళ్ల మండలంలోని రంగసముద్రం గ్రామపంచాయతీ ఎంపిటిసి కల్వకూరి రమణ ఆధ్వర్యంలో పోరుమామిళ్ల పట్టణంలో 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో కేక్ కట్ ను కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరం రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్వేల్ తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు సమన్వయకర్త రితీష్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా ఆసుపత్రిలోని రోగులకు పండ్లను పంపిణీ చేశామన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల టిడిపి నాయకులు మాజీ ఎంపీటీసీ ఇమామ్ఉషన్. బద్వేలు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చెరుకూరి చెన్నా రాయుడు. రంగసముద్రం పంచాయతీ మాజీ సర్పంచ్ నడిపి వెంకటసుబ్బయ్య. టిడిపి నాయకులు చిన్న వెంకటసుబ్బయ్య. విజయ్. తదితర నాయకులతోపాటు కార్యకర్తలు. అభిమానులు పాల్గొన్నారు.

# స్త్రీ విద్యా ప్రదాత సావిత్రిబాయి పూలే

సూర్య ప్రతినిధి – బద్వేల్



దేశంలో మొట్టమొదట స్త్రీలకు విద్య నేర్పిన ఉపాధ్యాయిని, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని బద్వేల్ మండల విద్యాశాఖ అధికారి దాసరపల్లి ప్రమీల పేర్కొన్నారు. స్థానిక అంబేద్కర్ గురుకుల బాలికల రెసిడెన్షియల్ స్కూల్లో సావిత్రిబాయి 194వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రమీల మాట్లాడుతూ స్త్రీలు వంటింటి కుందేలు అనే భావన నుండి స్త్రీ కూడా మహోన్న తగా ఎదగాలని మహిళల అభ్యున్నతి కోసం చదువు ఒక్కటే మార్గమని యోచించి మూఢవిశ్వాసాలు ఏలుతున్న కాలంలో తన భర్త అయినా జ్యోతిరావు పూలే చేత చదువు నేర్పించుకొని మొట్టమొ దటి ఉపాధ్యాయులుగా తయారై స్త్రీలకు చదువు నేర్పిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని, ఆమె కొనియాగాడు. ఆమె చేసిన త్యాగాలను స్మరిం చుకొని బాటలో నడుచుకోవాలని, దేశ అభివృద్ధికి ప్రతి ఒక్క స్త్రీ పాటుపడాలని ఆమె కోరారు. స్త్రీలకు చదువు చెప్పే విషయంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని ఎగతాళి హేళన నుండి ఎదుర్కొంటూ స్త్రీలు చదువుల కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి సావిత్రిబాయి పూలే అని ఆమె అన్నారు. సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్క పాఠశాల, కాలేజీలలో ఆమె విగ్రహాల్ని ఏర్పాటు చేసి, అంతర్జాతీయ మహిళా దినోత్సవం గా ప్రభుత్వాలు ప్రకటించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగే వెంకటరమణ, ఆర్టిఐ టౌన్ కార్యదర్శి జి.నాగార్జున, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సునీత, వైస్ ప్రిన్సిపాల్ భానుమతి ఉపాధ్యాయినిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జీవో లు తెలుగు లో అందుబాటు లో తీసుకురానున్న ప్రభుత్వం

## -హర్షం వ్యక్తం చేసిన డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



సూర్యప్రతినిధి – వేంపల్లి

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు, జీవో లు ఇకపై ఇంగ్లీష్ తో పాటు తెలుగు లో కూడా అందుబాటు లోకి తేవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయమని డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ దేశంలోనే తొలి భాషాప్రయుక్త రాష్ట్రమని, 90 శాతం పైగా ప్రజలు తెలుగులో మాట్లాడుతారని, అటువంటి రాష్ట్రంలో ప్రభుత్వ జీవో లు ఇంతవరకు తెలుగు లో అందుబాటు లో లేకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వ పాలనలో జీవో లు కీలకమన్నారు, తెలుగు భాషాభివృద్ధి లో ఈ నిర్ణయం ఒక ముందడుగన్నారు. పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ గత వైకాపా ప్రభుత్వం జారీ చేసిన జీవో 85 ను చంద్రబాబు ప్రభుత్వం తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాల విద్యలో తెలుగు, ఇంగ్లీషు రెండు మాధ్యమాలను కొనసాగించాలన్నారు. ఏ మాధ్యమం లో చదవాలన్నది విద్యార్థి,తల్లిదండ్రుల ఇష్టా ఇష్టాల కు వదిలిపెట్టాలన్నారు. తెలుగు మాధ్యమం లో చదివిన వారికి ఉన్నత విద్యా,ఉద్యోగాలలో 3 నుంచి 5 శాతం అదనపు మార్కులు కలపాలనీ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# వేడుకగా శ్రీ గోదాదేవి శ్రీ మహాలక్ష్మీదేవి సమేత శ్రీ ప్రసన్న రంగనాధ స్వామి కళ్యాణం

సూర్య ప్రతినిధి – రాజంపేట అర్బన్



రాజంపేట ఆండాళ్ భక్త సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ గోదాదేవి, శ్రీ మహాలక్ష్మీదేవి సమేత శ్రీ ప్రసన్న రంగనాధ స్వామి కళ్యాణ మహో త్సవం వైభవంగా నిర్వహించారు. రాజంపేట బైపాస్ రోడ్ లోని కళాంజలి గార్డెన్స్ లో ఈ కళ్యాణ కార్యక్రమం నిర్వహించారు. గోవులు,అశ్వాలతో మంగళ వాయి ద్యాల నడుమ నగర సంకీర్తన కావించారు. వేద పండితులు అక్కరాజు శశిధర్ శర్మ నేతృత్వంలో కళ్యాణ మహోత్సవం వేద మంత్ర ములతో మంగళ వాయిద్యాల మధ్య ప్రత్యేకంగా అమర్చిన వేదికపై స్వామివారు అమ్మ వార్లను స్వర్ణభరణాలతో,పట్టు వస్త్రాలతో వివిధ రకాల పుష్పాలతో నేత్రపర్వంగా అలంకరించారు. అన్నమా చార్య సంకీర్తనలతో భక్తుల గోవింద నామ స్మరణల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. షోడశోపచా రములతో గోపూజ,తులసి పూజ,విష్ణు సహస్ర నామ పారాయణం,స్వామి వారికి అమ్మవారికి ఎదుర్కోలు మహోత్సవం అనంతరం శ్రీ గోదా మహా లక్ష్మి సమేత రంగనాథ స్వామి కళ్యాణం నిర్వహించారు.కళ్యాణం లో పాల్గొనే పెండ్లి కాని యువతీ,యువకులకు సర్వ దోష ములు తొలగి సత్వర వివాహం జరగాలని వారికి కళ్యాణ వేదిక వద్ద కళ్యాణ కంకణములు అంద జేశారు. ఈ సందర్భంగా భక్తులు వెంకటేశ్వర స్వామి గోదాదేవి,లక్ష్మీదేవి వేషధారణంలో ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా హైదరాబాద్ కు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక గాయకులు తెలుగు గిన్నిస్ బుక్ రికార్డు గ్రహీత గురుశ్రీ వెంకటేశ్వర్లు కోటపాటి గోవింద దాసు తన బృందంతో అన్నమాచార్య సంకీర్తనలు ఆలపించారు.

# విద్యార్థులకు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రగతి విద్యా స్కాలర్ షిప్ లు పంపిణీ



సూర్య ప్రతినిధి – జమ్మలమడుగు

ఎస్సీ, ఎస్టి విద్యార్థులకు ప్రోత్సాహం అందించేందుకు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రగతి విద్యా స్కాలర్ షిప్ లు పంపిణీ చేసినట్లు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ జమ్మలమడుగు మార్కెట్ శాఖ మేనేజర్ చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం జమ్మలమడుగు పట్టణంలోని జిల్లా బాలికల ఉన్నత పాఠశాలలో 7,8,9 తరగతిలో చదువుతున్న విద్యార్థులు స్కాలర్ షిప్ లను అందజేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం మంచి మార్కులు పొందిన ఎస్సీ ఎస్టీ విద్యార్థులు వి.మేఘన, బి. నిత్యశ్రీ, ఆర్. జెస్సి లకు జీరో బ్యాలెన్స్ అకౌంట్లు ఓపెన్ చేయించి ఒక్కొక్కరికి రూ. 5000 చొప్పున ఖాతాల నందు జమ చేసి పాసుబుక్కులను అందజేశామన్నారు. విద్యార్థులు తమ డబ్బులను పొదుపు చేసుకోవడం ద్వారా రాబోవు అవసరాలకు పనికి వస్తాయన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే.వేదవతి మాట్లాడుతూ పొదుపు ప్రతి ఒక్కరికి అవసరమన్నారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ వారు తమ పాఠశాల ఆవరణలో విద్యార్థులకు జీరో బ్యాలెన్స్ అకౌంట్లు ఓపెన్ చేయించడం స్కాలర్షిప్ లకు ఎన్నిక చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ సమావేశంలో పద్మభూషణ్, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# కువైట్ లో ఘనంగా రితేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

సూర్య ప్రతినిధి – బద్వేల్



బద్వేలు తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త రితేష్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం కువైట్ ఎన్.ఆర్.ఐ చెవుల శ్రీనివాసులు, ఒంటేరు. సాంబయ్యఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కువైట్ లో బద్వేల్ కు చెందిన తెలుగుదేశం నాయకులు ఘనంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా చెవుల శ్రీనివాసులు ఒంటెరు సాంబయ్య మాట్లాడుతూ యువనేత రితేష్ రెడ్డి జన్మదిన వేడుకలు కువైట్లో తెలుగుదేశం పార్టీ అభిమానులు రితేష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఇక్కడ జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని రితేష్ రెడ్డి యువనేతగా రాజకీయ రంగ ప్రవేశం చేసి నియోజకవర్గ సమన్వయకర్తగా ఎదిగారని రాబోయే రోజుల్లో ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు జన్మదిన పురస్కరించుకొని నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు ఆయన పైన ఉండాలని కోరుకుంటున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో జీ నరసింహులు ఎన్.ఆర్.ఐ నరసింహ, జి.రాజశేఖర్ రెడ్డి, బి.చంద్ర, బి.శ్రీను, వై.కృష్ణయ్య, వై.భైరవ తెలుగుదేశం పార్టి అభిమానులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన ఎంఈఓలు

సూర్య ప్రతినిధి – చిట్వేలి



చిట్వేలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం మండల విద్యా శాఖ అధికారులు కోదండ నాయుడు, ఈశ్వరయ్య లు ప్రారంభించారు. అనంతరం కళాశాలలో ఉన్న 78 మంది విద్యార్థులకు వారు భోజనం వడ్డించారు. తదుపరి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శనివారం కళాశాల విద్యార్థులకు ప్రభుత్వం నూతనంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని ప్రారంభించడం జరిగిందని అలాగే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం ప్రభుత్వం ప్రారంభించిందని ఈ సందర్భంగా వారు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్, ప్రధానోపాధ్యాయులు ఏబీఎన్ ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వరిలో కాలిబాటలు దోమ పోటు నివారణకు రాచమార్గాలు

సూర్యప్రతినిధి – సుండుపల్లి

వరిలో కాలిబాటలో వేయడం వలన దోమపోటు నివారణకు రాచమార్గాలు ఏర్పడతాయని ప్రకృతి వ్యవసాయ అధికారులు తెలియజేశారు. సుండుపల్లి మండలం మడితాడు గ్రామం లోని కురవపల్లి నందు రైతు రెడ్డయ్య వారికీ, బీజామృతం తో నారు శుద్ధి చేయించి, కాలి బాటలు పెట్టించడం జరిగింది. ఈ ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయసిబ్బంది, యూనిట్ ఇంచార్జి ఎస్. వెంకటయ్య మాట్లాడుతూ వరి లో, తూర్పు, పడమర, కాలి బాటలు పెట్టడం వలన, ఎండ బాగా తగిలి, దోమ పోటు నివారించవచ్చునని, అలాగే కొనలు తృంచి నాటడం వలన, కాండం తొలిచే పురుగును నివారించవచ్చునని, తెలియజేశారు బీజామృతం తో, తెగ్గుళ్ళు రాకుండా కాపాడు కోవచ్చునని వివరించారు, ప్రతి రైతు వరిలో కాలిబాటలో వేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఐ.సి.ఆర్.పి.డి.వీర నాగయ్య, రైతులు పాల్గొన్నారు.



## నీటి సమస్యల్లేని సుభిక్ష ఆంధ్రప్రదేశ్ సాకారం కావాలి

### ధనుర్మాస పూజల్లో పాల్గొన్న చీఫ్ విప్ జీవీ, మాజీ ఎమ్మెల్యే మక్కెన

సూర్య ప్రతినిధి–వినుకొండ

నీటి సమస్యల్లేని సుభిక్ష ఆంధ్రప్రదేశ్ సాకారం కావాలన్నదే తమ స్వప్నమని నిత్యం దేవుడిని కూడా అదే కోరుకుంటానని ప్రభుత్వ చీఫ్ విప్,ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారుబ్. ధనుర్మాస పూజల సందర్భంగా కూడా అదే సంకల్పం చెప్పుకున్నాని, వినుకొండ నియోజకవర్గంతో పాటు ఆంధ్రప్రదేశ్,దేశమంతా సుభిక్షంగా ఉండాలని, మంచినీటి సమస్య పరిష్కారం కావాలని దేవుడిని ప్రార్థించినట్లు చెప్పారు.వినుకొండలో ధనుర్మాస పూజల్లో ప్రభుత్వ చీఫ్ విప్,ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలిసి పాల్గొన్నారు. విష్ణుసహస్రానామం,లక్ష్మి అష్టోత్తరం, గోవిందా నామాలు సామూహికంగా పారాయణం చేశారు. స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయం, త్రిదండి చినజీయర్ స్వామి ఆశ్రమం, శ్రీకృష్ణ ఆలయంలో ధనుర్మాస పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్ విప్ జీవీ ధనుర్మాసంలో ఆ శ్రీకృష్ణుడిని, అమ్మవారిని దర్శించి విశేష పూజలు చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. తప్పనిసరిగా వినుకొండ, పల్నాడు జిల్లా, ఏపీ, దేశాన్ని శ్రీమన్నారాయణ బాగా అభివృద్ధి చేస్తారని, మంచినీటి సమస్య శాశ్వతంగా పరిష్కారం కావాలని ప్రార్థించడం జరిగిందన్నారు. ఈ ప్రాంత ప్రజలంతా ఆయురారోగ్యాలు, కోరికలన్నీ నెరవేరాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. త్రిదండి చినజీయర్ స్వామి ఆశ్రమంలో వెంకటేశ్వరస్వామి కల్యాణం, గోదాదేవి కల్యాణాన్ని విశేషంగా జరపడం అభినందనీయమన్నారు. చినజీయర్ స్వామి ఆశ్రమం బాగా అభివృద్ధి చెందాలని, ఇక్కడికి వచ్చే భక్తుల కోరికలు నెరవేరాలని కోరుకుంటున్నానని వెల్లడించారు. చిన జీయర్ స్వామి ఆశ్రమానికి ఎప్పుడూ తన



అండదండలు ఉంటాయని, సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. భగవదానుగ్రహానికి అత్యంత అనుకూల సమయం, అనేక ఆధ్యాత్మిక ప్రయోజనాలు కలిసిన ధనుర్మాసంలో రాష్ట్ర ప్రజలందరి కోరికలు కూడా నెరవేరని ఆకాంక్షించారు.

సూర్య

సంపాదకీయం

# డాలర్ డ్రీమ్స్‌కు కష్టాలు...

అమెరికాలో 1958లో కేవలం 12,000 మంది మాత్రమే ప్రవాస భారతీయులు ఉండేవారు. రానురాను వారి ప్రాముఖ్యత పెరిగి ఇప్పుడు అమెరికా మొత్తం జనాభాలో 1.5% వరకు ప్రవాస భారతీయులు ఉనికిని పొందడం విశేషం. సిఇఒలుగా, సైంటిస్టులుగా, ఆస్ట్రోనాట్లుగా, విధానపర నిర్ణేతలుగా, చట్టసభ సభ్యులుగా ఇలా అనేక రంగాల్లో ప్రవాస భారతీయులు విస్తరిస్తుండటంతో అమెరికాలో పుట్టి పెరిగిన అసలైన అమెరికన్లకు దక్కవలసిన ఉద్యోగాలు, పదవులు ప్రవాసీయులకే దక్కుతున్నాయన్న అపోహలు మొదలవుతున్నాయి. ఇది చివరకు హెచ్1బి వీసాలపై ప్రభావం చూపిస్తోంది. మేక్ ఎగైన్ గ్రేట్ అమెరికా 'మాగా' నినాదంతో రెండోసారి విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్‌కు హెచ్1బి వీసాల వివాదం అగ్నిపరీక్షగా మారింది. ప్రవాసీయుడైన ఎలాన్ మస్క్‌కు పెద్ద పీట వేయడం వివాదాస్పదమవుతోంది.ఇది మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ (మాగా) అన్న ట్రంప్ ప్రధాన నినాదానికి తూట్లు పొడుస్తోంది. న్యూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీసియెన్సీ(డిఒజిఇ) అధినేతగా ఎలాన్‌మస్క్, ఎఫ్‌బిఐ డైరెక్టర్‌గా కాష్ పటేల్, పౌరహక్కుల సహాయ అటార్నీ జనరల్‌గా హర్మీత్ కె థిల్లాన్, జాతీయ ఆరోగ్య సంస్థ డైరెక్టర్‌గా డాక్టర్ జయభట్టాచార్య, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సీనియర్ పాలసీ అడ్వైజర్ శ్రీరామ్ క్రిష్ణన్‌తో పాటు వివేక్ రామస్వామి వంటి భారతీయ మూలాలున్న ఆరుగురిని ట్రంప్ తన యంత్రాంగంలో కీలక స్థానాల్లో నియమించారు. ఇది 'మాగా' నినాదానికి విరుద్ధమని వలసవాద, ఇస్లామిక్ వ్యతిరేక ఉద్యమ నేత లారా లూమెర్ ధ్వజమెత్తుతున్నారు.ట్రంప్ నియమించిన వారిలో శ్రీరామ్ క్రిష్ణన్ చెన్నైకు చెందినవారు. ఇండియా ఫస్ట్ అన్న నినాదానికి ఆయన కట్టుబడి ఉన్నారని, ఇది 'అమెరికా ఫస్ట్ అన్న లక్ష్యానికి వ్యతిరేకమని లారా లూమెర్ ఆగ్రహిస్తున్నారు. అయితే హెచ్1బి వీసాల్లో 70% భారతీయు లే పొందుతున్నారని, వీరంతా భారత్ నుంచి వచ్చే మూడో ప్రపంచ ఆక్రమణదారులని లూమెర్ ఆరోపిస్తున్నారు. హెచ్1బి వీసాదారుల్ని కాంట్రాక్టుగా తీసుకోవడంలో ఎలాంటి ప్రత్యేక నైపుణ్య ప్రమాణాలు కనిపించడం లేదని వ్యాఖ్యానిస్తున్నారు. పైగా ఏటా వారికి 80 వేల డాలర్ల నుంచి 1,20,000 డాలర్ల వరకు చెల్లించుకోవలసి వస్తోందని నిలదీస్తున్నారు. ఈ వాదాన్ని వివేక్ రామస్వామి, ఎలాన్ మస్క్ తదితరులు తిప్పికొడుతున్నారు.వాస్తవానికి ఎలాన్ మస్క్ దక్షిణాఫ్రికా నుంచి అమెరికాకు హెచ్1బి వీసా పైనే వచ్చారు.విదేశీ ప్రతిభతో అమెరికా ప్రయోజనం పొందుతుంది తప్ప అమెరికా వాసుల ప్రయోజనాలకు, హక్కులకు ఎలాంటి భంగం వాటిల్లదని మస్క్, రామస్వామి తమ వాదన వినిపిస్తున్నారు. చేతిలోపైసా లేకుండా అమెరికాకు వలస వచ్చిన గొప్ప ఇంజినీర్ నికోలా టెస్లా స్ఫూర్తితోనే తన కారుకు టెస్లా అని పేరు పెట్టినట్టు మస్క్ గొప్పగా చెప్పుకున్నారు. అమెరికాలో విద్యుత్ విప్లవానికి నికోలా టెస్లా మూలకారకుడని మస్క్ ఉదహరించారు. అమెరికాకు సమర్థత కలిగిన ప్రజలు కావాలని తానెల్లప్పుడూ భావిస్తానని, తెలివైనవారు మన దేశానికి రావాలని, ఇదివరకెన్నడూ లేని స్థాయిలో అమెరికాలో ఉద్యోగాలు రాబోతున్నాయని కొత్త సంవత్సరం సందర్భంగా ట్రంప్ మీడియాతో మాట్లాడడం ఈ సందర్భంగా గమనించాల్సిన విషయం. అమెరికా తక్కువ స్థాయిలో నైపుణ్యం గల గ్రాడ్యుయేట్‌లను తయారు చేస్తున్నందున ఇతర దేశాల నుంచి అమెరికాకు వచ్చే నైపుణ్యం గల వారిని దేశంలోకి అనుమతించడానికి హెచ్1బి వీసా ఉపయోగపడుతుందని మస్క్,



వివేక్ రామస్వామి కూడా పేర్కొంటున్నారు.ప్రపంచ దేశాల్లో అమెరికా ఎప్పటికీ మొదటి స్థానంలో ఉండాలంటే ఈ ప్రోగ్రాంకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. ప్రత్యేక నిపుణులైన విదేశీయులను మరింత తేలికగా నియమించుకోడానికి అమెరికా కంపెనీలకు అవకాశం కల్పిస్తూ బైడెన్ కార్యవర్గం నిబంధనల్లో మార్పులు చేసింది. ట్రంప్ మొదటిసారి పాలనలో వీసాలపై ఉన్న అభిప్రాయాలకు ఇప్పటి వైఖరికి తేడా కనిపిస్తోంది. 2017లో బై అమెరికన్, హైర్ అమెరికన్ అన్న సిద్ధాంతానికి వత్తాసు పలికారు. ఫలితంగా 2015 నుంచి హెచ్1బి వీసాల మంజూరు మందగించింది. 2020లో అమెరికాలోని సంస్థలు విదేశాల నుంచి ఉద్యోగులు, కార్మికులను తెచ్చుకునే విధానానికి ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ నిలకడ లేని విధానాలతో మాగా (మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్) మద్దతుదారులు హెచ్1బి వీసా అసలు ప్రయోజనాలను తప్పుగా అర్థం చేసుకునే పరిస్థితి ఏర్పడుతోంది. ఈ సమస్యను ట్రంప్ ఈసారి ఎలా పరిష్కరిస్తారో చూడాలి. హెచ్1బి వీసాలపై ఆంక్షలు ఎక్కువ చేస్తే అమెరికా కంపెనీలు విదేశాల్లో అనుబంధ సంస్థలను ఏర్పాటు చేయవలసి వస్తుంది. ప్రత్యామ్నాయంగా చైనా, కెనడా వంటి దేశాల వైపు మొగ్గు చూపే పరిస్థితి ఏర్పడుతుందని మరో అధ్యయనం వెల్లడించింది. ఈ నేపథ్యంలో ట్రంప్ పాలనా యంత్రాంగంలో 'మాగా' గ్రూపు ఆలోచనలను మార్చడానికి భారత ప్రభుత్వం గట్టిగానే పని చేయవలసి వస్తుంది. భారత్‌కు ఆదాయం తెచ్చిపెట్టే దేశాల్లో అమెరికా టాప్‌లో ఉంది. గత ఏడాది 120 బిలియన్ డాలర్ల వరకు భారత్‌కు అమెరికా నుంచి ఆదాయం సమకూరింది. ఈ ఆదాయ స్రవంతిని భారత్ దొరకబుచ్చుకోగలగాలి. అలాగే అమెరికాను ఆకర్షించడానికి సాంకేతిక నైపుణ్యంలో టాప్‌లో భారతీయులు ఉన్నప్పుడే ఎలాంటి చిక్కులు వీసాల్లో ఎదురుకావు.



కన్నెగంటి సజ్జనరావు
ఎడిటర్,
సూర్యదినపత్రిక విజయవాడ
9948036048



ఘనంగా పెదకూరపాడులో

## ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పుట్టినరోజు వేడుకలు

పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన అభిమానులు

సూర్య ప్రతినిధి–పెదకూరపాడు

పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ పుట్టినరోజు వేడుకలను పెదకూరపాడు మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పెద్దకూరపాడు ఎంపీడీవో రామకృష్ణ పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో పెదకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, లింగంగుంట్ల రోడ్ లోని ఉర్దూ పాఠశాలలోని 500 మంది విద్యార్థులకు పండ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా తెదేపా కార్యదర్శి మరియు మండల పార్టీ అధ్యక్షుడు అత్తిమల్ల రమేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఇచ్చిన పిలుపుమేరకు బొకేలు శాలువాలు కాకుండా విద్యార్థులకు పౌష్టికాహారం రూపంలో పండ్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. వారి వెంట ప్రజాప్రతినిధులు మాజీ ఎంపీపీ గల్లా బాబురావు, క్రోసూరు మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ ఏటుకూరి బ్రహ్మయ్య, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు అంద్ర ప్రసాదు, వెలుగు ఏపీఎం బొబ్బ సునీత, ఏపీవో కోటేశ్వరరావు, ఈవో పి ఆర్ డి శ్రీనివాస్, పెదకూరపాడు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఎంపీడీవో రామకృష్ణ సమకూర్చిన పండ్లను పెద్దకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు వైద్యాధికారి విద్య పంపిణీ చేశారు.

## డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన ప్రత్తిపాటి

- విద్యార్థులు దేశ భవిష్యత్తుని తీర్చిదిద్దే సత్తా ఉంటుంది.
- ప్రభుత్వానికి రూ.27.39కోట్లు ఖర్చవుతుంది.

సూర్య ప్రతినిధి–చిలకలూరిపేట

విద్యార్థులే రాష్ట్ర భవిష్యత్ అని, వారు దేశానికి పట్టుకొమ్మల్లాంటి వారని, రోజురోజుకీ కొత్తపుంతలు తొక్కుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వారు అందిపుచ్చుకోవాలనే సత్సంకల్పంతోనే మంత్రి లోకేశ్ ఈ దిశగా ఆలోచన చేశారాని మాజీ మంత్రి,ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శనివారం ఆయన స్థానిక శారదా జడ్పీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ని జూనియర్ కళాశాలతో పాటు, యడ్లపాడులోని మహిళా జూనియర్ కళాశాలలో, ఇంటర్ విద్యార్థులకోసం కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్నిలాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేయడం ద్వారా యువనాయకులు, విద్యాశాఖ మంత్రి నారాలోకేశ్ చరిత్ర సృష్టించారన్నారు. మంచి భోజనం ఉంటేనే విద్యార్థులు మంచిగా చదువుకుంటారని, వారి ఆలోచనలు, ఎదుగుదలకు ఆకలి అడ్డంకి కారాదని భావించే లోకేశ్ ఇంత గొప్ప నిర్ణయం తీసుకున్నారని ప్రత్తిపాటి కొనియాడారు. మధ్యాహ్న భోజనం పథకానికి ఎంతోమంది ఆకలి తీర్చిన డొక్కా సీతమ్మ పేరు పెట్టాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించడం, దాన్ని వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేయడం జరిగిందన్నారు. ఈ విద్యాసంవత్సరంలో మిగిలిన కాలంలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడానికి రూ.27.39 కోట్ల వరకు ఖర్చవుతుందని, వచ్చే విద్యాసంవత్సరం పూర్తిస్థాయిలో అమలుచేయడానికి రూ.85.84కోట్ల వరకు ఖర్చు అవుతుందని మాజీ మంత్రి చెప్పారు. నాణ్యమైన విద్యతో పాటు, రుచీ..శుచీ కలిగిన మంచి భోజనం ఉన్నప్పుడే ఇంటర్ విద్యార్థులు మరింత మెరుగ్గా ఉన్నత విద్యలో రాణిస్తారని పుల్లారావు అభిప్రాయపడ్డారు. విద్యార్థులే రాష్ట్ర భవిష్యత్ అని, వారు దేశానికి పట్టుకొమ్మల్లాంటి వారని, రోజురోజుకీ కొత్తపుంతలు తొక్కుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వారు అందిపుచ్చుకోవాలనే సత్సంకల్పంతోనే



మంత్రి లోకేశ్ ఈ దిశగా ఆలోచన చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సాంకేతిక పరిజ్ఞానాన్ని, మేథస్సును గుర్తించడంలో ముందుంటారని, రాష్ట్ర విద్యార్థులను ప్రపంచం మెచ్చేలా తీర్చిదిద్దాలన్నదే ఆయన ఆలోచన అని పుల్లారావు చెప్పారు.. గతంలో ప్రభుత్వ జీవోలు (గవర్నమెంట్ ఆర్డర్స్) అన్నీ ఆంగ్లంలోనే ఉండేవని, ఇకపై కూటమి ప్రభుత్వం వాటిని తెలుగులో విడుదల చేయబోతోందని, చంద్రబాబు ప్రభుత్వం తెలుగుభాషకు, తెలుగుజాతికి ఎంతటి ప్రాధాన్యత ఇస్తుందో చెప్పడానికి ఇదొక ఉదాహరణ అని మాజీమంత్రి తెలిపారు. తెలుగుభాషపై విద్యార్థులు మక్కువ పెంచుకోవాలని, అన్యభాషలపై కూడా తగిన అవగాహన కలిగి ఉండాలన్నారు. గత పాలకుల అరాచక పాలన నుంచి విముక్తులమై, తాము ఇప్పుడు చాలా సంతోషంగా, స్వేచ్ఛగా ఉన్నామని ప్రజలే చెబుతున్నారని, వారి ఆదరణ, అభిమానాలే కూటమిప్రభుత్వ పనితీరుకు, విజయానికి నిదర్శనమని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.


# మధ్యాహ్న భోజనం.. పేద విద్యార్థులకు వరం

### డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం

సూర్య ప్రతినిధి–రెంటచింతల

మండల కేంద్రమైన జెట్టిపాలెంలో గల ఏపీ మోడల్ స్కూల్లో శనివారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టి 55 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించారు. గతంలో 2019 సంవత్సరం కంటే ముందు అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం మధ్యాహ్నం భోజన పథకం పాఠశాలలతో పాటు ఇంటర్ ప్రభుత్వ, ఎయిడెడ్ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు అందించింది. 2019 ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలుకు మంగళం పాడింది. దీంతో ఆయా కళాశాలలో చదివే పేద విద్యార్థులు ఆకలికి అలమటించారు. ఇప్పుడు టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజన పథకం అమలుకు శ్రీకారం చుట్టడంతో కళాశాలల్లో శనివారం పథకం పునః ప్రారంభించినట్లయింది.

స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో చదివే విద్యార్థులంతా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన పరిసర గ్రామాలకు చెందిన గ్రామీణ విద్యార్థులు. వీరం తా ఇంట్లో చద్దన్నం తిని, ఆగమేఘాల మీద ఉదయం 9 గంటలకే కళాశాలకు చేరుకొంటు న్నారు. సమయానికి వంట కాకపోతే వారు మధ్యాహ్న భోజనం చేయడానికి టిఫిన్ బాక్సులు తెచ్చుకోలేని పరిస్థితి నెలకొంది. ఇప్పుడు మధ్యా హ్న భోజనం



పథకాన్ని ప్రభుత్వం తీసుకు రావడంతో విద్యార్థుల కష్టాలు తొలగి, హాజరు శాతం పెరిగే అవకాశం ఉంది.

ఆకలి బాధ లేకపోవడంతో విద్యార్థులు చదువుపై దృష్టి సారించి వార్షిక పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత శాతం పెరిగే అవకాశం ఉంటుందని అధ్యాపకులు తెలుపుతు న్నారు. పథకం మెనూలో భాగంగా శనివారం విద్యార్థులకు రుచికరమైన వంటకాలు ఆకుకూర అన్నం, పప్పు చారు, పొంగలి, రాగి జావ అందించారు.

క్రీడాకారులను ప్రోత్సహించడంలో

## కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుంది

–శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు

సూర్య ప్రతినిధి–చిలకలూరిపేట

రాష్ట్రాన్ని క్రీడల్లో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిపేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు, శారీరక ధారుడ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయని మాజీ మం త్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలోని స్థానిక సీ.ఆర్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ నందు శనివారం సాయంత్రం కృష్ణా, గుంటూరు, ప్రకాశం ఉమ్మడి జిల్లాల షటిల్ బ్యాడ్మింటన్ పోటీ లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడిన అనంతరం వారి తో కాసేపు షటిల్ ఆడిన



మాజీమంత్రి వారిని ఉల్లాసపరిచారు. ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి అండర్–19, అండర్–18 షటిల్ పోటీల్లో గెలుపొందిన చెన్నుపాటి లక్ష్మీ పల్లవి, చెన్నుపాటి లోకేశ్వరితో పాటు, పలువురు మహిళా క్రీడాకారులను మాజీ మంత్రి పేరుపేరునా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం క్రీడల్ని, క్రీడాకారుల్ని ప్రోత్సహించడంలో ఎప్పుడూ ముం దుంటుందన్నారు. చంద్రబాబు క్రీడలు, క్రీడాకారులకు ఎప్పుడూ అండగా నిలుస్తారనే వాస్తవం అందరికీ తెలిసిందేనన్నారు.

## జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించిన జీవీ, మక్కెన

సూర్య ప్రతినిధి–వినుకొండ

దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే తీర్చిదిద్దాలనే బృహత్తర సంకల్పంతో కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని ప్రభుత్వ చీఫ్ విప్,ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు,మాజీ ఎమ్మెల్యే మక్కెనతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఇంటర్ విద్యార్థులతో కలిసి వారు భోజనం చేశారు.ఈ సందర్భంగా జీవి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని ప్రారంభించినందుకు చాలా సంతోషంగా ఉందని, సీఎం



చంద్రబాబు,మంత్రి లోకేష్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. వైసీపీ పాలనలో అన్న క్యాంటీన్ల తరహాలోనే ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తొలగించారని మండిపడ్డారు. ఫలితంగా విద్యార్థులు ఆకలితో బాధపడ్డారని, గ్రామాల నుంచి వచ్చి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే వారు మధ్యాహ్నం భోజనం లేక అల్లాడారన్నారు. వారికోసం 2018లోనే నాటి తెదేపా ప్రభుత్వంలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేశారని,వైసీపీ పాలనలో తీసేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆకలి బాధ,చదువు విలువ తెలియని జగన్‌రెడ్డి,పేద విద్యార్థుల నోటికాడ కూడు తీసేయడం ఆనాడు ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఈ పథకం అమలు చేస్తున్నారని,ఏడాదికి సుమారు రూ.86 కోట్ల వరకు ఖర్చు అవుతుందని,ఇంటర్ విద్యార్థుల ఆకలి తీర్చడానికే ప్రభుత్వం ఈ పథకం తిరిగి అమలు చేస్తుందన్నారు.గత వైసీపీ ప్రభుత్వం అనేక పథకాలు తొలగించిందని, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలకు రాయితీపై వచ్చే పథకాలన్నీ తీసేసిందన్నారు.సీఎం చంద్రబాబు అవన్నీ పునరుద్ధరించి అమలు చేస్తున్నారన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 44,139 పాఠశాలల్లో 33.81 లక్షలమంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నారని తెలిపారు. నాటి వైకాపా పాలనలో స్థానిక సంస్థల నిధులు ఎత్తుకుని పోతే, నేడు ఉపముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ గ్రామాల అభివృద్ధి కోసం నిధులిచ్చి తోడ్పాటుని అందిస్తున్నారన్నారు.సీఎం చంద్రబాబు సహకారంతో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు.రానున్న రోజుల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని మరింత బలోపేతం చేస్తామని, ప్రతి ప్రభుత్వ కళాశాల,ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేస్తామన్నారు.తరగతి గదుల్లోనే దేశ, రాష్ట్ర భవిష్యత్‌ను నంబర్–1గా తీర్చిదిద్దుతామన్నారు.ఇంటర్ విద్యార్థులకు గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఉన్న మధ్యాహ్న భోజన పథకాన్ని జగన్ వచ్చాక తీసేశారని,ఉదయాన్నే కళాశాలలకు హడావుడిగా పరుగులు తీయడం వల్ల భోజనం కుదరడం లేదని కొంతమంది విద్యార్థులు చెప్పారని అన్నారు. అలానే ఆర్టీసీ బస్సులు లేవంటే డిపో మేనేజర్లతో మాట్లాడి కొత్త సర్వీసులు ఏర్పాటు చేశామన్నారు.విద్యార్థినీ విద్యార్థులకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని,జూనియర్ కళాశాలలో మంచి మార్కులు సాధించిన మొదటి ముగ్గురు విద్యార్థులకు శివశక్తి ఫౌండేషన్ తరపున ప్రతిభ ఉపకార వేతనాలు కూడా అందిస్తామన్నారు.ఉన్నత ఆశయాలు,భావాలతో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు జీవీ ఆంజనేయులు తెలిపారు.

# పల్నాడు బాలోత్సవంలో... ఐగ్రో పాఠశాలకు 21 బహుమతులు




**సూర్య ప్రతినిధి - నరసరావుపేట**

స్థానిక పి.ఎన్.సి. అండ్ కే.ఆర్ కళాశాల ప్రాంగణంలో 2024 డిసెంబర్ 28, 29 తేదీలలో నిర్వహించబడిన పల్నాడు బాలోత్సవం కార్యక్రమంలో వివిధ సాంస్కృతిక పోటీలలో ఐగ్రో అంతర్జాతీయ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు పాటల పోటీలు, స్పెల్ బి, ఫోక్ డాన్స్, క్లాసికల్ డాన్స్, ఫ్యాన్సీ డ్రెస్,మెమొరీ కాంటెస్ట్, స్టోరీ టెల్లింగ్, మ్యాప్ పాయింటింగ్, పోస్టర్ ప్రజెంటేషన్, బుర్రకథ, క్విజ్ ఆయా సంస్కృతిక పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సలేషన్ అన్ని కలిపి 21 బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో పాఠశాల చైర్మన్ పల్లబోతుల వెంకట్ మాట్లాడారు. తమ పాఠశాలలో కేవలం చదువుకే కాక వివిధ రంగాలలో పిల్లలు రాణించే విధంగా శిక్షణ ఇస్తున్నామన్నారు. చదువు, ఆట, పాటల విషయంలో టీచర్లు మరియు మేనేజ్మెంట్ వారు చెప్పగానే సహకరిస్తున్న పిల్లలకు, వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. బహుమతులు గెలిచిన విద్యార్థిని, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. పాఠశాల వైస్ చైర్మన్ పల్లబోతుల మురళి బాబు అమెరికా దేశం నుండి వర్చువల్ ద్వారా మాట్లాడుతూ ఈ విజయానికి కృషి చేసిన స్కూల్ మ్యూజిక్ టీచర్ మౌలాలి, డాన్స్ టీచర్ సుహాసిని, యాక్టివిటీస్ కోఆర్డినేటర్ మాధవి టీచర్, పిల్లల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయటానికి బాలోత్సవం కమిటి వారికి ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ దివి శేషశాయి, వైస్ ప్రిన్సిపాల్ ఎండ్లూరి చంద్రబాబు, స్కూల్ అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది విశ్వనాథ్, సాయిబాబా, సాయి, డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియం డెవలప్మెంట్ సొసైటీ అడ్వైజర్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మాజీ ఇన్చార్జి సభ్యులు యస్.కె. జిలానీ మాలిక్, వేల్పుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### ఏఎన్యూ క్రికెట్ జట్టుకు ఎంపికైన

## కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థి

**- దక్షిణ భారత అంతర విశ్వవిద్యాలయ క్రికెట్ టోర్నమెంట్‌కు ఏఎన్యూ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్న ప్రవీణ్**



**సూర్య ప్రతినిధి - నరసరావుపేట**

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ క్రికెట్ జట్టుకు నరసరావుపేట కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థి ప్రవీణ్ ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు. ఈనెల 3న ఏఎన్యూ యూనివర్సిటీ క్రీడా ప్రాంగణంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ క్రికెట్ జట్టును ఎంపిక చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా జరిగిన ఎంపిక పోటీలలో ప్రవీణ్ బౌలింగ్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి ఆచార్య నాగార్జున యూనివర్సిటీ క్రికెట్ జట్టుకు ఎంపికయ్యాడన్నారు. ఈనెల 16 - 21 వరకు చెన్నైలోని మద్రాస్ యూనివర్సిటీలో జరగను దక్షిణ భారత అంతర విశ్వవిద్యాలయ క్రికెట్ టోర్నమెంట్ లో ఏఎన్యూ జట్టుకు ప్రవీణ్ ప్రాతినిధ్యం వహించనున్నట్లు కళాశాల వ్యాయామా అధ్యాపకులు ఈదర ఆదిబాబు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ ఎంఆర్కే. సతీష్ బాబు, పీడి ఈదర ఆదిబాబులు ప్రవీణ్ ను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆలపాటి రాజాను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

**-ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు**

**పట్టణంలో పట్టభద్రుల ఆత్మీయ సమావేశం**



**సూర్య బ్యూరో - పల్నాడు జిల్లా**

రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలల్లో కృష్ణ -గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాదును భారీ మెజార్టీతో గెలిపించుకుందామని అందుకు ప్రతి ఒక్కరు కలసి కట్టుగా కృషి చెయ్యాలని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పట్టభద్రులకు పిలుపునిచ్చారు. నరసరావుపేట శ్యాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఎస్ఎన్ కళాశాల నందు పట్టభద్రుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరిని ఓటు నమోదు చేసుకునే విధంగా చైతన్యపరచాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. అదేవిదంగా నియోజకవర్గంలో ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకొనేలా నాయకులు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లా కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్, రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఎమ్మెల్సీ రామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి కనుమూరి రాజ్యలక్ష్మి (గద్దె లక్ష్మి ), కనపర్తి శ్రీనివాసరావు, పట్టణంలోని వివిధ విద్య సంస్థల అధినేతలు, పట్టభద్రులు, కూటమి నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

**- వివరాలు తెలిపిన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రవి**

**సూర్య బ్యూరో - పల్నాడు జిల్లా**



పల్నాడు జిల్లాలో క్షయ నియంత్రణ విభాగములో ఖాళీగా ఉన్న 17 ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరు పోస్టుల భర్తీ నేషనల్ హెల్త్ మిషన్ నందు కాంటాక్ట్ పద్ధతిన ఉంటుందని తెలియజేశారు. జనవరి 3 - 19వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలియజేసినారు. పూర్తి వివరాలను, దరఖాస్తు ఫారములను https//palanadu.ap. gov. in websiteలో చూడాలని తెలిపారు.

## నరసరావుపేటలో విద్య వైజ్ఞానిక ప్రదర్శన

**-విద్య వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ**



**సూర్య బ్యూరో - పల్నాడు జిల్లా**

నరసరావుపేట పట్టణంలోని ఎస్ ఎస్ఎన్ కళాశాల నందు జిల్లా విద్య శాఖ అధికారి చంద్రకళ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన విద్య వైజ్ఞానిక ప్రదర్శనకు ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే అరవిందబాబును జిల్లాలోని ఉపాధ్యాయులు మరియు అధికారులు విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన విద్య వైజ్ఞానిక ప్రదర్శన శాలను ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు పరిశీలించారు. అనంతరం ప్రదర్శనశాలలో పాల్గొన్న విద్యార్థులతొ ముచ్చటించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులను విద్యార్థులను ఎమ్మెల్యే అరవిందబాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి చంద్రకళ, ఎస్ ఎస్ అండ్ యన్ కళాశాల సెక్రటరీ అండ్ కారాస్పాండెంట్ నాగసరపు సుబ్బారాయగుప్తా, ప్రెసిడెంట్ కపిలవాయి విజయకుమార్, జిల్లాలోని విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పౌష్టికాహారం అందిచటమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అరవింద బాబు
- సీయం చంద్రబాబు, డిప్యూటీ సీయం పవన్, మంత్రి లోకేష్ బాబులకు ధన్యవాదములు తెలిపిన ఎమ్మెల్యే అరవిందబాబు



**సూర్య బ్యూరో - పల్నాడు జిల్లా**

ఇంట్రమిడియట్ చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందిచ్చాలానే మంచి ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు... డిప్యూటీ సీయం పవన్ కళ్యాణ్ మరియు మంత్రి నారా లోకేష్ బాబులు ఈ మధ్యాహ్న బడి భోజన పథకాన్ని తీసుకువచ్చారని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. నరసరావుపేట మండలం లింగంగుంట్లలోగల శంకరాభరతిపురం జిల్లా ఉన్నత పాఠశాలలో లూయిస్ బ్రెయిలి జయంతి సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులుఅర్పించారు. అనంతరం పాఠశాలలోని ఇంట్రమిడియట్ చదువుతున్న విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వయంగా ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు భోజనం వడ్డించి భోజనం తినిపించారు. అలాగే వారితో కలిసి భోజనం చేసారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా ఉంటే తెలియజేయాలని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎక్కడ లేని విధంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మధ్యాహ్నం బడి భోజనం పథకాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇది ప్రభుత్వ కాలేజీల్లో చదివే విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలియజేశారు. మధ్యాహ్నం భోజనం పథకం వల్లన కాలేజీల్లో చేరే విద్యార్థుల సంఖ్య మరింత పెరుగుతుందని తెలిపారు. మాది ప్రజల ప్రభుత్వమని... ఇది మంచి ప్రభుత్వమని తెలిపారు. ఆకలి తీర్చే అన్నపూర్ణమ్మ మహాతల్లి డొక్కా సీతమ్మ పేరు ఈ పథకానికి పెట్టడం మా ప్రభుత్వం ఈ పథకానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తుందని తెలియజేశారు.

విద్యార్థులకు ఆకలి తీర్చడం ఒక్కటే మా లక్ష్యం కాదని రుచికరమైన ఆరోగ్యకరమైన పోషక విలువలతో కూడిన ఆహారం అందించడమే మా ప్రభుత్వ బాధ్యతని చెప్పారు. విద్యార్థులకు ఆరు రోజులు ఆరు రకాల మెనూ వండి వడ్డిస్తున్నారన్నారు. విద్యార్థులకు వారానికి ఐదు రోజులు ఉడికించిన గుడ్డు, మూడు రోజులు వేరుశనగ బెల్లం, చిక్కి మూడు రోజులు, రాగి జావా అందిస్తున్నామన్నారు. ప్రాంతాల వారీగా ఆహారపు అలవాట్లు గౌరవిస్తూ ఆ యా ప్రాంతాల ఆహార పదార్థాలను స్కూళ్లలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో పేద ప్రజలు ఆకలితో ఉండకూడదని ఐదు రూపాయలకే అన్న క్యాంటీన్లోనూ ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ అధికారులు, కూటమి నేతలు, విద్యార్థిని విద్యార్డులు తదితరులు పాల్గొన్నారు.

## ఈశ్వర్ కళాశాలలో "ఎక్సెల్లార్ ఎడ్యు టెక్ ప్రైవేట్ లిమిటెడ్" వారి ప్రాంగణ ఎంపికలు



**సూర్య ప్రతినిధి - నరసరావుపేట**

స్థానిక కేసానుపల్లిలోని ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో బి.టెక్ ఈఈఈ, ఈసిఈ, సిఎస్ఈ విద్యార్థులకు ఎక్సెల్లార్ ఎడ్యు టెక్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్యర్యంలో శనివారం క్యాంపస్ రిక్రూట్ మెంట్ డ్రైవ్ ను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. నాగమల్లేశ్వర రావు తెలియచేశారు. ఈ క్యాంపస్ డ్రైవ్ లో ముందుగా ఆర్ అవినాష్, హెచ్ ఆర్ ఎక్సెల్లార్ ఎడ్యు టెక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యొక్క విధి విధానాలను పవర్ పాయింట్ ప్రసంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించారు. అనంతరం ప్రాంగణ ఎంపికలను నిర్వహించారు. మొదటిగా నిర్వహించిన ఇంటర్వ్యూ లో 90 విద్యార్థులు పాల్గొనగా మొదటి రౌండ్ ఆన్లైన్ పరీక్షల్లో 57 మంది విద్యార్థులు 2వ రౌండ్ కు సెలెక్ట్ అవ్వగా రెండవ రౌండ్ గ్రూప్ డిస్కషన్ లో 21 మంది సెలెక్ట్ అవ్వగా తదుపరిజరిగిన ముఖా ముఖి ఇంటర్వ్యూలో 7 మంది విద్యార్థులను సాఫ్ట్వేర్ ట్రైనీ నియామకాలకు ఎంపిక చేసామన్నారు. వీరి వార్షిక ఆదాయం రూ. 3.50 లక్షలు ఉంటుందని తెలిపారు. వీరు ఫిబ్రవరి నెల 2025 లో ఉద్యోగాలలో జాయిన్ అవ్వవలసి ఉంటుందని కళాశాల ప్లేస్ మెంట్ అధికారి డాక్టర్ షేక్.ముజీర్ తెలియచేశారు. ఈ సందర్భంగా కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్ నజీమ మాట్లాడుతూ సాఫ్ట్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్ లాంటి శిక్షణను తమ విధార్థులకి కల్పించడం ద్వారా ఇంతటి విజయం పొందగలిగామని తెలియజేశారు.

గత సంవత్సరంలో 95% ప్లేస్ మెంట్ లు కల్పించామని, ఈ సంవత్సరం 100% ప్లేస్ మెంట్ కల్పించడానికి సాయ శక్తుల ప్రయత్నిస్తున్నామని తెలిపారు. తలిదండ్రులు తమ కళాశాలపై ఉంచిన నమ్మకానికి కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్ కృతజ్ఞతలు తెలియచేశారు. రానున్న రోజులలో మరిన్ని ప్లేస్ మెంట్ డ్రైవ్ లు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. విద్యార్థులు అన్ని రంగాలలో రాణించటానికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ షేక్ కరీమ్ మొహిద్దీన్ చెప్పారు. ఉద్యోగాలకు ఎంపికైన ఈశ్వర్ కళాశాల విద్యార్థులను కళాశాల చైర్మన్ షేక్ మీరావలి ప్రత్యేకంగా అభినందనలు తెలియచేశారు.

### సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేత



**సూర్య ప్రతినిధి -నరసరావుపేట**

పిడబ్ల్యుడి వర్క్ షాప్ అండ్ కెనాల్స్ వర్కర్స్ యూనియన్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం నరసరావుపేట ఎన్ఎస్పి ఎస్సికి పల్నాడు జిల్లా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఉప్పలపాటి రంగయ్య సిపిఐ ఏరియా కార్యదర్శి సిహెచ్ సత్యనారాయణ రాజు మరియు యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులను గౌరవించుకోవటం అందరి బాధ్యత

## పెదకూరపాడులో పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న భాష్యం నవీన్



**సూర్య ప్రతినిధి - పెదకూరపాడు**

పారిశుద్ధ్య కార్మికులను గౌరవించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే సోదరుడు భాష్యం నవీన్ పేర్కొన్నారు. పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని పెద్దకూరపాడు లో శ్రీ కాకతీయ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు సేవా కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సోదరుడు భాష్యం నవీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెదకూరపాడులో ని పారిశుద్ధ్య కార్మికులు మరియు గ్రీన్ అంబాసిడర్స్ అందరికీ శ్రీ కాకతీయ ఎడ్యుకేషనల్ సొసైటీ తరుపున నూతన వస్త్రాలను భాష్యం నవీన్ చేతుల మీదుగా బహుకరించడమైనది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గుడిపూడి రాజు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ప్రవీణ్ సోదరులు భాష్యం నవీన్ , గౌరవ అతిథులుగా టిడిపి మండల పార్టీ అధ్యక్షులు జిల్లా నాయకులు అర్తిమళ్ళ రమేష్ , మాజీ మండలాధ్యక్షులు బెల్లంకొండ రామగోపాలరావు , గళ్ళా బాబు రావు మరియు గ్రామ పెద్దలు, పెద్దకూరపాడు మండలంలోని గ్రామాల టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ తెల్లవారకముందే వీధులు శుభ్రంచేసి, ఇంటింటికీ చెత్త సేకరించి గ్రామాన్ని శుభ్రంగా ఉంచే పారిశుద్ధ్య కార్మికులను గౌరవించుకోవడం చాలా మంచి సంప్రదాయం అని ఈ సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టిన శ్రీ కాకతీయ ఎడ్యుకేషనల్ సొసైటీ, పెదకూరపాడు సెక్రటరీ కరస్పాండెంట్ శ్రీ దీవి లలిత బాబు మరియు సొసైటీ సభ్యులు అభినందనీయులు అన్నారు. గ్రామ సర్పంచ్ గుడిపూడి రాజు, టిడిపి నాయకులు అర్తిమళ్ళ రమేష్ కూడా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని భవిష్యత్ లో కూడా కొనసాగిస్తామని శ్రీ కాకతీయ ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవ అధ్యక్షులు శీలంనేని సాంబశివరావు తెలియచేశారు.

## ఎంపీడీవో కార్యాలయంలో సీఈవో ఆకస్మిక తనిఖీ

**తనిఖీలు చేపట్టిన సీఈవో జ్యోతి బసు**

**రికార్డులను అందించిన ఎంపీడీవో కృష్ణకుమారి**



**సూర్య ప్రతినిధి -నరసరావుపేట**

ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ సీఈఓ జ్యోతి బసు శనివారం నరసరావుపేట మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి, తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ఎంపీడీవో కార్యాలయ అధికారులను అడిగి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ టీ వి. కృష్ణ కుమారి, ఏవో పేరిరెడ్డి,, ఇ ఓ పి ఆర్ ఆర్ డి నాగానంద్, రూరల్ వాటర్ సప్రియన్స్ సానిటేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ బాషా, ఎస్బీఎం ఎంఆర్సి అయ్యపరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ అపర్ణ, జూనియర్ అసిస్టెంట్ రమాదేవి, టైపిస్ట్ రజని పాల్గొన్నారు.

# కృపామయ సువార్త మందిరము నూతన సంవత్సరపు ఆహ్వానం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ కృష్ణదేవరాయులు**




**సూర్య ప్రతినిధి - పిడుగురాళ్ళ**

పల్నాడు డిస్ట్రిక్ట్ పాస్టర్స్ ఫెలోషిప్ వారి పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణం లోని డ్రైవర్స్ కాలనీ యందు కృపామయ సువార్త మందిరము వారు నిర్వ హించిన నూతన సంవత్సరపు సందర్భముగా. పల్నాడు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల లీడర్లు నాయకులు దైవజనులు ఆశీర్వాదం ఆత్మీయ సదస్సు కార్యక్రమం నిర్వహించారు. పల్నాడు జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ బిషప్ డాక్టర్ జయప్రకాష్ గంజికుంట అధ్యక్షతలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీ. లావు కృష్ణదేవరాయులు , పట్టణ టీ. డి. పి నాయకులు డాక్టర్ ఉన్నం నాగ మల్లికార్జున రావు, పట్టణ అధ్యక్షులు పాండురంగ శ్రీనివాసరావు, మరియు పల్నాడు జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ హానర్ బుల్ ,అడ్వైజర్ ఫాదర్ ఎన్నయ్య , గౌరవ అధ్యక్షులు డాక్టర్ వడ్లమూడి శ్రీనివాసరావు, జనరల్ సెక్రెటరీ రెవ : గుడిసే ప్రకాష్, మరియు పల్నాడు జిల్లాలోని నియోజకవర్గం తరఫున నాయకులు. గురజాల నియోజకవర్గం రెవ ఆదూరి మాణిక్యరావు , రెవ. బత్తుల దేవదాసు , రెవ. కాల్వ ఏసు పాదం, రెవ. నిదానపు ఏసుదాసు, కూటమి సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# రియల్టర్ల పై ఉక్కు పాదం మోపేయందుకు కఠిన చట్టాలు వస్తున్నాయి

**శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు**

**సూర్య ప్రతినిధి-చిలకలూరిపేట**

పట్టణంతో పాటు నియోజకవర్గంలో ఎక్కడా అనధికార లే అవుట్లు ఉండటానికి వీల్లేదని, ప్రభుత్వ అనుమతులు లేకుండా ధనార్జనే ధ్యేయంగా తాగునీరు, విద్యుత్, రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థలు లేకుండా వేసిన లే అవుట్లపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని, నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా గత ప్రభుత్వంలో జరిగిన భూ అక్రమణలు, కబ్జాలపై కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం మోపబోతోందని మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శనివారం పట్టణంలోని శారదా జడ్.పీ.పీ. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్నభోజన పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శుక్రవారం మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అధ్యక్షతన జరిగిన ప్రాంతీయ రెవెన్యూ సదస్సులో తాను పాల్గొన్నానని, చిలకలూరిపేట నియోజకవర్గ వ్యాప్తంగా గతప్రభుత్వంలో జరిగిన భూ ఆక్రమణలు, కబ్జాలతో పాటు చెరువులు.. కుంటలు.. కాలువలు సహా చుక్కల, నిషేధిత భూములతో పాటు కొందరు భూములను ఆక్రమించారని, సదరు ఆక్రమణలపై వెంటనే విచారణ జరిపి, ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరినట్టు పుల్లారావు చెప్పారు. ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి ఇష్టానుసారం వేసిన లే అవుట్లను కట్టడిచేసేలా ప్రభుత్వం త్వరలోనే జీవో తీసుకురానుందని, అలాంటి స్థలాలు, ప్లాట్లు రిజిస్ట్రేషన్ జరగకుండా కఠిన చర్యలకు సిద్ధమవుతోందని పుల్లారావు తెలిపారు. పట్టణంతో పాటు నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో పుట్టగొడుగుల్లా అనధికార లే అవుట్లు వెలిశాయని, ప్రజల బలహీనతను సొమ్ము చేసుకోవడానికి భూ యజమానులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారన్నారు. ఐదేళ్ల పాటు లే అవుట్లకు అనుమతులు లేకుండా, నివాసభూములుగా మార్చి నిబంధనల ప్రకారం ప్రభుత్వ అనుమతులు పొందకుండా ఇష్టానుసారం వ్యవహరించారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. లే అవుట్లలో కనీస వసతులైన రోడ్లు, కాలువలు, తాగునీరు, విద్యుత్, పచ్చదనం వంటి వాటి ఏర్పాటు గురించి ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. కొన్నిచోట్ల కాలువలు, డొంకలు, రోడ్లు, కుంటలు ఆక్రమించి లే అవుట్లు వేశారన్నారు. ఈ వ్యవహారాలన్నింటినీ నిన్న జరిగిన సమావేశంలో మంత్రి దృష్టికి తీసుకెళ్లానని, ప్రజలకు అన్యాయం, నష్టం చేసినవారు ఎంతటివారైనా వదిలేదిలేదని పుల్లారావు తేల్చిచెప్పారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, న్యాయంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఎంతో ఆశతో ఇళ్లు కట్టుకోవాలనుకునే వారిని, సొంతింటి కల సాకారం చేసుకోవాలనుకునే పేద, మధ్యతరగతి వర్గాల వారిని మోసం చేయడం క్షమించరాని నేరమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఈ తరహా రియల్ వ్యాపారంపై కఠిన చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం చేయాలని స్వయంగా మంత్రి అనగానిని కోరినట్టు పుల్లారావు తెలిపారు.






# కొనసాగుతున్న మహిళా కానిస్టేబుళ్ళు దేహదారుఢ్య పరీక్షలు

సూర్యప్రతినిధి - గుంటూరు క్రైం

గుంటూరు నగరం పోలీస్ పరేడ్ గ్రౌండ్లో మహిళా కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు జరుగుతున్నాయి. శనివారం నిర్వహించిన దేహదారుఢ్య పరీక్షలకు మొత్తం 256 మంది హాజరవగా, వారిలో 30 మంది సంబంధిత ధ్రువ పత్రాలు లేకపోవడంతో వెనుతిరిగినారు. మిగిలిన 226 మంది అభ్యర్థులకు శరీర కొలత పరీక్షలు నిర్వహించగా వారిలో 15 మంది బరువు మరియు ఎత్తు కొలతలు సరిపోకపోవడం వల్ల తిరస్కరింపబడినారు. మిగిలిన 211 మందికి 1600 మీటర్ల పరుగు పందెం నిర్వహించగా 123 మంది తదుపరి పరీక్షల కొరకు అర్హత సాధించడం జరిగినది. 123 మందికి 100 మీటర్ల పరుగు పందెం నిర్వహించగా వారిలో 11 మంది అర్హత సాధించారు. 123 మందికి లాంగ్ జంప్ నిర్వహించగా వారిలో 119 మంది అర్హత సాధించగా 04 మంది అనర్హత సాధించారు. మొత్తం 226 మంది కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించగా వారిలో 119 మంది అర్హత సాధించగా, 107 మంది అనర్హత సాధించడం జరిగినది. దేహదారుఢ్య పరీక్షల నిర్వహణ తీరును ప్రతి ఘట్టంలో స్వయంగా పరిశీలించి, పరీక్షల నిర్వహణ అధికారులకు ఎస్పీ సతీష్ కుమార్ పలు సూచనలు చేయడం జరిగినది. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీలు ఏ. సుప్రజ (క్రైమ్), ఎ.హనుమంతు (ఏఆర్), పలువురు అధికారులు పాల్గొన్నారు.

## సాగుకాల్వల్లో వ్యర్థాలు తొలగించిన యువకులు



సూర్యప్రతినిధి - తెనాలి

యువకుల శ్రమదానం తో సాగుకాల్వలో వ్యర్థాలు తొలగించబడ్డాయి. వివరాల్లోకెళితే, పట్టణంలోని ప్రగడకోటయ్య నగర్ బిటిజి కాలేజ్ వద్ద ఉన్న చిన్న వంతెన వద్ద తూర్పు కాలువలో సాగునీరు కాదుకదా, ఒక్క నీటి బొట్టు కూడా ముందుకు వెళ్ళలేనంతగా వ్యర్థాలు కాల్వను ముంచేసాయి. ఈ పరిస్థితిని చూసిన స్థానిక యువకులు, కనీసం అధికారులు కూడా పట్టించుకోక పోవటంతో తామే శుభ్రం చేసేందుకు ముందుకు వచ్చారు. వారంతా కాల్వలో దిగి వ్యర్థాలను తొలగించారు. చుట్టు ప్రక్కల నిర్వాసితులు స్థానిక యువకులను అభినందించారు.

## నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

రూ.47.28 లక్షలతో సిసి రోడ్లు, డ్రైన్లు, ఆర్ సీసీ కల్వర్టుల నిర్మాణాలు



సూర్య ప్రతినిధి - గుంటూరు

గుంటూరు పశ్చిమ నియోజకవర్గమును ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి పేర్కొన్నారు. శనివారం 22వ డివిజన్ శ్రీనివాసరావుపేట, నెహ్రూనగర్ 20వ డివిజన్ నంబూరు సుభాని కాలనీలో మొత్తం 47.28 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు మరియు ఆర్ సీసీ కల్వర్టుల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... సుదీర్ఘకాలం నుండి శ్రీనివాసరావు పేట పరిసర ప్రాంత వాసులు కనీస మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నట్లు డివిజన్ పర్యటనకు వచ్చినపుడు తాను గుర్తించానని, ప్రధానంగా వర్షాకాలంలో డ్రైన్లు పొంగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ రోజు శంకుస్థాపన చేసిన అదనపు వేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. త్వరితగతిన అభివృద్ధి పనులు పూర్తిచేసి ప్రజలకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పిస్తామన్నారు. అన్ని ప్రాంతాల్లో నూతన రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలు ఆశించిన విధంగా ఎన్డీఏ కూటమి పరిపాలన సాగుతుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. 20వ డివిజన్ లో శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనుల వివరాలు -: నంబూరు సుభాని కాలనీలో జెండా చెట్టు వద్ద 9.98 లక్షల అంచనాలతో 30 మీటర్ల ఆర్.సిసి కల్వర్ట్ నిర్మాణము. 22వ డివిజన్ లో శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులు - : బ్రహ్మంగారి గుడి వీధిలో 15 లక్షల అంచనాలతో 145 మీటర్ల సిసి రోడ్డు, డ్రైన్ల నిర్మాణాలు. శ్రీనివాసరావు పేట 6/4 లో 10.2 లక్షల అంచనాలతో 175 మీటర్ల సిసి డ్రైన్ల నిర్మాణాలు. శ్రీనివాసరావు పేట 6/5 లో 12.1 లక్షల అంచనాలతో 220 మీటర్ల సిసి డ్రైన్ల నిర్మాణాలు. మొత్తం :రూ. 47.28/- లక్షలు. ఈ కార్యక్రమంలో షేక్ రబ్బానీ, తన్నీరు కృష్ణ, షేక్ నాగూర్, షరీఫుద్దీన్, కొలసాని బాలకృష్ణ, ఆళ్ల హరి, ఆదం, అప్పిసెట్టి రంగా,షేక్.ఇమ్రాన్, అహమ్మద్, కరిముల్లా, వీరయ్య, వెంకట సాయి,రామారావు మరియు ఎన్డీయే నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగేళ్లగా ఆరోగ్య సమస్య ఉన్న మహిళకి పరిష్కారం చూపిన జిజిహెచ్ డాక్టర్లు



సూర్యప్రతినిధి - గుంటూరు మెడికల్

మచిలీపట్నం ప్రాంతానికి చెందిన మహాలక్ష్మి అనే మహిళకి గత నాలుగు సంవత్సరాలుగా అన్నం మింగలేకపోవడం, తిన్న ఆహారం గొంతులోనే ఉండిపోవడం లేదా గుండె దగ్గర ఆగిపోవడం, వాంతులు అవడం వంటి సమస్యతో బాధపడుతూ ఉంది ఈ వ్యాధిని ఆకలేషియా కార్డియా అంటారు అని,ఈ వ్యాధితో బాధపడుతున్న మహాలక్ష్మిని ప్రభుత్వ సమగ్ర వైద్యశాల నందు సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ డిపార్ట్మెంట్ విభాగ వైద్యులు డాక్టర్ అందే కోటి వెంకటేశ్వరరావు మరియు అన శిష్య నిపుణులు డాక్టర్ పోలయ్య బృందంతో విజయవంతంగా ఆపరేషన్ చేశారు. లాప్రోస్కోపిక్ హెల్లర్ కార్డియో మాయటమి విత్ డోర్ ఫండో అప్లికేషన్ అనే ప్రొసీజర్ ద్వారా ఈ చికిత్స చేయడం జరిగింది అని సూపరిండెంట్ డాక్టర్ ఎస్ఎస్వీ రమణ తెలిపారు. మహాలక్ష్మి అనే మహిళ ఈ చికిత్స విజయవంతం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ డాక్టర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ ఎస్ వి రమణ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ అందే కోటి వెంకటేశ్వరరావు, అనస్థీషియా డిపార్ట్మెంట్ వైద్యులు పాల్గొన్నారు

# డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని ప్రారంభించిన కలెక్టర్

సూర్యప్రతినిధి - గుంటూరు

స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి , గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు మహమ్మద్ నజీర్ అహ్మద్ తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. శనివారం స్థానిక నాజ్ సెంటర్ వద్ద గల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి, గుంటూరు తూర్పునియోజకవర్గ శాసన సభ్యులు మహమ్మద్ నజీర్ అహ్మద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్ధులకు స్వయంగా భోజనం వడ్డించి వారితో కలసి భోజనం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలోని ఐదు కళాశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మూడు కళాశాలల్లో అక్షయ పాత్ర వారు భోజనం సరఫరా చేస్తారని , రెండు కళాశాలల్లో బడిలో మధ్యాహ్న భోజనం వండే ఏజెన్సీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ పథకంలో విద్యార్థులకు ప్లేట్లు , గ్లాసులు ప్రభుత్వమే సమకూర్చుతుందన్నారు. విద్యార్థుల కోసం సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర ద్వారా దారిద్ర్య రేఖకు దిగువన వున్న విద్యార్థుల విద్యా పనితీరును పెంపొందించడానికి విద్యా కిట్టును అందజేయడం జరిగిందన్నారు. అలాగే కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, ఏ.పి మోడల్ స్కూల్స్, ఏపి రెసిడెన్షియల్ స్కూల్స్ లో విద్యను అభ్యసించే విద్యార్థులకు విద్యా కిట్లను అందజేయడం జరిగిందన్నారు. సంకల్ప్ కార్యక్రమం పైలెట్ ప్రాజెక్టుగా నిర్వహించడం జరుగుతుందని, ఐఐటీ మద్రాస్ ప్రవర్తక్ టెక్నాలజీ ఫౌండేషన్ వారి సౌజన్యంతో మాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఇంగ్లీషు సబ్జెక్టులు బోధిస్తారన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు మహమ్మద్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేద వారు విద్యకు దూరం కాకూడదని విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ కళాశాలలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి ప్రభుత్వం అందించే అన్ని పథకాలను అందిపుచ్చుకుని చదువుకోవాలన్నారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తో మాట్లాడి మన బడి - మన భవిష్యత్తు కార్య క్రమం క్రింద కళాశాలల్లో విద్యార్దినిల టాయ్ లెట్స్ పూర్తి చేయడానికి రూ. 24,09,078లు మంజూరు చేయించడం జరిగిందన్నారు. శనివారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం విద్యార్థులలోని పౌష్టికాహార లోపాన్ని నివారించి చురుకుగా వుండి చదువుకునేందుకు తోడ్పడుతుందన్నారు. ఈ మధ్యాహ్న భోజనం 475 కళాశాలల్లోని 1.50 లక్షల మంది విద్యార్థులు లబ్ధిపొందుతున్నారన్నారు. దీని కోసం రూ.20 కోట్ల బడ్జెట్ను రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వుమెన్స్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ జ్యోత్స్న , గవర్నమెంట్ ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపల్ కే. ఆనందబాబు, డిఈఓ రేణుక, గుంటూరు తూర్పు మండల తహశీల్దార్ నగేష్, డిఈఈఓ జే. పద్మ, యంఈఓ ఖుద్దూస్, కార్పొరేటర్ పోతురాజు సమత, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మైనారిటీలకు ఉపాధి, స్వయం ఉపాధి, ఇతర రంగాలలో 3 నెలల నాణ్యమైన రెసిడెన్షియల్ ఉచిత శిక్షణ

సూర్య ప్రతినిధి - గుంటూరు కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీడ్ ఏపీ అధ్వర్యంలో పారిశ్రామిక రంగంలో ఉపాధి, స్వయం ఉపాధి, ఇతర రంగాలలో 3 నెలల నాణ్యమైన రెసిడెన్షియల్ ఉచిత శిక్షణకు మైనారిటీలకు (ముస్లిం, క్రైస్తవులు, సిక్కులు, బుద్ధులు, పార్సీలు, జైనులు) చెందిన యువతీ యువకుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడమైనది. సీడ్ ఏపీ ద్వారా పారిశ్రామిక రంగంలో ఉపాధి, స్వయం ఉపాధి మరియు ఇతర రంగాలలో 3 నెలల నాణ్యమైన రెసిడెన్షియల్ ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. సంఘటిత రంగాలలో ఉపాధి అవకాశాలను అందించడానికి మరియు అవసరమైన సహాయాన్ని అందించడం ద్వారా పారిశ్రామిక వేత్తలు, స్వయం ఉపాధిని సృష్టించడానికి పరిశ్రమ ఆధారిత నైపుణ్యాలతో మైనారిటీ యువతకు శిక్షణ ఇవ్వనున్నారు. దరఖాస్తు దారుని వయస్సు 18 నుండి 35 సం" లోపు ఉండవలెను. విద్యార్హత 10వ తరగతి, ఇంటర్, పాలిటెక్నిక్, ఐ.టి.ఐ., డిగ్రీ, బి.టెక్. లేదా ఏదేని. ఉచిత శిక్షణలో రవాణా, కెరీర్ కౌన్సిలింగ్, యూనిఫారం, వసతి, ఆహారం, స్టడీ మెటీరియల్, ఎన్ ఎస్ డీసీ సర్టిఫికేషన్, ఉద్యోగ శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. కావున జిల్లా లోని మైనారిటీ వర్గాలకు చెందిన యువతీ యువకులు తమ బయోడేటా, విద్యార్హతలు జతపరచి ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, గుంటూరు జిల్లా వారికి పంపవలసినదిగా, ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోనవలసినదిగా కోరడమైనది. కార్యాలయ చిరునామా కార్యనిర్వాహక సంచాలకులు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, 2వ అంతస్తు, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, కన్నవరితోట బ్రాంచ్ పైన, నగరంపాలెం, గుంటూరు కార్యాలయం లో సంప్రదించాలని కోరారు. వివరాలకు 9704310808 ఫోన్ చేయాలన్నారు.

## ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగులకు ఏపీపీఎస్సీ గుడ్ న్యూస్

సూర్య ప్రతినిధి - గుంటూరు

ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగులకు ఏపీపీఎస్సీ గుడ్ న్యూస్ చెప్పింది. ఏపీపీఎస్సీ జాబ్ క్యాలెండర్ డ్రాఫ్టను విడుదల చేసింది. మొత్తం 2686 ఉద్యోగాల భర్తీకి సంబంధించి ఏ శాఖలో ఎన్ని ఉద్యోగాలు ఉన్నాయో, ఎప్పుడు పరీక్షలు నిర్వహించనున్నదో అందులో పేర్కొన్నది. గ్రూప్-1లో సుమారు 150, గ్రూప్-2లో 905, ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో లెక్చరర్ పోస్టులు 290, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు 256, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్లు 435 పోస్టులు, డిప్యూటీ డీఈవోలు 38, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజీల్లో లెక్చరర్ పోస్టులు 290 ఇందులో ప్రధానంగా ఉన్నాయి. ఈ పోస్టుల భర్తీకి సంబంధించి పరీక్షలను 2025 మార్చి నుంచి డిసెంబర్ వరకు నిర్వహించనున్నట్లు తెలిపింది. కొత్తగా ఇచ్చే నోటిఫికేషన్లో ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వ నిర్ణయం తర్వాత కేటగిరిల వారీగా పోస్టులను ప్రకటించనున్నది. డీఎస్సీ పరీక్షలు ఇప్పటికే ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయని పేర్కొన్నది. పైన ఇవ్వబడిన పరీక్షల తేదీలు పరిస్థితులను బట్టి మారుతాయని చెప్పింది. ఏపీపీఎస్సీ విడుదల చేసి జాబ్ క్యాలెండర్ కు సంబంధించిన డ్రాఫ్ట్ కోసం క్లియ్ చేయండి. https://www.teluguglobal.com/pdf_upload/doc-20250101-wa0607250102001744-1391523.pdf

## ప్రకృతి, మూగ జీవాలను రక్షించుకోవాలి : డీజీఇ డాక్టర్ రాంప్రసాద్ పిలుపు

సూర్య ప్రతినిధి - మంగళగిరి

మంగళగిరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సుమారు 3 లక్షల రూపాయలతో మరమ్మతులు చేసిన మంగళగిరి ప్రాంతీయ పశు వైద్యశాలను డీజీఇ డాక్టర్ రాంప్రసాద్, గుంటూరు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఓ నరసింహారావు తో కలిసి శనివారం సాయంత్రం ప్రారంభించారు. ముందుగా ఈ కార్యక్రమానికి మంగళగిరి రోటరీ క్లబ్ అధ్యక్షులు గాజుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించి ప్రసంగించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డీజీఇ డాక్టర్ రాంప్రసాద్ మాట్లాడుతూ మంగళగిరి ప్రాంతీయ పశు వైద్యశాలను మరమ్మత్తులు చేసి ఆధునికరణకు కృషిచేసిన మంగళగిరి రోటరీ క్లబ్ ను ఆయన అభినందించారు. మానవులకు అన్ని విధాల ఉపయోగపడే పకృతి వనరులు మూగ జీవాలను రక్షించుకోవాలని కోరారు. రోటరీ క్లబ్ ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ప్రత్యేకించి భారతదేశంలో పోలియో నిర్మాణానికి కృషి చేసిన ఘనత రోటరీ క్లబ్ కే దక్కుతుందన్నారు. గుంటూరు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఓ నరసింహారావు మాట్లాడుతూ రోటరీ క్లబ్ చేస్తున్న సేవలను కొనియాడారు.



ర్యాబిస్ నివారణకు, కుక్కల సంతాన ఉత్పత్తి తగ్గించేందుకు మాకు సహకరించాలని రోటరీ క్లబ్ వారిని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి ప్రాంతీయ పశు వైద్యశాల వైద్యులు డాక్టర్ పివి శ్రీనివాసరావు, రొటీరియన్స్ అన్నే రత్న ప్రభాకర్, అనిల్ చక్రవర్తి, అందే మురళీకృష్ణ, కాపరౌతూ సుందరయ్య, టిడిపి గుంటూరు జిల్లా ఎస్సీ ఎస్టీ సెల్ అధ్యక్షులు వేమూరు మైనర్ బాబు, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి రొటీరియన్స్ ప్రాంతీయ పశు వైద్యశాల సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోండి



సూర్యప్రతినిధి - గుంటూరు

రాష్ట్రంలోనూతనమెరుగైన ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకొని, నూతన పెట్టుబడులు పెట్టాలని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ పెట్టుబడుదారులకు పిలుపునిచ్చారు. హైదరాబాదులో జరుగుతున్న ఆప్తాఎన్. ఆర్. ఐ. రిశ్రామికవేత్తల సదస్సులో ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సదస్సులు ఏర్పాటు చేసినటువంటి పలు కంపెనీల స్టాల్ లను చైర్మన్ ప్రభాకర్ పరిశీలించి పలురాష్ట్రుల, 25 దేశాలకు సంబంధించిన ఆయా కంపెనీల ఎన్.ఆర్.ఐ. తినిధులతో పలు అంశాలపై చర్చిం చారు. ఆంధ్రప్రదేశ్లో పెట్టుబడిదారులకు మంచి అవకాశాలు ఉన్నా యని తెలిపారు. ఏపీలో సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నూతన పరిశ్రమల ఏర్పాటుకు అన్నివిధాలా సహా య సహకారాలు అందిస్తుందని పేర్కొన్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని, పారిశ్రామికవేత్తలను చైర్మన్ప్రభాకర్ ఆహ్వానించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకా శాలు కల్పించాలని కోరారు. ఏపీలో నైపుణ్యం కలిగిన యువత ఉం దని, ప్రతిభకు తగిన అవకాశాల కోసం వారు ఎదురు చూస్తున్నారని తెలిపారు.

## జగన్ నిర్లక్ష్యంతోనే రహదారుల అస్తవ్యస్తం : ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్




సూర్యప్రతినిధి - తుళ్లూరు

జగన్మోహన్ రెడ్డి నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా రహదారులు అస్తవ్యస్తంగా తయారయ్యాయని తాడికొండ శాసనసభ్యుడు తెనాలి శ్రావణ్ కుమార్ ఆరోపించారు. రహదారిపై గుంతల పూడ్చివేతలో అధికారులు అలసత్వం వహిస్తే సహించేది లేదని స్థానిక ఎమ్మెల్యే అన్నారు.శనివారం తుళ్లూరు - రాయపూడి మధ్య గుంతల పూడ్చివేతను ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి ప్రారంభించి ప్రొక్లైనర్ ఎక్కి గుంతలను పూడ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రూ 246.7 లక్షల వ్యయంతో రాజధాని గ్రామాలైన తుళ్లూరు, అబ్బరాజుపాలెం, దొండపాడు, రాయపూడి, లింగాయపాలెం, మోదుగ లంక పాలెం, ఐనవోలు, అనంతవరం గ్రామాల్లో గుంతలను పూడ్చడంతో పాటు ఐనవోలులో సిమెంట్ రోడ్డు నిర్మాణం కూడా జరుగుతుందని చెప్పారు.ప్రతి పని ప్రణాళికా బద్ధంగా, స్థానిక నాయకుల సూచనల మేరకు జరుగుతుం దని, సిఆర్డిఏ అధికారులు ఇష్టమొచ్చినట్లు చేస్తే ఊరుకునేది లేదన్నారు. ప్రస్తుతం రోడ్ల గుంతలను పూడ్చడం మాత్రమే జరుగుతుందని, వచ్చే ఆర్థిక సంవత్సరంలో కొత్త రోడ్ల నిర్మాణంకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,టిడిపిరాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామినేని శ్రీనివాసరావు మండల టీడీపీ అధ్యక్షుడు డి సుబ్బారావు, జొన్నలగడ్డ కిరణ్,బి పట్టాభి రామయ్య మూల్పూరి శ్రీనివాసరావు బిజెపి నేత కే బ్రహ్మయ్య జనసేన నాయకులు నాగరాజు టీడీపి నాయకులుకాట అప్పారావు మైనేని గిరిజ కట్టా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## తెనాలి అభివృద్ధిలో నాదెండ్ల పాత్ర ఎనలేనిది

జనసేన నేత గౌరీశంకర్




సూర్యప్రతినిధి - తెనాలి

తెనాలి అభివృద్ధిలో మంత్రి నాదెండ్ల మనోహర్ పాత్ర ఎంతో కీలకమైన దని సీనియర్ జనసేన నాయకుడు, న్యాయవాది హరిదాసు గౌరీశంకర్ వ్యాక్యానించారు. శనివారం విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత పాలకులు తెనాలిని అభివృద్ధి చేయక పోగా, దోచుకోవటం, దాచుకోవటం మాత్రమే చేశారని విమర్శించారు. గుంతలతో ఉన్నరోడ్లు మారమ్మత్తు పనులను మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రత్యేక చొరవతో, ప్రారంభించి పూర్తి చేశారని, అలాగే తెనాలి పట్టణంలో గంజాయి ని పూర్తిగా అరికట్టడం జరిగిందని, తెనాలి అభివృద్ధికి నడుం కట్టిన మంత్రి నాదెండ్ల మనోహర్ కి ప్రజలు అండగా వుండాలన్నారు.

## శ్రీరామ మహాసామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవాలు ప్రారంభం

సూర్యప్రతినిధి - గుంటూరు (సాంస్కృతికం)

స్థానిక మారుతీ నగర్ మారుతీ దేవాలయ ప్రాంగణంలో శ్రీరామ సేవాసమితి వారణాసి వారి ఆధ్వర్యంలో ఆలయ కమిటి నిర్వహణలో శ్రీరామ మహా సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలుత శ్రీ శృంగేరి విరూపాక్ష శ్రీమఠం పీఠాధిపతులు గంభీరానంద భారతీస్వామి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ధర్మ పరిరక్షణ విశ్వశాంతి లోకకళ్యాణార్థం స్వామి మూలవిరాట్లకు విశేష అభిషేకాలు అర్చనలు అలంకరణ జరిగాయి. అయోధ్య కాశి చెన్నై హైదరాబాద్ విశాఖ పట్నం విజయనగరం తదితర ప్రాంతాల నుండి వచ్చిన శ్రీరామ సేవా సమితి వేద పండితుల ఆధ్వర్యంలో గోపూజ, గణపతి పూజ, పుణ్యావచనం, అఖండ స్థాపన, వాల్మీకి రామాయణంలోని 24 వేల శ్లోకాలు పారాయణ, హెూమములు, ఆనంద రామాయణం, ఆధ్యాత్మిక రామాయణం, శ్రీ భగవద్గీత, శ్రీ భాగవత మహాపురాయ, శ్రీ నవసతి పారాయణ, సహస్రనామార్చన, దర్బార్ సేవ నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీరామ సేవా సమితి నిర్వాహకులు సోమయాజులు, ఆలయ కమిటీ సభ్యులు కొర్రపాడు రామారావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఆలయ కమిటీ కార్యదర్శి తంగిరాల శ్రీనివాస్ పర్యవేక్షించారు.



# గొప్ప జ్ఞాని లూయిస్ బ్రెయిలి

సూర్యప్రతినిధి - గుంటూరు

సర్ లూయిస్ బ్రెయిలీ తన 15వ ఏటనే అంధులకు ఎంతో ఉపయోగపడే విధంగా బ్రెయిలీ లిపిని అందించిన గొప్ప జ్ఞాని అని జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజ తెలిపారు. శనివారం స్థానిక బృందావన్ గార్డెన్ లోని విభిన్న ప్రతిభావంతుల వసతి గృహ ఆవరణలో జరిగిన సర్ లూయిస్ బ్రెయిలీ 216వ జయంతి వేడుకలలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజ , తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు ఎండీ నసీర్ అహ్మద్, పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు గళ్లా మాధవి తో కలసి పాల్గొన్నారు. తొలుత ఆవరణలోని సర్ లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సర్ లూయిస్ బ్రెయిలీ జయంతిని పురస్కరించుకొని కేక్ కట్ చేయటం జరిగింది. ఈ సందర్భంగా జల్లా సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజ మాట్లాడుతూ అంధులు విద్యను అభ్యసించేందుకు వీలుగా కేవలం ఆరు చుక్కలతో వారు రూపొందించిన లిపి ప్రపంచంలో ఒక గొప్ప ఆవిష్కరణ అన్నారు. ఇంతటి ఉన్నతమైన పనిని వారు తన 15వ ఏటనే రూపొందించటం ఒక గొప్ప కార్యక్రమం అన్నారు. సర్ లూయిస్ బ్రెయిలీ తన లిపి ద్వారా జ్ఞానాన్ని ప్రపంచానికి పంచగలిగాలరన్నారు. వారు అందించిన ఈ జ్ఞానాన్ని అందిపుచ్చుకొని ముందుకు సాగాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున అంధులకు అనేక సహాయ సహకారాలు అందించటం జరుగుతున్నదని తెలిపారు. 2014 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు 758 ల్యాప్ టాప్ లు అందించటం జరిగిందని, 137 మంది విజువల్లీ హ్యాండీక్యాప్ లకు ఉద్యోగ అవకాశాలు కల్పించటం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం తరుపున మరిన్ని సహాయ సహకారాలు అందించటం జరుగుతుందని తెలిపారు. తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు ఎండీ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ అంధులకు అన్ని సహాయ సహకారాలు అందించి వారి అభ్యున్నతికి తోడ్పాటుగా ఉంటామన్నారు. పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గళ్లా మాధవి మాట్లాడుతూ అంధులకు అన్ని విషయాలలో తోడ్పాటుగా ఉంటామని అలాగే లూయిస్ బ్రెయిలీ విగ్రహ ప్రతిష్టాపనకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. క్రికెట్ కిట్లను అంధులైన విధ్యార్ధులకు అందించటం జరిగింది. అంధుల వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ అంధుల శ్రేయస్సు కొరకు కల్పించిన సౌకర్యాలను వారికే వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గుంటూరు పట్టణంలో సర్ లూయిస్ బ్రెయిలీ విగ్రహ ప్రతిష్టాపనకు చర్యలు తీసుకోవాలని విన్నవించారు. అలాగే మున్సిపల్ కాంప్లెక్స్ లలో షాపులు కేటాయించి తోడ్పాటు అందించాలని కోరారు. ఆర్టీసీ బస్సులలో అంధులకు కేటాయించిన సీట్లలో వారినే కూర్చునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే హౌసింగ్ అలాట్మేంటలలో ,టిడ్కోలలో అంధులకు గృహ వసతి కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ సువార్త, కార్పోరేటర్ పద్మ, విజువల్లీ చాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు కొలగాని శ్రీనివాసరావు, విజువల్లీ చాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నుండి యామిని నరిసింహారావు, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ది బ్లైండ్ ఇండియా అధ్యక్షులు పి కృష్ణారెడ్డి, విజువల్లీ యుత్ అసోసియేషన్ అధ్యక్షులు జయరాజ్, సంఘ సేవకులు పిల్లి అంకమ్మరావు, హెలెన్ కెల్లన్ వెల్ఫేర్ ఆఫ్ ది బ్లైండ్ పివీఎస్ నాగేశ్వరరావు, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ది బ్లైండ్ ఇండియా జాయింట్ సెక్రటరీ గుళ్ళపల్లి జాన్ సైదా, కళాభారతి స్కూల్ ఆఫ్ ది బ్లైండ్ సెక్రటరీ రవీంద్రరెడ్డి, కన్నా మాస్టర్, టీడీపీ వాణిజ్య విభాగ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పొదలి వాసు, కో ఆర్డినేటర్ సబ్బినేని శ్రీధర్, కార్యనిర్వాహక కార్యదర్శి కసుమర్తి హనుమంతరావు, బోయపాటి చారిటీబల్ ట్రస్ట్ ట్రస్టీ సాంబ శివరావు, బ్లైండ్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.



సూర్య
విజయవాడ
ఆదివారం 5 జనవరి 2025

# గుంటూరు కోవిడ్ ఫైటర్స్ ఛారిటబుల్ ట్రస్ట్‌కు సహాయ సహకారాలు అందిస్తా

## ఎమ్మెల్యే గళ్ళా మాధవి

సూర్య ప్రతినిధి - గుంటూరు

గుంటూరు కోవిడ్ ఫైటర్స్ ఛారిటబుల్ ట్రస్ట్ కు తన సహాయ సహకారాలు అందిస్తానని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. శనివారం 35వ డివిజన్ పట్టాభిపురం షాదీఖానా నందు కోవిడ్ ఫైటర్స్ సంస్థ వారు నూతనంగా కొనుగోలు చేసిన ఉచిత అంబులెన్స్ సర్వీస్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు గళ్ళా మాధవి, మొహమ్మద్ నసీర్ లు ముఖ్య అతిధులుగా హాజరయ్యి అంబులెన్స్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ కరోనావైరస్ మహమ్మారి ప్రారంభమైన సమయంలో, దేశం మొత్తం ఒక చీకటి ముసుగులోకి వెళ్లిపోయిందని, అందరూ భయపడుతున్న ఆ క్లిష్ట సమయంలో కోవిడ్ ఫైటర్స్ పేరుతో ముందుకు వచ్చి తమ మానవత్వాన్ని చాటుకున్నారని, నిస్వార్ధంగా వీరు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. మరణించిన అభాగ్యులకు దహన సంస్కారాలు మొదలుకొని నిత్య అన్నదానాలు చేస్తూ, నేడు సుమారు 9 లక్షల విలువయిన అంబులెన్సును కొనుగోలు చేసి సమాజహితం కోసం ఉపయోగించటం గొప్ప విషయము అని కోవిడ్ ఫైటర్స్ సంస్థకు తన సహాయ, సహకారాలు తప్పకుండా ఉంటాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈరంటి వర ప్రసాద్, మహబూబ్ సుభాని మరియు కొవిడ్ ఫైటర్స్ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రతి విద్యార్థికి మధ్యాహ్న భోజనం పధకం ఒక వరం

### మద్దులూరి మాల కొండయ్య



సూర్య ప్రతినిధి - చీరాల

చీరాల పట్టణంలోని యార్లగడ్డ అన్నపూర్ణమ్మ గవర్నమెంట్ డిగ్రీ మహిళా కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ప్రారంభించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలనేదే సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లక్ష్యమని మద్దులూరి మాల కొండయ్య తెలిపారు. ఈ పథకం ద్వారా పేద విద్యార్థి ఆకలి తీర్చటమే లక్ష్యమని, ప్రతి ఒక్కరూ ఈ పథకం ఉపయోగించుకోవాలని తెలిపారు. ఎమ్మెల్యేని గజమాలతో సత్కరించి జ్ఞాపికను బహురించిన కాలేజ్ యాజమాన్యం, అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు...ఈ కార్యక్రమంలో ఏపీ హ్యాండ్లూమ్స్ చైర్మన్ సజ్జ హేమలత మున్సిపల్ కమిషనర్ రషీద్, పొగడదండ రవికుమార్, కళాశాల ప్రిన్సిపాల్, మండల విద్యాశాఖ అధికారులు, తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు అభిమానులు శ్రేయోభిలాషులు సన్నిహితులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## 10 , 11 తేదీల్లో కొలనకొండ హరే కృష్ణ గోకులక్షేత్రంలో వైకుంఠ ఏకాదశి కార్యక్రమాలు

### ప్రత్యేక అలంకరణలో స్వామివారు ఉత్తర ద్వార దర్శనం



సూర్య ప్రతినిధి - మంగళగిరి

ఈనెల 10 ,11 తేదీలలో (రెండు రోజులు) మంగళగిరికి సమీపంలోని కొలనుకొండ హరే కృష్ణ గోకుల క్షేత్రంలో వైకుంఠ ఏకాదశి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు క్షేత్రం అధ్యక్షులు వంశిధార దాస తెలిపారు. శనివారం అక్షయపాత్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ప్రత్యేక అలంకరణలో స్వామి వారి ఉత్తర ద్వారా దర్శనం జరుగుతుంది. ఈ సందర్భంగా లక్షార్చన, సాయంత్రం స్వామివారికి కళ్యాణ ప్రత్యేక అలంకరణ లో శ్రీరంగ నాధుని దర్శనం కలదు వైకుంఠ ఏకాదశి రోజున శ్రీమన్నారాయణ స్వయముగా మమ్మల్ని వారి నమ్మల్వారి వైకుంఠ ద్వారము నుండి తీసుకొని వెళ్లారన్నారు. యావన్మంది భక్తులు ఈ కార్యక్రమం పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రు కాగలరు. ఈ సందర్భంగా బ్రోచర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విలాస దాస, రఘునందదాస, వైకుంఠ నారాయణ దాస తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరికి చెందిన హరిత సాయి

- తెలుగు టైపింగ్ లోయర్ గ్రేడ్‌లో రాష్ట్ర ప్రథమ ర్యాంకు
- 192/200 మార్కులు సాధించిన హరితకు అభినందనలు

సూర్యప్రతినిధి - మంగళగిరి



ఆంధ్రప్రదేశ్ స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారు 2024 నిర్వహించిన టైప్ రైటింగ్ ఎగ్జామినేషన్ కు మంగళగిరి మాధవి టైపు ఇనిస్టిట్యూట్ ద్వారా తెలుగు టైపు రైటింగ్ లోయర్ గ్రేడ్ పరీక్షకు హాజరైన ఆరాధ్యుల హరిత సాయికి 192/200 మార్కులతో ఆంధ్రప్రదేశ్ లో మొదటి ర్యాంక్ సాధించింది. రాష్ట్రంలో ప్రధమర్యాంకు సాధించిన హరిత సాయిని మాధవి టైప్ ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు, తల్లిదండ్రులతోటి విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.


## నేషనల్ స్కేటింగ్ గోల్డ్ మెడల్ విజేత హాశిష్‌కు మంత్రి లోకేష్ అభినందనలు




సూర్యప్రతినిధి - మంగళగిరి

ఉండవల్లిలో ప్రజా దర్బార్లో శనివారం తమిళనాడు పొలాచీలో డిసెంబర్ ఐదు నుంచి 15 వరకు జరిగిన 62వ నేషనల్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్- 2024 పోటీలలో బంగారు పతకం సాధించిన తాడేపల్లి డోలాస్ నగర్‌కు చెందిన మెరుగుపాల హాశిష్ ను రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ అభినందించారు. హాశిష్ భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని, తన సహాయ సహకారాలు ఉంటాయని ఆయన అన్నారు. క్రీడాకారుడు హాశిష్ వెంట తల్లిదండ్రులు మెరుగుపాల రాజు, శివ మాధవిలు ఉన్నారు.

## విద్యుత్ సమస్యలపై ప్రజాభిప్రాయ సేకరణ



సూర్యప్రతినిధి - తెనాలి

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జనవరి 7,8,10 తేదీల్లో 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన వార్షిక ఆదాయ అవసరాలు, రిటైల్‌ధరలపై బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తు న్నట్టు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వివి. చిరంజీవి తెలిపారు. 7,8 తేదీల్లో విజయవాడ ఏ కన్వెన్షన్ సెంటర్, 10 తేదీన కర్నూల్ లో ప్రజాభిప్రాయ సేకరణ ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు తమ పేర్లు నమోదు చేసుకుని పాల్గొనవచ్చని ఆయన తెలిపారు.

# విద్యార్థుల మంచి భవిష్యత్తుకు బాటలు వేస్తూ డ్రాప్ అవుట్స్ అరికట్టడమే ప్రభుత్వ లక్ష్యం

### రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్





సూర్య ప్రతినిధి - రేపల్లె

విద్యార్థుల మంచి భవిష్యత్తుకు బాటలు వేస్తూ డ్రాప్ అవుట్స్ అరికట్టడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని రేపల్లెలోని చల్లపల్లి మురహరిరావు, ఏ పుష్పావతి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్ కలిసి శనివారం లాంఛనంగా ప్రారంభించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకం ప్రయోజనాలపై విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనాన్ని తిన్నారు. కళాశాల నిర్వహణపై ముందుగా కళాశాల ప్రధానాచార్యులు, అధ్యాపకులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యావంతులు అధికంగా ఉంటేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని రెవెన్యూ శాఖ మంత్రి సత్యప్రసాద్ చెప్పారు. విద్యా రంగంలో అనేక సంస్కరణలు, ఉన్నత ప్రమాణాలతో విద్యా బోధన జరిగేలా రాష్ట్ర ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. అభివృద్ధిలో అగ్రస్థానంలో ఆంధ్రప్రదేశ్ ని నిలవడానికి సీఎం విశేషంగా కృషి చేస్తున్నారని వర్ణించారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల 15 రోజుల్లోనే విద్యారంగంలో అనేక సంస్కరణలను సీఎం తెచ్చారన్నారు. ఆంధ్రప్రదేశ్ని అభివృద్ధికి కేంద్రంగా నిలపడమే లక్ష్యంతో అహర్నిశలు సీఎం కృషి చేస్తున్నారన్నారు. ఇంటర్మీడియట్ తర్వాత ఉన్నత విద్య వైపు వెళ్లే అవకాశాలను విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. భోజనం తెచ్చుకోలేని విద్యార్థులలో క్రమశిక్షణ తగ్గడం, డ్రాప్ అవుట్స్ పెరుగుతున్నట్లు ప్రభుత్వం గుర్తించిందన్నారు. పాఠశాలల్లో మాదిరిగా జూనియర్ కళాశాలలకు మధ్యాహ్న భోజనం అందించాలని నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా డ్రాప్ అవుట్స్ వందల సంఖ్యలో ఉండగా, ప్రస్తుతం రేపల్లె జూనియర్ కళాశాలలో 23 మంది డ్రాప్ అవుట్స్ ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యాబోధన మరింత మెరుగుపరిచి నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారం అందిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంపద సృష్టించే సుదీర్ఘ అనుభవం కలిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో విద్యార్థులు సాధికారత దిశగా పయనిస్తున్నారని మంత్రి తెలిపారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ అన్నా క్యాంటీన్లు పునరుద్ధరించడం, ఎన్టీఆర్ పింఛన్ అమలు చేయడం శుభపరిణామన్నారు. లోటు బడ్జెట్‌ను లెక్క చేయకుండా పాఠశాలలకు ఇస్తున్న కోడిగుడ్ల బకాయిలు రూ. 200 కోట్లు చెల్లించామన్నారు. ప్రజాహితం కోరే ప్రభుత్వంగా ప్రజలలో ముద్ర వేసుకున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని 44 వేల పాఠశాలల్లో 33 లక్షల మంది విద్యార్థులకు పౌష్టికాహారంతో మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్ధంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నిష్ణాతులైన ఆధ్యాపకులతో ఇక్కడ విద్యాబోధన అందిస్తున్నట్లు తెలిపారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలకు గురై మీ బంగారు భవిష్యత్తును చెడ కొట్టుకోవద్దని అభ్యర్థించారు. విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావలసిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉందన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని అభివృద్ధిలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధిలోకి వస్తుందన్నారు. ఇంటర్మీడియట్ విద్య జీవితంలో చాలా కీలకమైన ఘట్టమని ఆయన అభివర్ణించారు. ఆ సమయంలో స్నేహితులు, చుట్టు వాతావరణం మంచిగా ఉండాలని, తన జీవిత అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. కళాశాల మరమ్మతులకు రూ.ఐదు లక్షల నిధులు తక్షణ మంజూరు చేయిస్తామన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలు నడుస్తున్నాయని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి బాగా చదువుకోవాలనే ఉద్దేశంతో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. మంచి పోషకాలు ఉండేలా నాణ్యమైన భోజనం అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రతి విద్యార్థికి ఆరు రోజులు కోడిగుడ్డు అందిస్తామన్నారు. విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేస్తూ, మరోవైపు విద్యార్థుల తల్లిదండ్రులకు భారం తగ్గించేలా ఈ కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం సత్సంకల్పంతో జూనియర్ కళాశాలల్లో ఈ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 16 కళాశాలల్లో పథకం అమలు అవుతుందని, 1,971 మంది విద్యార్థులు లబ్ధి పొందుతారని చెప్పారు. విద్యార్థులకు ఈ పథకం ఎంతో ఉపయుక్తమన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఎస్సీ సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో మరమ్మతుల కొరకు రూ.మూడు కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. మూడు నెలలలో పనులు పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. ఎస్టీ, బీసీ వసతి గృహాలలో మరమ్మతుల కొరకు మినరల్ ఫండ్ నుంచి నిధులు వెచ్చిస్తామన్నారు. ప్రభుత్వం కల్పించే అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కష్టపడి చదివి మీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రేపల్లె ఆర్డిఓ రామలక్ష్మి, సమగ్ర శిక్ష అభియాన్ ఏపీసి నాగిరెడ్డి, డిప్యూటీ డిఇఓ వెంకటేశ్వర్లు, కళాశాల ప్రధానాచార్యులు కృష్ణకుమారి, కె సాంబశివరావు, సుబ్బారావు, కాశీవిశ్వనాథ్, ఎన్ ప్రసన్నాంజనేయులు, బిజెపి, జనసేన నాయకులు మాణిక్యరావు, భాస్కరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకంతో విద్యా ప్రమాణాలు మెరుగు : సంయుక్త కలెక్టర్ డా. అభిషేక్



సూర్య ప్రతినిధి - పాడేరు

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో సంస్కరణలకు శ్రీకారం చుట్టిందని, అందులో భాగంగా జూనియర్ కళాశాలలలో డే స్కాలర్ల కోసం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్నిప్రవేశపెట్టడం జరిగిందని సంయుక్త కలెక్టర్ డా. అభిషేక్ గౌడ స్పష్టం చేసారు. మధ్యాహ్న భోజన పథకం ప్రవేశ పెట్టడంతో విద్యా ప్రమాణాలు మెరుగు పడతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ రోజు నుండి ప్రవేశ పెట్టిన ఇంటర్మీడియట్ విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకాన్ని చింతపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం జేసి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం పథకం అమలుతో విద్యార్థులు మధ్యాహ్నం సమయం వృధా చేసుకునే అవకాశం లేకుండా ఆ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకుని వాటిని సాశించడానికి కృషి చేయాలని కోరారు. అదేవిధంగా భోజన సమయం అదనంగా మిగులుతున్నందున విద్యా ప్రమాణాలు కూడా మరింత మెరుగుపడి నాణ్యమైన విద్యను పొందే అవకాశం ఉందన్నారు. అంతే కాకుండా డ్రాపవుట్ల సంఖ్య తగ్గుతుందని అభిప్రాయం వ్యక్త పరిచారు. పథకం అమలుకు చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఉన్నత విద్యాశాఖాధికారులకు జేసి ధన్యవాదాలు తెలియజేసారు. ఈ సందర్భంగా జేసి విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం వడ్డించి విద్యార్థులతో కలిసి భోజనం చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం సద్వినియోగం చేసుకోండి

- విద్యారంగంలో సంస్కరణలకు శ్రీకారం
- విద్యా ప్రమాణాలు మెరుగు పడతాయి
- జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్



సూర్య ప్రతినిధి - పాడేరు

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో సంస్కరణలకు శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. మధ్యాహ్నం భోజన పథకంతో ఇంటర్ కళాశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని అన్నారు. విధ్యార్థులు లక్ష్యాలు నిర్దేశించుకుని ఉన్నతంగా చదువుకోవాలని చెప్పారు. డే స్కాలర్ల కోస ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన పథకాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 20 జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్నం భోజన పథకాన్ని అమలు చేయడం జరుగుతోందన్నారు. 2900 మంది ఇంటర్ విద్యార్థులకు ప్రయోజనం కలుగుతోందన్నారు. కశాశాలలో ఖాళీలను భర్తీ వేయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ విద్యా ప్రమాణాలు మెరుగు పరచడానికి కృషి చేస్తున్నారని అన్నారు. తమిళనాడు, కర్ణాటక, తెలంగాణా, కేరళ రాష్ట్రాలతో పోలిస్తే బాలికల విద్యలో వెనుక బడి ఉన్నామన్నారు. తలిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారని, ఉన్నతంగా చదువుకోవాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఇంటర్మీడియట్ దిశా నిర్దేశం చేస్తుందన్నారు. రాష్ట్రంలో విద్యార్దులకు హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను ప్రభుత్వం అందిస్తుందన్నారు. మధ్యాహ్నం భోజన సదుపాయం లేక డ్రాపౌట్లు పెరుగుతున్నాయని అన్నారు. డ్రాపౌట్లు నివారణకు, విద్యార్థులు ఉన్నత చదువులకు మధ్యాహ్నం పథకం దోహద పడుతుందన్నారు. ఇంటర్ విద్యార్థులకు మంచి పోషక ఆహారం లభిస్తుందన్నారు. మధ్యాహ్నం భోజనం చేసి చదువుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. పథకం అమలు చేస్తున్న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేసారు. విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం వడ్డించి విద్యార్థులతో కలిసి భోజనం చేసారు. విద్యార్థులు మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలన్నారు. సమాజంలో ప్రతీ విద్యార్థి ఆదర్శంగా ఉండాలని అన్నారు. విద్యార్థులకు మధ్యాహ్నం భోజనాలు వడ్డించి, విద్యార్థులతో కలిసి భోజనం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి పి. బ్రహ్మాజీరావు, జన సేన నేత సంపూరి గంగులియ్య, ఎంపిపి సోనారి రత్న కుమారి, జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. శ్రీనివాసరావు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థ బలోపేతమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- ఇంటర్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం
- శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ



సూర్య ప్రతినిధి - బాపట్ల

విద్యా వ్యవస్థ బలోపేతమే కూటమి ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు సాగుతోందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. శనివారం బాపట్ల నియోజకవర్గం పిట్టలవానిపాలెం లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికి శాసనసభ్యులు ముఖ్య అతిధిగా హాజరైయారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించారు. శాసనసభ్యులు మాట్లాడుతూ జూనియర్ కళాశాలల్లో కూడా విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. ప్రభుత్వ విద్యాలయాల్లో పలు సంస్కరణల అమలుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తున్నదని వివరించారు. ముఖ్యంగా పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నది. మధ్యాహ్నం భోజనాన్ని ఉదయాన్నే వెంట తెచ్చుకుంటుంటారని, వీరి ఇబ్బందులను గమ నించిన గతంలో టీడీపీ ప్రభుత్వం 2014 నుంచి 2019 వరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసిందని చెప్పారు. తరువాత అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వం కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని నిలిపి వేసిందని చెప్పారు. యువగళం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా పాద యాత్ర చేసిన టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేశ్ తాము అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కూడా మధ్యాహ్న భోజనపథకాన్ని అమలు చేస్తామని ప్రకటించారని చెప్పారు. ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించడం, నారా లోకేశ్ విద్యా శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలుకు చర్యలు చేపట్టారని వివరించారు. 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం' పేరుతో ఇంటర్ విద్యా ర్థులకు నాణ్యమైన మధ్యాహ్నం భోజనం అందిస్తామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మండల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కూటమి నాయకులు, కార్యకర్తలు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సృజనాత్మకతను వెలికి తీయడానికే వైజ్ఞానిక ప్రదర్శనలు : కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్



సూర్య ప్రతినిధి - పాడేరు

విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికే విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ అన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను అరకు పార్లమెంటు సభ్యురాలు గుమ్మా తనూజా రాణితో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ మూడు నెలలకు ఒక సారి పాఠశాలలో నిర్వహించాలని సూచించారు. విద్యార్థులు పర్యావరణం, గ్లోబల్ వార్మింగ్, వరద హెచ్చరికలు, నీటి సుద్దీకరణ, వర్షాల నిర్వహణపై ప్రదర్శనలు ఏర్పాటు చేసారని అన్నారు. అటల్ టింకరింగ్ ల్యాబ్లో ఏర్పాటు చేసిన ప్రదర్శన అద్భుతంగా ఉందన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలలో చదివిన అంశాలను ప్రదర్శించారని విద్యార్థులను అభినందించారు. అరకు పార్లమెంటు సభ్యురాలు గుమ్మ తనూజా రాణి మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో మరిన్ని ప్రదర్శనలు ఏర్పాటు చేసి విద్యార్థులను ప్రోత్సహించాలని చెప్పారు. గిరిజన విద్యార్థులు అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. క్రీడారంగంలో ఆసక్తి విద్యార్థులను జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థుల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ముందుగా అబ్దుల్ కలాం, సర్ సివిరామన్ సర్ అలెగ్జాండర్ ఫ్లెమింగ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకు ముందు విద్యార్థులు ఏర్పాటు చేసిన విజ్ఞాన ప్రదర్శనలు తిలకించి విద్యార్థులను ప్రదర్శించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు.

**విద్యార్థులకు బహుమతులు**

గత నెల 30 వ తేదీన విజయవాడ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రశంశాపత్రాలు అందజేసారు. అరడకోట ఆశ్రమ పాఠశాల 9వ తరగతి విద్యార్థి ఎం.శరత్‌కుమార్ పోస్టర్ ప్రజెంటేషన్ విభాగంలో కన్సోలేషన్ బహుమతి గెలుచుకున్నారు. క్విజ్ టీం1లో పి. ఈశ్వరమ్మ, కె. సింహాచలం, (అరడకోట) ఎస్. సుమాంజలి (కెజిబివి,హుకుంపేట), క్విజ్ టీం-2లో ఎస్. పర్జీని (ఉప్ప) జి. చాందిని (చింతపల్లి) పిహర్షిని (గుత్తులపుట్టు) బహుమతులు గెలుచుకున్నారు. పోస్టర్ 1 విభాగంలో కె. విజయేంద్ర ( అరడకోట) ఎం. అభిల ప్రియ, (హుకుంపేట) పోస్టర్ 2 లో కె.బాగ్యలక్ష్మి (హుకుంపేట) పి. అజిత్ కుమార్ (అరడకోట) రీల్స్ విభాగంలో పి. సందీప్, (అరడకోట) జి.రామా వెంకట విద్యాసాగర్‌బాబు (జి.మాడుగుల) విద్యార్థులకు బహుమతులు, ప్రశంశాపత్రాలను అతిధుల చేతుల మీదగా అందజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి పి. బ్రహ్మాజీ రావు, ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, శేషగిరి, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Printed and Published owned by Meegada Veerasatya Printed at Surya Publications D.No-60-3-28,Vaishnavi Elite, Road No.5 Bus route, Sunnapu Battila centre, Moghalarajapuram, Vijayawada-520010, AndhraPradesh. and Published from D.No-60-3-28, Road No.5 Bus route, Sunnapu Battila centre, Moghalarajapuram, Vijayawada-520010, RNI Regd No. APTEL/2008/22796, Editor:Meegada Veerasatya, Executive Editor : Kanneganti Sajjanarao, Email Id:Suryatelugudaily7@gmail.com,Ph:9948036048,Vijayawada.



## ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సీతారామపురం మండల నాయకులు

సూర్య ప్రతినిధి ఉదయగిరి

ఉదయగిరి నియోజకవర్గం సీతారామపురం మండల నాయకులు వింజమూరు లోని తెలుగు దేశం పార్టీ కార్యాలయం నందు సీతారామపురం మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాసన సభ్యులు కాకర్ల సురేష్ కి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్ప గుచ్చం , స్వీట్స్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలువురు నాయకులను మండలంలోని అభివృద్ధి పనుల గురించి మరియు పల్లె పండుగ సందర్భంగా ప్రారంభించిన సిసి రోడ్లు నిర్మాణాల గురించినా పురోగతిని అడిగి తెలుసుకున్నారు. మరియు మండలంలోని వివిధ సమస్యల గురించి నాయకులకు పలు సలహాలు సూచించారు. మరీ ముఖ్యంగా మండల యువ నాయకులు ఎడమ ప్రవీణ్ కుమార్ బాలాయపల్లి పంచాయతీలోని కొన్ని ప్రజా సమస్యలను ఎమ్మెల్యే కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కప్పా ప్రభాకర్ రాజు, యువ నాయకులు ఎడమ ప్రవీణ్ కుమార్, సీతారామపురం సర్పంచ్ భాగ్యమ్మ, వెంకటేశ్వర్లు,రఘు రామయ్య,శ్రీను,ముత్తం శెట్టి శ్రీను మరియు తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆంథోనీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విజయ భేరి....



సూర్యప్రతినిధి–గన్నవరం

విజయవాడ పద్మావతి ఘాట్ స్టేట్ బీచ్ గ్రాఫింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో ఉంగుటూరు మండలం ఆత్కూరు సెయింట్ ఆంథోనీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు ఘన విజయం సాధించారు. మొత్తం ఇరవైఎనిమిది మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో ముగురుకి గోల్డ్ మెడల్, తొమిదిగురుకి సిల్వర్ మెడల్, పదహారు మందికి బ్రోన్జ్ మెడల్ సాధించి స్టేట్ లో ఫస్ట్ ఛాంపియన్షిప్ ట్రోఫీ ని గెలుచుకున్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడు పి. శ్రీనివాసరావుకి కృష్ణాజిల్లా ఉత్తమ కోచ్ గా అవార్డు లభించింది. అవార్డులు సాధించిన విద్యార్థులను పి.టి శ్రీనివాసరావును స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ కుసుమ్, స్కూల్ మేనేజర్ సిస్టర్ జ్యోతి అభినందించారు.

## సాయి కళ్యాణి నివాసానికి విచ్చేసిన సింగర్ సునీత..

### సునీతకు శ్రీఅభయాంజనేయ స్వామి జ్ఞపికను బహుకరించిన సాయి కళ్యాణి కుటుంబ సభ్యులు



సూర్యప్రతినిధి –గన్నవరం

బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్ లోని తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కళ్యాణి నివాసానికి మర్యాద పూర్వకంగా విచ్చేసిన ప్రముఖ సినీ గాయిని సునీతకు శనివారం కుటుంబ సమేతంగా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సునీతను శాలువతో సత్కరించి శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి వారి జ్ఞపికను, కండువను సాయి కళ్యాణి బహుకరించారు. సునీతకు స్వాగతం పలిసిన వారిలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శరణాల మాలతీ రాణి, తెలుగునాడు అంగన్వాడీ–డ్వాక్రా సాధికార సంస్థ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బొప్పన నీరజ, తెలుగు రైతు రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ పెందుర్తి శ్రీకాంత్, సుధీర్, సుజాత, వంశి తదితరులు ఉన్నారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్నపథకాన్ని ప్రారంభించిన పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు




సూర్యప్రతినిధి– జీలుగుమిల్లి

రాష్ట్రంలో చంద్రబాబు పవన్ కళ్యాణ్ లు డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనపథకాన్ని ప్రారంభించిన ప్రక్రియ లో భాగంగా జూనియర్ కళాశాలలో డోక్కసీతమ్మ మధ్యాన భోజనపథకాన్ని ఎమ్ ఎల్ ఏ చిర్రి బాలరాజు ప్రారంభించ్చారు. ఈ కార్యక్రమం ఆ యన మాట్లాడుతూ డొక్కా సీతమ్మ సేవాలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో కాలేజీ సిబ్బంది. బి జెపి జిల్లా అధ్యక్షులు చాత్రాతి ప్రసాద్. గద్దె సుబ్రహ్మణ్యం, సర్పంచ్ చిర్రి జగదాంబ తదితరకూటమి నాయకులు పాల్గొన్నారు.

## వంగవీటి మోహన రంగా మెమోరియల్ ట్రస్ట్ క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించిన ప్రభుత్వ విప్ సౌమ్య



సూర్య ప్రతినిధి నందిగామ:

నందిగామ పట్టణం అనాసాగరం బైపాస్ వద్ద కూటమి నేతలతో కలిసి ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య వంగవీటి మోహన రంగా మెమోరియల్ ట్రస్ట్ క్రికెట్ టోర్నమెంటునుప్రారంభించారు తెలుగు పండుగలలో పెద్ద పండుగ అయిన సంక్రాంతి వాతావరణం నందిగామ నియోజకవర్గంలో ఇప్పుడే మొదలైపోయింది. ఎక్కడికక్కడ యువత క్రికెట్ టోర్నమెంట్ లతో మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్నిపొందుతున్నారు సుదూర ప్రాంతాల నుంచి క్రికెట్ టోర్నమెంటును ఆడటానికి విచ్చేసిన జట్లను మరియు యువకుల ఉత్సాహం చూస్తుంటే చాలా సంతోషదాయకంగాఉందిగెలుపు ఓటములు పక్కనపెట్టి ప్రతి ఒక్కరూ స్నేహభావంతో మెలుగుతూ మంచి ఆహ్లాదకరమైనవాతావరణంలోఆటలపోటీలనుదిగ్విజయవంతంగా పూర్తిచేసుకోవాలని తంగిరాలసౌమ్యక్రీడాకారులకు సూచన చేశారు

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



సూర్య ప్రతినిధి నందిగామ

గండేపల్లి గ్రామ ఎంపీటీసీ పిల్లి భాగ్యలక్ష్మి మామయ్య జయరాజు భౌతిక కాయానికి నివాళులు అర్పించిన నందిగామ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతినితెలియజేసారు.

## అడ్డుగా ఉన్న ముళ్ల చెట్లను తొలిగించిన నెమళ్ళదిన్నె యువత



సూర్య ప్రతినిధి ఉదయగిరి

సీతారామపురం మండలం పరిధిలోని గంధంవారిపల్లి , నెమళ్లదిన్నె మీదుగా పొలంగారిపల్లి వెట్కపు వెళ్లే రోడ్డు మార్గంలో విచక్షణ రహితముగా కంప చెట్లు, పిచ్చి చెట్లు, రోడ్డుని కప్పివేసాయి. ఈ సమస్య వల్ల వాహనదారులకి తీరని ఇబ్బంది నెలకొన్నది, గతంలో బైక్, ఆటో ఢీ కొని కొంత మందికి తీవ్ర గాయాలు పాలయ్యారు. అధికారులకి పలుమార్లు చెప్పిన ప్రయోజనం లేకుండా పోయిందని అధికారులు తమకు పట్టి పట్టనట్టుగా వివరిస్తున్న తీరును చూసి వాహన దారులు అసంతృప్తిని వ్యక్తం చేశారు. అలాగే పొలంగారిపల్లి నుంచి కొంచెం దూరం వరకూ మాత్రమే చెట్లని తొలగించారాని మిగతావి అలానే వదిలేసారని వాహనదారులు, యువత, ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ పరిస్థితులను గమనించిన కొందరు నెమళ్ళదిన్నె యువకులు ఇవాళ కొంత మంది యువత కొంచెం సమయం కేటాయించి ఎంతో కష్టపడి చెట్లని తొలిగించారు. ఎవ్వరికి చెప్పిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కొందరు గ్రామస్తులు కోరుకుంటున్నారు. నెమళ్లదిన్నే యువకులు ఇలాంటి మంచి నిర్ణయం తీసుకున్నందుకు గ్రామస్తులు యువతను అభినందించారు. ఈనాటి నాటి కాలంలో యువకులు ఇంతగా గ్రామం కోసం గ్రామ ప్రజల కోసం శ్రమించి పనిచేయడం అనేది హర్షించదగిన విషయమని కొందరు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు ఈ యువకులు ఈ ఒక్క విషయమే కాకుండా కరోనా టైం లో గాని ఇంకా అనేక సందర్భాలలో అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేసేవారని గ్రామస్తులు తెలియజేశారు.

## జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన పల్లాల కొండారెడ్డికి ఘన సన్మానం..



సూర్య ప్రతినిధి ఉదయగిరి

వింజమూరు మండల మాజీ కన్వీనర్, వైసిపి ఎంపీటీసీ సభ్యులు పల్లాల కొండారెడ్డిని వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వింజమూరు వైసీపీ నాయకులు, మాజీ సొసైటీ అధ్యక్షులు మద్దూరు చిన్ని కృష్ణారెడ్డి సీనియర్ నాయకులు గోపిరెడ్డి రమణారెడ్డి కొంకల వెంకటేశ్వర రెడ్డి పల్లాల ప్రసాద్ రెడ్డి చీమల హాజరత్ రెడ్డి తదితరులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పల్లాల కొండారెడ్డి మాట్లాడుతూ వైసిపి రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా పార్టీ అధ్యక్షులు పర్వతనేని చంద్రశేఖర్ రెడ్డి జిల్లాలో వైఎస్ఆర్సిపి పార్టీకి విస్తృతంగా సేవలందించిన వారిని గుర్తించి వారికి పదవులు కట్టబెట్టడం జరిగింది. అందులో భాగంగా నాకు ఈ పదవి వరించిందని తెలిపారు. పదవి వరించడానికి కృషిచేసిన మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ కి ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి కి యువ నాయకుడు మేకపాటి అభినయ రెడ్డికి జిల్లా పార్టీ అధ్యక్షులు పర్వతనేని చంద్రశేఖర్ రెడ్డి కి మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. నాపై నమ్మకంతో ఈ గురుతర బాధ్యతను అప్పగించారని, ఆ బాధ్యతను వమ్ము చేయక పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా మాజీ సొసైటీ అధ్యక్షులు చిన్ని కృష్ణారెడ్డి మాట్లాడుతూ వైసిపి పార్టీ కోసం విస్తృత సేవలు అందించి, పార్టీ బలోపేతానికి కృషి చేశారన్నారు. ఆయన సేవలను గుర్తించి ఉపాధ్యక్షుడు ఇవ్వడం గర్వకారణంగా ఉందన్నారు. అదేవిధంగా పార్టీకి విధేయుడుగా ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్న గణపం రమేష్ రెడ్డికి ప్రధాన కార్యదర్శిగా పదవి ఇవ్వడం అభినందనీయం అన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి పార్టీ విజయమే లక్ష్యంగా కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి పార్టీ అభిమానులు తదితరులు ఉన్నారు.

## జూనియర్ ఇంటర్మీడియట్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన ఏపీ విప్, ఎమ్మెల్యే సౌమ్య



సూర్య ప్రతినిధి నందిగామ

డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం రాష్ట్రంలోని అన్ని జూనియర్ కాలేజీల్లో ఈ రోజు నుంచి ప్రారంభం 475 కాలేజీల్లో 1.48 లక్షల విద్యార్థులకు అమలు ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల జూనియర్ ఇంటర్మీడియట్ కళాశాలలో పథకాన్ని ప్రారంభించిన ఏపీ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం రాష్ట్రంలోని అన్ని జూనియర్ కాలేజీల్లో శనివారం నుంచి ప్రారంభమైంది. ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం కంచికచర్ల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు ఈ క్రమంలో మాట్లాడుతూ, ప్రభుత్వ కళాశాలల్లో చదువే విద్యార్థుల భవిష్యత్తు చాలా ముఖ్యంఅన్నారురాష్ట్రవ్యాప్తంగా ఉన్న 475 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివే 1.48 లక్షలమంది ఈ పథకం వల్ల నేరుగా లబ్ధి పొందనున్నారన్నారు ఈ పథకంలో భాగంగా 398 కాలేజీలను సమీపంలోని పాఠశాలలకు అనుసంధానం చేశారని తెలిపారు. ఆ పాఠశాలల్లో భోజనం తయారుచేసి కాలేజీలకు పంపుతారు. మిగిలిన 77 కాలేజీలను సెంట్రలైజ్డ్ కిచెన్‌లకుఅనుసంధానించారన్నారు ఇందుకోసం ప్రభుత్వం ప్రస్తుత విద్యా సంవత్సరంలో మిగిలిన కాలానికి రూ.27.39కోట్లు ఖర్చు చేయనుందన్నారు గత టీడీపీ ప్రభుత్వంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకం అమల్లో ఉందని, వైసీపీ ప్రభుత్వం దానిని రద్దుచేయడంతో ఆ నిర్ణయం పేద విద్యార్థులపై ప్రభావం చూపిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రి లోకేష చొరవతో మధ్యాహ్న భోజన పథకం లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి, ఇంటర్ విద్యలో సంస్కరణలు ప్రారంభించారన్నారు విద్యార్థుల సంఖ్యను పెంచడం లక్ష్యంగా విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేసిందన్నారు. దీంతో ఈ పథకాన్ని తిరిగి అమల్లోకి తీసుకొచ్చిందన్నారు. అలాగే వచ్చే ఏడాది నుంచి ఇంటర్ విద్యార్థులకు స్టూడెంట్ కిట్లు అందించాలని నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.

## కోట్లల్లో నష్టపోతున్న కంచికచర్ల మండల పరిషత్ ఆదాయం : బర్రె.ఉదయ్ కిరణ్




సూర్య ప్రతినిధి నందిగామ

అవినీతి అనకొండ నోట్లో కంచిచర్ల మండల పరిషత్ షాపింగ్ కాంప్లెక్స్ తక్షణమే షాపులకు టెండర్లు నిర్వహించి మండల ఆదాయాన్ని కాపాడాలన్న ఎమ్‌పిటిసి బర్రె. ఉదయ్ కిరణ్ ఈరోజు కంచికచర్ల మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశపు అజెండాలో చేర్చిన కెవిఆర్ షాపింగ్ కాంప్లెక్స్ అవకతవకల అంశం మీద వాడి వేడి చర్చిలో జరిగినవి తొలుత కంచికచర్ల స్థానిక ఎమ్‌పిటిసి బర్రె ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ ఈ అంశం మీద జరిగిన చర్చ కంచికచర్ల మండల పరిషత్ చరిత్రలోనే నిలిచిపోయే చాలా అరుదైన సంఘటనని, ప్రజల ఆదాయాన్ని కాపాడడం కోసం మండల అధికారులు, బోర్డు తీసుకున్న చొరవ భవిష్యత్తరాలుతప్పకుండా గుర్తుచేసుకుంటాయని తెలిపారు 1992వ సంవత్సరంలో ఏర్పాటుచేసిన కెవిఆర్ షాపింగ్ కాంప్లెక్స్ లోని 20 షాపులు నాటి నుండి నేటి వరకు ఎటువంటి రీటెండర్లు నిర్వహించకుండా మొదటి తీసుకున్న వారేనిర్వహిస్తూ కొంతమంది షాపులను బయట వారికి అమ్ముకొని మండల పరిషత్ వారికి నెలకు ఒక్కొక్క షాపుకి కేవలం 1700 రూపాయలు మాత్రమే అద్దెచెల్లిస్తున్నారు అని తెలిపారు దీని ద్వారా సగటున ఈ షాపులు అద్దెలు సంవత్సరమునకు కేవలం నాలుగు లక్షల ఆదాయం మాత్రమే వస్తుందని తెలిపారు కానీ ఈ షాపుల ద్వారా వర్తకులు కోట్ల వ్యాపారాలను వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తూ మండలానికి చాలా తక్కువ మొత్తం చెల్లిస్తున్నారు అవే షాపులను రీ టెండర్లు నిర్వహించి సుమారు అద్దెలను ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నెలకు 10 నుండి 20,000 చొప్పున తీసుకున్నట్లయితే మండలానికి సంవత్సరానికి కోట్లల్లో ఆదాయం వస్తుందని తెలిపారు ఇప్పటివరకు ఎవరు కూడా ఈ అంశం మీద దృష్టి సారించలేదని కనీసం ఇప్పుడైనా అధికారులు రాజకీయ నాయకులు చొరవ తీసుకొని మండల ఆదాయాన్ని కాపాడి గ్రామాల ప్రజల మౌలిక బస్సులను మెరుగుపరచాలని కోరారు నిజనిర్ధారణ కమిటీ వేస్తాము మండలాన్ని కాపాడుతాము ఎంపీటీసీ ఉదయ్ కిరణ్ లేవనెత్తిన ప్రజా సమస్య మీద ప్రజా సమస్య మీద స్పందించిన మండల మండల ఎమ్‌పిటిసి, వైస ఎమ్‌పిటిసి మాట్లాడుతూ సదరు అంశం మీద షాపింగ్ కాంప్లెక్స్ లో జరుగుతున్న అవత అవకల మీద సమగ్ర విచారణ జరుపుటకు నిజనిర్ధారణ కమిటీ వేసి మండల ఆదాయాన్ని కాపాడుతామని హామీ ఇవ్వడం జరిగింది ఒకవేళ ఇదే జరిగితే 2021– 2025 లో ఏర్పడినటువంటి ప్రస్తుత బోర్డు భవిష్యత్ తరాలకు గొప్ప ఆదర్శంగా నిలుస్తుందని మరియు ఎప్పటికైనా ఈ అవినీతి అనకొండ లకు ఈ అరాచకాలకు చెక్పడుతుందని మండల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు

## చంగల్ రాజు భౌతికకాయానికి నివాళులర్పించిన యల్లటూరు శ్రీనివాస రాజు



సూర్య ప్రతినిధి – నందలూరు

నందలూరు మండలం పాటూరు గ్రామానికి చెందిన బొప్పరాజు చంగల్ రాజు మరణవార్త తెలిసిన రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాస రాజు చంగల్ రాజు మరణించడం భాదాకరమని వారికి ఘన నివాళులు అర్పించారు. చంగల్ రాజ్ భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయనతో పాటు మాజీ జడ్పిటిసి సభ్యులు యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, విశ్రాంత ఆర్టిసి ఉద్యోగి ముమ్మిడి రాజు శివశంకర్ రాజు, గంప గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కు శుభాకాంక్షలు తెలిపిన సీతారామపురం వెలుగు సిబ్బంది




సూర్య ప్రతినిధి ఉదయగిరి

సీతారామపురం మండలం వెలుగు సిబ్బంది ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కు వింజమూరు లోని ఎమ్మెల్యే కార్యాలయం నందు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి, పుష్ప గుచ్చం, స్వీట్స్ అందించారు. అలాగే సీతారాంపురం మండలంలోని పొదుపు సంఘాల్లో ఉన్న సమస్యలను, పరిస్థితులను ఎమ్మెల్యేకి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్త్రీలు సమాజంలో సగౌరవంగా, ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఈ పొదుపు సంఘాలు అనేవి దోహదం పడతాయని కొనియాడారు. పొదుపు సంఘాల్లో ఉన్న ప్రతి అక్క చెల్లెమ్మలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం వై నా రూతు, సీసీలు చెన్నకేశవులు, శ్రీనివాసులు, మరియమ్మ, కృష్టయ్య,వివోఏలు పాల్గొన్నారు.

## అభాగ్యుల పాలిట ఆరాధ్య దైవంగా ముఖ్యమంత్రి చంద్రబాబు...

### -పలువురికి ఎల్ఓసిలు పంపిణీ...




సూర్యప్రతినిధి–గన్నవరం

అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న బాధితులకు గన్నవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ ఎల్ఓసి లు అందచేశారు. పలు గ్రామాలకు చెందిన మర్రిబంధం జంపాన హరికృష్ణకు రూ.2 లక్షలు, ఆత్కూరుకు చెందిన వీరమాచినేని శ్రీహరికి రూ.90 వేలు, బాపులపాడు మండలం మల్లవల్లికి చెందిన వేముల గంగయ్యకు రూ.3 లక్షల 50 వేలు, సూరంపల్లి కు చెందిన కలపాల వేణుబాబుకు రెండు లక్షల రూపాయలు మొత్తం కలిపి రూ.8 లక్షల 40 వేలు విలువ కల ఎల్ఓసి లను శనివారం విజయవాడలోని తన కార్యాలయంలో పంపిణి చేశారు. ఈ సందర్భంగా బాధితులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్బంగా యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ పేదలు అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక పరిస్థితుల కారణంగా ఇబ్బందులు పడకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎంఆర్ఎఫ్ చెక్కులతో పాటు ఎల్ఓసి లు ఇస్తూ అభాగ్యుల పాలిట ఆరాధ్య దైవంగా నిలుస్తున్నారని అన్నారు.

## ప్లెక్సీ ల ఏర్పాటు కు పరిమితి విధించాలి

### వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు



సూర్య ప్రతినిధి నందిగామ:

నందిగామ పట్టణ మున్సిపల్ కమీషనర్ కి అర్జీ సమర్పించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందిగామ పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటుచేసిన అనుమతి లేదని తొలగించారు కొందరు అధికార పార్టీ వారు ఏర్పాటు చేసినవి ప్లెక్సీ లు మాత్రమే ఉంచి మిగిలిన పార్టీల వారివి తొలగించడం అక్షేపించారు ప్లెక్సీలు ఏర్పాటు చేసుకోవడానికి పరిమితి విజయించాలని, ప్లెక్సీ లు ఏర్పాటు అనుమతికి అన్ని పార్టీలకు సంఘాలకు ఒకే విధానం ఉండాలని కమిషనర్ ను కోరారు ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్ లు, ఓర్సు లక్ష్మి,ఓర్సు జ్వాలా, పాకాలపాటి కిరణ్,మన్నెం దాసు, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, యాకుబ్ అలీ, మంద మరియమ్మ, జాఫర్, బండారు వెంకట్రావు, శేషు,బెజవాడ రాజశేఖర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## సుదర్శన్ రెడ్డిని కలిసిన ఎంపీపీ

సూర్యప్రతినిధి – వీరబల్లి

గాలివీడు కి చెందిన మాజీ జెడ్పిటిసి, ప్రముఖ న్యాయవాది ఇటీవల ఎంపీడీవో తో ఘర్షణ పడ్డాడంటూ కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచారు. ఆయన తిరిగి బెయిల్ పై ఇంటికి రావడంతో శుక్రవారం వీరబల్లి మండల ఎంపీపీ వైఎస్ఆర్సిపి నాయకులు, రాష్ట్ర ఎంపీపీల సంఘం ఉపాధ్యక్షులు గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి తో మాట్లాడుతూ అక్రమ కేసులు బనాయించి కుట్రపూరితముగా కేసు నమోదు చేసి జైల్లో బంధించిన వారికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. అందరము తమ వెంట ఉంటామన్నారు, పార్టీ మొత్తం మన వెంట ఉంటుందని అధైర్యపడవద్దని ఏమి జరిగినా ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# తాడిపత్రిలో హైడ్రామా.. జనసేన నేత శ్రీకాంత్ రెడ్డి అరెస్ట్ - విడుదల

సూర్య ప్రతినిధి – తాడిపత్రి

అనంతపురం జిల్లా తాడిపత్రి లో హైడ్రామా నెలకొంది. తాడిపత్రి జనసేన ఇంచార్జి కదిరి శ్రీకాంత్ రెడ్డిని శనివారం ఉదయం పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే కొద్దిసేపటికే విడుదల చేశారు. దీంతో పోలీస్ స్టేషన్ నుంచి ఆయన ఇంటికి వెళ్లిపోయారు. తాడిపత్రిలో శుక్రవారం పోలీసులపై శ్రీకాంత్ రెడ్డి విమర్శలు చేశారు. పోలీసులు దొంగలతో చేతులు కలిపి వాటాలు పంచుకుంటున్నారని ఆరోపణలు చేశారు. దీంతో పోలీసులు శనివారం ఉదయం శ్రీకాంత్ రెడ్డి ఇంటికి వెళ్లారు. విమర్శలపై వివరణ ఇవ్వాలని అడిగారు. దీంతో ఆగ్రహించిన శ్రీకాంత్ రెడ్డి పోలీసులతో దురుసుగా ప్రవర్తించారు. ఈ మేరకు ఆయన్ను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. అయితే వెంటనే విడుదల చేశారు. దీంతో "అసలు శ్రీకాంత్ రెడ్డిని ఎందుకు అరెస్ట్ చేశారు?, ఎందుకు వదిలిపెట్టారు?., పోలీసులపై విమర్శలు చేసినందుకు కేసు నమోదు చేశారా.. లేదా?, అందుకే ఆయనను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారా..?. అసలు పోలీస్ స్టేషన్‌లో ఏం జరిగింది?, శ్రీకాంత్ చేసిన విమర్శలపై ఏం చెప్పారు..?. పోలీసులు ఎందుకు విడిచిపెట్టారు?." అనే ప్రశ్నలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. పోలీసులు క్లారిటీ ఇస్తే బాగుంటుందని అంటున్నారు.

## ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న కూటమి ప్రభుత్వం

### - వైసీపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి

సూర్య ప్రతినిధి – కడప అర్బన్




ప్రజల ఆరోగ్యంతో కూడిన ప్రభుత్వం చెలగాటం ఆడుతున్నదని వైసిపి జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి ఆరోపించారు. జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన 7 నెలల కూటమి ప్రభుత్వ పాలన పై విమర్శలను గుప్పించారు. ప్రజలకు నష్టాలు, కష్టాలు తప్ప మేలు చేసిందేమీ లేదన్నారు. కేవలం ఫించన్లు పెంచడం తప్ప మిగిలిన పథకాలను ప్రవేశ పెట్టలేదని ఎద్దేవా చేశారు. లక్ష కోట్లు అప్పు చేశారు తప్ప ప్రజలకు మంచి కార్యక్రమం ఒక్కటి చేపట్టలేదని తెలిపారు. ఇపుడు మరో పథకానికి మంగళం పడేందుకు సిద్ధం అయ్యారని, ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రైవేట్ పరం చేస్తున్నామని వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రకటించిండం జరిగిందన్నారు. ఇది ప్రజలతో ఆరోగ్యంతో చెలగాటం ఆడటమేనని, ఎంతో ప్రజలకు ఉపయోగ పడాలి అని ఆరోగ్య శ్రీ నీ ప్రవేశ పెట్టడం జరిగిందని పేర్కొన్నారు. మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి, మాజీ సిఎం జగన్ ప్రజల ఆరోగ్యం పై దృష్టి పెట్టారని, అయితే కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్య విషయాన్ని పక్కన పెట్టేసి నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. ఆరోగ్య శ్రీ ప్రైవేట్ పరం చేసి నారా లోకేష్ బినామీ కంపెనీలకు అప్పచెప్పే ప్రయత్నం చేస్తున్నట్లు ఆరోపించారు. భీమా కోసం అప్లై చేసుకుని అది వచ్చేసరికి అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వ్యక్తి ప్రాణం పోతుందని, తప్పకుండా రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఆరోగ్య శ్రీ తో 108 ను కూడా పక్కన పెట్టే ప్రయత్నంలో కూటమి ప్రభుత్వం ఉందన్నారు. ఈ సమావేశంలో పులి సునీల్ కుమార్, షఫీ, త్యాగరాజు, కిరణ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్నిప్రారంభించిన ఎమ్మెల్సీడీసీ గోవింద రెడ్డి

సూర్య ప్రతినిధి – పోరుమామిళ్ల



మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకాన్ని బద్వేల్ ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం విద్యార్థిని. విద్యార్థులకు మంచి కార్యక్రమని ఆయన అన్నారు. అనంతరం ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి స్వయంగా విద్యార్థి. విద్యార్థులకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణారెడ్డి. జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, మండల ఉపాధ్యక్షులు సి.భాష, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, పోరుమామిళ్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్, రంగసముద్రం ఎంపీటీసీ కల్వకూరి రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి చాపాటి నారాయణరెడ్డి, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు రాజీవ్ భాష.ఉప సర్పంచ్ రుద్రవరం ప్రసాద్, రవిచంద్ర రెడ్డి, ఎంపీటీసీ చంద్రాయుడు,షేక్ మస్తాన్, నారాయణరెడ్డి,గంగయ్య, కాలేజీ ప్రిన్సిపాల్, కాలేజీ సిబ్బంది,వివిధ శాఖ ఉన్నతాధికారులు, పలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ ఎరువుల వాడకంతో భూమిలో పోషకాలను పెంపొందిద్దాం

సూర్య ప్రతినిధి – సంబేపల్లి



పకృతి వ్యవసాయ విధానం ద్వారా రైతులు సేంద్రియ ఎరువుల వాడకంతో భూమిలో పోషకాలను పెరుగుతాయని పకృతి వ్యవసాయం డివిజన్ మోడల్ మేకింగ్ ట్రైనర్ సుబ్రహ్మణ్యం తెలిపారు శనివారం సంబేపల్లి మండలం పాపన్న గారి పల్లె రామకృష్ణ రైతు పొలంలో 400 కేజీల ఘన జీవామృతం తయారు చేశారు ఆయన మాట్లాడుతూ ఘనజీవామృతం రైతులు పంటలకు వాడడం వల్ల రైతులు కృత్రిమ ఎరువులు వాడాల్సిన అవసరం లేదని గాలిలోనే తేమనుగ్రహించి మొక్క వేరు వ్యవస్థ కి ఇస్తుందని తెలిపారు నేలను గుల్లపరచడంలో ప్రధాన భూమిక పోషిస్తుంది ఇందులో దేశి ఆవు పేడ.200 కేజీలు దేశి ఆవు మూత్రం. ఐదు లీటర్లు బెల్లము రెండు కేజీలు. ద్విదల పోప్పుల పిండి రెండు కేజీలు. పిడికెడు గట్టు మట్టి లేదా పుట్ట మట్టి వీటి అన్నిటి మిశ్రమాన్ని పిడకలుగా తయారు చేసుకుని ఏడు రోజులు నీడలో ఆరబెట్టిన తర్వాత పంట పొలాలకు వాడుకోవచ్చునీ తెలిపారు ప్రకృతి వ్యవసాయంలో ప్రతి ఒక రైతు తమ తమ పొలాల్లో ఏకపంటను కాకుండా బహుళ పంటలు పండించాలని అలాంటి పంటలలో ప్రకృతి వ్యవసాయ విధానలు పాటించడం వల్ల రైతుకు పెట్టుబడులు తగ్గి సమాంతర దిగుబడి వస్తుందన్నారు ప్రకృతిలో గాలి నీరు భూమి కలుస్తామవ్వకుండా ఉండడంవల్ల జీవ వైవిధ్యం జరుగుతుంది అని ప్రకృతి వ్యవసాయ విధానం వల్ల పండించిన పంటలు మంచి పోషకాలు కలిగిన ఉత్పత్తులను పొందడం వాటిని మానవాళి ఆహారంగా తీసుకోవడం వలన ఆరోగ్యకరంగా ఉండుటకు దోహదపడతాయన్నారు ప్రస్తుత సీజన్లో నేటి సదుపాయం ఉన్న రైతులు 20 సెంట్లు లో ఏటీఎం మోడల్ వేసుకోవాలని ఇందులో గడ్డ జాతి అయినటువంటి క్యారెట్. ముల్లంగి. బీట్రూట్ , ఆకుకూరలు కూరగాయలు మొక్కజొన్న కాకర బీర లాంటి ఉత్పత్తులని నిరంతరం పొందడం వల్ల ఆదాయం పొందే అవకాశం ఉన్నందున రైతులు ఏటీఎం మోడల్ ప్రతి ఒక్క రైతు ఈ విధానం పాటించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రైతులు. యూనిట్ ఇన్చార్జిలు ఐసిఆర్పిలు. ప్రకృతి వ్యవసాయ మండల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కంపు కొడుతున్న పూసలవాడ - స్పందించని మున్సిపల్ సిబ్బంది

### - ఫోటోలకు ఫోజులు తప్ప కనిపించని శుభ్రత

సూర్య ప్రతినిధి – బద్వేల్



బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని 15 వ వార్డు పూసలవాడ రాముల గుడి పక్కన మురికి కాలవలో చాలా రోజులుగా డ్రైనేజీ నీరు నిలువు ఉండడం వల్ల దోమలు ఎక్కువయి టైఫాయిడ్ మలేరియా వంటి సీజనల్ వ్యాధులు రావడం, పందులు ఎక్కువగా ఉండటం వలన చాలా సమస్యగా మారిపోయింది అలాగే చుట్టుపక్కల వాళ్లకు చాలా సమస్యగా ఉంది నీరు ఆ డ్రైనేజీ నీరు రోడ్డుపైకి రావడం వలన వచ్చే పోయేవారికి చాలా ఇబ్బంది కలుగుతూనే పూసలవాడ స్కూల్ కి వెళ్లే పిల్లలకు చాలా ఇబ్బందిగా మారుతుంది వాసన ఎక్కువ రావడం వలన స్కూల్ పిల్లలు ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యపై మున్సిపల్ అధికారులకు పలుమార్లు కంప్లీట్ చేసిన ఒక్కసారి కూడా స్పందన లేదు మెయిన్ రోడ్లు పలుకుబడి ఉన్న యొక్క కాలనీలు, వార్డులు శుభ్రం చేసి ఫోటోలకు ఫోజులిచ్చి గ్రూపులో పెడుతున్నారే కానీ మున్సిపాలిటీ పరిధిలోని మిగిలిన ఏమి పట్టించుకోవడం లేదు. మిగిలిన కాలనీ అంటే లేబర్ కాలిన అయినటువంటి పూసలవాడ సుందరయ్య కాలనీ రిక్షా కాలనీ పలు కాలనీలను పట్టించుకోని మున్సిపల్ అధికారులు అండ్ సిబ్బంది దీనిపైన వెంటనే స్పందించాలని ఇప్పటికైనా పైన పేర్కొన్నటువంటి కాలనీల పైన అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## అంగన్వాడి వర్కర్ లావణ్యను వేధించిన సూపర్వైజర్ చంద్రకాంతమ్మను సస్పెండ్ చేయాలి



సూర్య ప్రతినిధి – రాయచోటి

అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె ప్రాజెక్టు రామసముద్రం మండలం కొండూరులో అంగన్వాడి వర్కర్ లావణ్యను ఆ సెక్టార్ సూపర్వైజర్ చంద్రకాంతమ్మ వేధింపులు ఎక్కువగా వేధించడం వల్ల అంగన్వాడి వర్కర్ లావణ్య ఆత్మహత్యకు పాల్పడ్డారు పుంగనూరు లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు లావణ్య ఆత్మహత్యకు గురి చేసే విధంగా వేధింపులకు గురిచేసిన సూపర్వైజర్ ను వెంటనే సస్పెండ్ చేయాలి లేనిపక్షంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని రాయచోటి ప్రాజెక్టు ఆఫీస్ దగ్గర శనివారం సాయంత్రం ప్రాజెక్టులోని వర్కర్స్ తో కలిసి నిరసన తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పి బంగారు పాప ప్రాజెక్ట్ అధ్యక్షరాలు వి సిద్ధమ్మ అరుణ, సుమలత, సురేఖ,భూదేవి, అనితతదితరులు పాల్గొన్నారు

## వైసీపీ మైదుకూరు ప్రధాన కార్యదర్శిగా పీవీ రాఘవరెడ్డి

సూర్య ప్రతినిధి – ఖాజీపేట



మైదుకూరు నియోజకవర్గ వైసీపీ ప్రధాన కార్యదర్శి గా ఖాజీపేట మండలం సుంకేసుల గ్రామానికి చెందిన పీవీ రాఘవరెడ్డి నియమితులయ్యారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయం శనివారం నియామక ఉత్తర్వులు జారీ చేసింది. తనకు పదవి లభించడంపై పార్టీ అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి కి పీవీ రాఘవరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి పార్టీని బలోపేతం చేస్తానన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ని సీఎం చేయడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

## డబ్బుల కోసం తాత మర్డర్..!



సూర్య క్రైమ్ – కడప

డబ్బుల కోసం తాతను హత్య చేసిన ఘటన కడప జిల్లా లో జరిగింది. శెట్టివారిపల్లికి చెందిన వీరారెడ్డి కి మనవడు ఉన్నారు. అయితే మనవడు అప్పులు పాలయ్యారు. దీంతో అప్పులు తీర్చేందుకు తాత వీరారెడ్డిని మనవడు కొంతకాలంగా డబ్బులు అడుగుతున్నారు. ఇందుకు వీరారెడ్డి ఒప్పుకోవడంలేదు. గత నెల 6న వీరారెడ్డి, మనవడి మధ్య ఘర్షణ జరిగింది. మనవడు దాడి చేయడంతో వీరారెడ్డి మరణించారు. అయితే ఎవరికీ అనుమానం రాకుండా తాత వీరారెడ్డి మృతిని మనవడు సాధారణ మరణంగా చిత్రీకరించారు. కుటుంబ సభ్యులు సైతం నమ్మి అంత్యక్రియలు నిర్వహించారు. అయితే తాత వీరారెడ్డిని చంపిన దృశ్యాలు స్థానిక సీసీ ఫుటేజ్‌లో రికార్డు అయ్యారు. వీటి ఆధారంగా తాత వీరారెడ్డిని మనవడు చంపినట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. కొడుకు రమేశ్ ఫిర్యాదు మేరకు అనుమానితులు ప్రతాప్ రెడ్డి, నరసింహారెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. శ్మశానంలో పూడ్చిపెట్టిన వీరారెడ్డి మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిర్వహించారు. వైద్యుల నివేదిక అనంతరం వీరారెడ్డి హత్య కేసు నిందితులను పోలీసులు అరెస్ట్ చేస్తామన్నారు.

## ఎమ్మెల్యే ను కలిసిన టీడీపీ నాయకులు

సూర్య ప్రతినిధి – బి కోడూరు

కడప నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి రెడ్డి, కడప జిల్లా టిడిపి అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి దంపతులను బి.కోడూరు మండలం మేకవారిపల్లె పంచాయితీ చెందిన మండల టిడిపి యువ నాయకులు పెద్దిరెడ్డి విజయ నరసింహారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యే దంపతులను శాలువాతో సత్కరించారు.



## భక్తి శ్రద్ధలతో శ్రీనివాసుని కళ్యాణం - పులకరించిన భక్తులు

సూర్య ప్రతినిధి – సుండుపల్లె



వేద పండితుల మంత్రోచ్చారణలు... కళ్యాణ సంప్రదాయ మంగళ వాయిద్య గానం..భక్తుల గోవింద నామ స్మరణల మధ్య శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుని కళ్యాణం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. 6 న16వ తిరుమల మహా పాదయాత్ర ప్రారంభం కానుండడంతో శనివారం వెంకటేశ్వరస్వామి అమ్మవార్ల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. సుండుపల్లె లోని అగ్రహారం కు చెందిన వెంకటేశ్ కుటుంబ సభ్యులు కల్యాణోత్సవాన్ని జరిపించారు.శివాలయం ప్రాంగణంలోని చలువ పెండ్లిపందిళ్ళలో ఏర్పాటు చేసిన కళ్యాణ వేదికపై ప్రత్యేకంగా అలంకరించిన వెంకటేశ్వర స్వామి భూదేవి శ్రీదేవి అమ్మవార్లను అశీనులను చేసి ఆలయ అర్చక పూజారి హరిక్రిష్ణశర్మ ఒంటిమిట్ట నుంచి వచ్చిన వేద పండితుల తో కలిసి సంప్రదాయ బద్దంగా కళ్యాణ క్రతువు చేపట్టారు.ఇందులో భాగంగా కంకణ,జిలకర బెల్లం ధారణ,మాంగల్య ధారణ, తలంబ్రాలు వంటివి భక్తి శ్రద్ధలతో పూర్తి చేశారు.కళ్యాణం సందర్భంగా హెూమం నిర్వహించారు.కళ్యాణం ఆద్యంతం భక్తుల గోవింద నామ స్మరణల తో శివాలయం మారు మ్రోగింది. ఈ కళ్యాణోత్సవానికి సుండు పల్లె మండలంలోని భక్తులే కాక జిల్లాలోని రాయచోటి, వీరబల్లె,సంబేపల్లె,కె వి పల్లె మండలాల మాలధారణ భక్తులు వారి కుటుంబ సభ్యులు హాజరై కల్యాణోత్సవాన్ని కన్నులవిందుగా వీక్షించి తరించారు.అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.కళ్యాణం భాగంగా మహిళలచే అర్చక స్వాములు అమ్మవారికి ఓం శ్రీ మాత్రే నమః అనే మంత్రాన్ని జపిస్తూ కుంకుమార్చన చేయించారు.కళ్యాణం అనంతరం కళ్యాణ దాతలు అగ్రహారం కు చెందిన వెంకటేశ్ కుటుంబ సభ్యులు మహిళలలకు పసుపు కుంకుమ తో పాటు రవికలను అందజేశారు.కళ్యాణ విందు ఏర్పాటు:శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుని కళ్యాణ వీక్షణానికి విచ్చేసిన భక్తులందరికీ సుండుపల్లెలోని హెూటల్ నిర్వహకులు అల్తాఫ్ వివిధ రకాల కమనీయమైన రుచులతో కళ్యాణ విందు భోజనం ఏర్పాటు చేసి వడ్డించారు.కళ్యాణానికి స్టాంప్ రైటర్ తిమ్మసముద్రం క్రిష్ణ వాయిద్యకళాకారులను ఏర్పాటు చేశారు.

## డొక్కా సీతమ్మ గారిమధ్యాహ్నం భోజన పథకం ప్రారంభం

సూర్య ప్రతినిధి – వీరబల్లి



వీరబల్లిప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యాశాఖ మంత్రులు నారా లోకేష్ చొరవతో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తసిల్దారు శ్రావణి, ఎంఈఓ కృష్ణయ్య, వీరబల్లి మండల తెలుగుదేశం నాయకులు భాను గోపాల్ రాజు, రెడ్డప్ప రెడ్డి, నాగార్జునచారి, పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల తసిల్దార్ గారు మాట్లాడుతూ పేద విద్యార్థులకు చాలా మంచి పథకం అని ప్రతి ఒక్కరూ వినియోగించుకుని తల్లిదండ్రులకు శ్రమ తగ్గించాలని కళాశాలకు సమయానికి చేరుకోవాలని దీని వలన కళాశాల హాజరు శాతం పెరుగుతుందని ఆశించిన ఫలితాలు కూడా వస్తాయని తెలియజేయడం జరిగింది. తదుపరి భానుగోపాల్ రాజు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కళాశాల పరంగా ఏవైనా సదుపాయాలు అవసరమైన ప్రభుత్వం నుంచి నిధులు సమీకరించి పరిష్కారం చేస్తామని తెలియజేశారు, తదుపరి రెడ్డప్ప రెడ్డి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం పేదలకు వరం లాంటిదని అన్నం పరబ్రహ్మ స్వరూపం అని దీనిని పర్యవేక్షించి లోపాలు లేకుండా చేసినట్లయితే విజయవంత మవుతుందని మంచి పేరు వస్తుందని తెలియజేశారు అనంతరం ప్రిన్సిపాల్ అజంతుల్లా గారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఈ పథకాన్ని వినియోగించుకోవాలని తెలియజేయడం జరిగింది, అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రఘురామయ్య మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం పథకాన్ని కళాశాలలో ప్రవేశపెట్టినందుకు ప్రభుత్వానికి ప్రతిజ్ఞ తెలియజేస్తూ పర్యవేక్షణలో ఎలాంటి లోపం ఉండదని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటామని అలాగే కళాశాలలో నెలకొన్న చిన్న చిన్న సమస్యల పట్ల నాయకుల స్పందించి ప్రభుత్వం నుంచి నిధులు సమీకరించి మంచినీటి పరిష్కారం ప్రహరీ గోడ నిర్మాణం అదనపు మరుగుదొడ్ల పరిష్కారం చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు భాస్కర్ చంద్రశేఖర్ రెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి మండల నాయకులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## యువ జాగృతి కి వివేకానందుని పిలుపు

సూర్య ప్రతినిది – బద్వేల్




శ్రీ రామకృష్ణ సేవా సమితి బద్వేలుఆధ్వర్యంలో, శ్రీ రాచపూడి నాగభూషణం డిగ్రీ, పీ.జి కళాశాల,బద్వేలు విద్యార్థినీ విద్యార్థులకు "యువ–జాగృతి వివేకానందుని పిలుపు" కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రామకృష్ణ మిషన్, కడప స్వామి అనుపమానంద జీ మహారాజ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూలి యువతకు స్వామీజీ చేసిన సానుకూల ప్రబోధాలను, సామాజిక సమస్యల పట్ల విశాల భావన, వేదాంత తత్వశాస్త్రంపై లెక్కలేనన్ని ఉపన్యాసాలు ఉత్తమ మార్గదర్శకాలు అన్నారు. స్వామి వివేకానంద విద్య యొక్క ఉద్దేశం మంచి యువతను అభివృద్ధి చేయడం, కొత్త సాంకేతికతలను కనిపెట్టడం మెరుగైన జీవితం వైపు పురోగమించడమన్నారు. స్వామి వివేకానంద అడుగు జడలలో నడుస్తూ...యువత అనుకున్న గమ్యం చేరేవరకు విశ్రమించకండి, బలమే జీవితం.. బలహీనతే మరణం ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం మనసులో ఉన్న యువత ఈ దేశానికి కావాలని... స్వామి వివేకానంద కోరుకున్నారని అన్నారు. ఆధునిక యువతపైనే నాకు విశ్వాసం ఉంది నేను నిర్మించిన అధర్మాన్ని దేశమంతా వ్యాప్తి చేసింది వారే, అలాంటి యువత బలిష్టంగానూ, జవ సంపన్నదులు గాను,ఆత్మవిశ్వాసులు గాను, మారాలని పిలుపునిచ్చారని, ఇలాంటి యువత వందల మంది ఉన్న చాలు... ఈ ప్రపంచాన్ని మార్చేయవచ్చని యువశక్తిని స్వామి వివేకానంద అన్నారు.మీరంతా మహత్కార్యాలు సాధించడానికే జీవించామని విశ్వసించండి. బలం, శక్తి మీలోనే ఉన్నాయని గుర్తించండి. విశ్వాసంతో లేచి నిలబడి ధైర్యంగా బాధ్యతలను మీ భుజ స్కంధాలపై వేసుకోండి. భవిష్యత్తుకు మీరే బాధ్యులమని తెలుసుకోండి.... ప్రారంభం అతి స్వల్పంగా ఉందని నిరాశపడకండి. క్రమంగా ఘనమైన ఫలితాలను సాధిస్తారు. సాహసంతో పని చేయండి అంటూ నిద్రాణమైన ఉన్న యువతను మేల్కొలిపాడు.జీవితంలో ఒక వైఫల్యం కారణంగా చాలా మంది యువకులు ఆత్మహత్యలు చేసుకుంటారు. కానీ పేదరికంలోకి నెట్టబడిన ధనిక కుటుంబంలో జన్మించిన స్వామి వివేకానంద తన కళాశాల రోజుల్లో అనేక ఆర్థిక సమస్యలను ఎదుర్కొన్నారు. లాయర్ అయిన అతని తండ్రి గుండెపోటుతో హఠాత్తుగా చనిపోయారు. కుటుంబం మొత్తం పేదరికంలోకి నెట్టబడింది. ఆయన చాలా తెలివైనవాడు అయినప్పటికీ సరైన ఉద్యోగం రాలేదు. ఆయన మూడు నాలుగు రోజులు ఆహారం తీసుకోకుండా ఉండిపోయారు. కాబట్టి ఆయన భయంకరమైనదాన్ని ఎదుర్కోవాలని చాలాసార్లు సలహా ఇచ్చారు, ధైర్యంగా ఎదుర్కోండి. మరియు బలమే జీవితం బలహీనత మరణంమరియు దేనికీ భయపడవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల పరిపాలనాధికారి రాచపూడి వెంకట సాయి కృష్ణ, ప్రిన్సిపాల్ సత్యనారాయణ, రామకృష్ణ మఠం,కడప వాలంటీర్ చలపతి, రామకృష్ణ మఠం బద్వేలు విభాగం అమరేంద్రనాథ్ , అంకయ్య, శశిధర్, కళాశాల అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నిల్వ ఉన్న నీటి లో ఆయిల్ బాల్స్‌తో దోమలను అరికట్టవచ్చు

సూర్య ప్రతినిధి – ప్రొద్దుటూరు




స్థానిక మండలం కామనూరు పి.హెచ్.సీ పరిధిలో నిల్వ ఉన్న నీటి లో ఆయిల్ బాల్స్ ను వేసే కార్యక్రమం మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొత్తపేట నరసింహపురం పెద్దశెట్టి పల్లె దొరసాని పల్లె ఏరియాలలో నీరు నిల్వ ఉన్న చోట దోమల పెరుగుదలను అరికట్టుటకు ఆయిల్ ఒక్కొక్క చోట 10 బాల్స్ చొప్పున 40బాల్స్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ పరిసరాల ను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని లార్వా దశ లోనే దోమలను అరికట్టాలి అని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అప్తాల్మీక్ ఆఫీసర్ తేజ సూపర్ వైజర్ బి ఎ వర ప్రసాద్ కొతపల్లె పంచాయతీ కార్యదర్శి మస్తాన్ ఏ యన్ యం ప్రమీల ఆశా మేరీ వైద్య సిబ్బంది రాముడు పాల్గొన్నారు.

సూర్య
విజయవాడ
ఆదివారం 05
జనవరి 2025

## రైతుల ప్రయోజనాల కోసమే భూ సమస్యసదస్సులు :- నోడల్ అధికారి జయరాముడు

సూర్య ప్రతినిధి - సుండుపల్లి

రైతుల ప్రయోజనాల కోసమే భూ సమస్యల సదస్సును ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని భూ సమస్యల స్పెషల్ నోడల్ అధికారి జయరాముడు పేర్కొన్నారు. మండల పరిధి లోని ఎర్రమనేని పాలెం పంచాయితీ కుంటల ముందరరైతు భరోసా కేంద్రంలో రైతుల భూ సమస్యలపై రైతు సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సదస్సులో రైతుల భూ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు భూ సమస్యలపై అప్పటికి అప్పుడే కొన్ని సమస్యలు పరిష్కరిస్తారని ఈ అవకాశాన్ని రైతు లు సద్వినియోగం చేసు కోవాలన్నారు అనంతరం తాసిల్దార్ దైవాదినం మాట్లాడుతూ సదస్సులో 50 దరఖాస్తులు వచ్చాయని భూమి పాస్ పుస్తకాల మోటేషన కోసం డీకేటి భూముల ఆన్లైన్ బాగా పరిష్కారాలు పలు భూ సమస్యలపై దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆర్.ఐ శ్రీనివాసులు నాయక్ సర్వేయర్ వెంకటసుబ్బయ్య సబ్ రిజిస్టర్ ఆఫీస్ సాయికుమార్ వి.ఆర్.ఓ సంబంధిత శాఖల అధికారులు విలేజ్ సర్వేయర్ పలువురు అధికారులు రైతులు పాల్గొన్నారు.




## ధనుర్మాస వ్రత శ్రీ కృష్ణ దీక్షా మహోత్సవంలో విశేష పూజలు

- యాదవ సంఘ జిల్లా అధ్యక్షుడు మహేష్ నేతృత్వంలో భారీగా పాల్గొన్న యాదవ నేతలు
- హైందవ శంఖారావానికి తరలిన నేతలు



సూర్యప్రతినిధి - రాయచోటి

గత నెల 16 నుంచి ఈ నెల 13 వరకు నిర్వహిస్తున్న ధనుర్మాస వ్రత శ్రీ కృష్ణ దీక్షా మహోత్సవంలో భాగంగా శనివారం విశేష పూజలు నిర్వహించారు. ఈ శ్రీ కృష్ణ దీక్షా మహోత్సవంలో యాదవ సంఘ జిల్లా అధ్యక్షుడు మహేష్ కుమార్ యాదవ్ నేతృత్వంలో యాదవ నేతలు భారీ ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి తో భేటీ అయ్యారు. అనంతరం యాదవ సంఘ జిల్లా అధ్యక్షుడు మహేష్ నేతృత్వంలో ఆదివారం విజయవాడలో నిర్వహిస్తున్న హైందవ శంఖారావం సభకు వందలాదిమంది బయలుదేరి వెళ్లారు.

## అంధుల ఆరాధ్య దైవం లూయిాష్ బ్రెయిలీ - తులసి రెడ్డి



సూర్యప్రతినిధి - వేంపల్లి

ప్రపంచ బ్రెయిలీ దినోత్సవాన్ని శనివారం వేంపల్లి లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా 25 కోట్ల మంది దృష్టి లోపంతో బాధపడుతున్నారని, వీరందరికీ లూయిస్ బ్రెయిలీ ఆరాధ్య దైవం అన్నారు. 6 చుక్కల బ్రెయిలీ లిపిని కనుగొని అంధుల జీవితాలలో వెలుగులు నింపిన చీకటి సూర్యుడు బ్రెయిలీ అన్నారు. బ్రెయిలీ పుట్టిన రోజైన జనవరి 4 వ తేదీని ఐక్య రాజ్య సమితి ప్రపంచ బ్రెయిలీ దినోత్సవంగా ప్రకటించిందన్నారు. 4 సంవత్సరాల ప్రాయంలో పూర్తిగా చూపు కోల్పోయినప్పటికీ,కేవలం 43 సంవత్సరాల జీవించినప్పటికీ ఆత్మ విశ్వాసంతో బ్రెయిలీ లిపిని కనుగొని అంధుల జీవితాల లో వెలుగు నింపిన లూయిస్ బ్రెయిలీ కారణ జన్ముడు. ఆయన జీవితం అందరికీ ఆదర్శం, అనుసరణీయం, మార్గదర్శకం, స్ఫూర్తిదాయకం అని తులసి రెడ్డి కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు డాక్టర్ సుబ్రమణ్యం, రామకృష్ణ, ఉత్తన్న,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్జి అబ్రహం నుండి ప్రశంసాపత్రం అందుకున్నవిఆర్డిఎస్ సురేంద్రారెడ్డి

సూర్య ప్రతినిధి - వీర బల్లి



వాక్ ఫర్ ఫ్రీడమ్, ఏ1, మూవెంట్ ఇండియా, గ్రామ జ్యోతి సొసైటీ ఆధ్వర్యంలో మదనపల్లి అక్షయ ఫంక్షన్ హాల్ లో జాతీయ స్థాయిలో మానవ అక్రమ రవాణా అరికట్టడంపై కార్యక్రమాలు చేపట్టిన ఎన్జిఓ ప్రతినిధులకు అభినందన సభ నిర్వహించారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా మదనపల్లి జడ్జి అబ్రహం పాల్గొని ఎన్జివోలు చేపడుతున్న సేవా కార్యక్రమాల గురుంచి వివరించారు.అందులో భాగంగా విఆర్డియెస్ సంస్థ అధ్యక్షుడు సురేంద్రారెడ్డిని శాలువ, జ్ఞాపికతో సత్కరించారు. ఈ సందర్భంగా సురేంద్రారెడ్డి మాట్లాడుతు మానవ అక్రమ రవాణాపై వచ్చే రోజుల్లో అనేక అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫెలిశియా, అబ్రహం యుఆర్ఐ, సుభద్ర, మునిరత్నం, వెలుగు భాగ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి శ్రీదేవి భూదేవి గ్రామోత్సవం

సూర్య ప్రతినిధి - సుండుపల్లి


మండల కేంద్రంలోని శివాలయం నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి సమేత భూదేవి శ్రీదేవి గ్రామ ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు వెంకటేశ్వర స్వామి శ్రీదేవి భూదేవి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం రాత్రి ప్రత్యేక హంస ప్రభా వాహనంపై వెంకటేశ్వర స్వామి శ్రీదేవి భూదేవి విగ్రహాలను ఆసీనులు చేసి మేళ తాళాలు డప్పు వాయిద్యాల మధ్య కోలాటాలతో బాణసంచా కాలుస్తూ మండల కేంద్రంలోని వైశ్య బజార్, రాయచోటి రోడ్డు, బస్టాండ్, ఆనంద నగర్, వినాయక నగర్, శివాజీ నగర్ వరకు ఊరేగింపు నిర్వహించారు ఈ ఊరేగింపులో గోవింద మాలాధారణ భక్తులతో పాటు సాధారణ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఓం నమో వెంకటేశాయ గోవిందా అంటూ నినాదాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు ఈ సందర్భంగా తమ ఇంటి ముందుకు వచ్చిన వెంకటేశ్వర స్వామికి పలువురు ప్రజలు కొబ్బరికాయలు కర్పూరం కానుకలు అందజేశారు.



## చంద్రబాబు నేతృత్వంలో తెలుగు భాషకు సముచిత ప్రాధాన్యం

- తెలుగు మాట్లాడే రాష్ట్రంలో తెలుగులో ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడం సహేతుకమైన నిర్ణయం
- కూటమి ప్రభుత్వానికి తెలుగు భాషపై ఉన్న చిత్తశుద్ధి, పారదర్శక పాలనకు ఇది నిదర్శనం
- హర్షం వ్యక్తం చేసిన తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు

సూర్యప్రతినిధి -అమరావతి



రాష్ట్ర భాష, సాంస్కృతిక వారసత్వాన్ని గౌరవించడంతో పాటు పాలనలో పారదర్శకత ను ప్రోత్సహించడం కోసం టిడిపి కూటమి ప్రభుత్వం అన్ని ప్రభుత్వ ఉత్తర్వులు ఇకపై ఇంగ్లీష్తో పాటు తెలుగులో కూడా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్న నిర్ణయం పట్ల తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఇకపై తెలుగులోనూ ప్రభుత్వ ఉత్తర్వులు ఇవ్వాలన్న కూటమి సర్కారు నిర్ణయం పై ఆయన స్పందించారు. తెలుగు భాష ఎక్కువగా మాట్లాడే రాష్ట్రంలో తెలుగులో ఉత్తర్వులు జారీ చేయడం సహేతుకమైన నిర్ణయం అని తెలిపారు. తెలుగు భాష పై టీడీపీ కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ని, పాలన లో పారదర్శకత కు ఇది నిదర్శనం అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గతంలో ఇంగ్లీషు జీఓ లు సామాన్య ప్రజలకు అర్థం కాక ఇబ్బందులు ఎదురయ్యేవని ఇకపై ఎటువంటి చీకటి జీవో లు ఉండని.. జవాబుదారీ ప్రభుత్వాన్ని చూడబోతున్నట్లుగా భావిస్తున్నామన్నారు. తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పాటైన ఏపీలో తెలుగు భాషా సమగ్రతకు ఈ ఉత్తర్వులు దోహదపడతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. అదేవిధంగా రాజ్యాంగం ప్రకారం, కేంద్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు మాతృభాషలోనే ప్రాథమిక విద్యా బోధన జరగాలన్న నిర్ణయం కూడా కూటమి ప్రభుత్వంలో త్వరలోనే అమలవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలుగు భాషపై మమకారం కలిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ లకు ఈ సందర్భంగా మేడవరపు రంగనాయకులు కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు.

## ఆచంటలో పితాని పర్యటన



సూర్య ప్రతినిధి ఆచంట

పశ్చిమగోదావరి జిల్లా ఆచంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణలికూటమి ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధన్యత ఇస్తుందని విద్యార్దులు శ్రద్ధగా చదువుకొని గొప్ప వారు కావలెనని తెలియజేశారు. అనంతరం ఆచంట సెంటర్కి వెళ్లి కచేరీ సెంటర్ లో గత ఐదేళ్లుగా బస్సు షెల్టర్ లేక సులభ కాంప్లెక్స్ లేక మహిళలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే మరుగుదొడ్లు నిర్మించి బస్ షెల్టర్ ను ఏర్పాటు చేయాలని అధికారులును ఆదేశించారు నియోజకవర్గ హెడ్ క్వార్టర్ ఆచంట అయినప్పటికీ గడిచిన వైసిపి పాలనలో ఇక్కడ సరైన సదుపాయలు కల్పించడంలో వైఫల్యం చెందారని దీనివల్ల ప్రయాణ చోదికులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వీటిని అధిగమించి ప్రయాణికులు ఇబ్బంది పడకుండా వారికి కనీస సదుపాయాలు కల్పించాలని గత ప్రభుత్వ హయాంలో ఉపయోగం లేని నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లు నిర్మించి ప్రభుత్వ సొమ్మును వృధా చేశారని తక్షణమే నిరుపయోగంగా ఉన్న వాటిని తొలగించి ప్రయాణికులకు ఉపయోగపడే విధంగా నెలకొల్పాలని గత వైసిపి ప్రభుత్వం చేసిన వైఫల్యం వల్ల ఆచంట కుంటుపడిందని ప్రస్తుతం కూటమి ప్రభుత్వం లో రాష్ట్రంతో పాటు నియోజక వర్గాలు, గ్రామాలు కూడా అభివృద్ధి చెందే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చర్యలు చేపట్టారని రాష్ట్రంలో ఎక్కడ గుంతలు లేని రోడ్లను వేయడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం నాంది పలికిందని ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దలు ఎంపీపీ శ్రీమతి దిగమర్తి సూర్యకుమారి జడ్పీటీసీ ఉప్పలపాటి సురేష్ బాబు . డిసీ చైర్మన్ తమ్మినిడి ప్రసాద్, మండల టిడిపి అధ్యక్షులు కేత మీరయ్య, జనసేన అధ్యక్షులు జవ్వది బాలాజీ , బీర నరసింహమూర్తి గొడవర్తి శ్రీరాములు ,ఎంపిటిసిలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మైనార్టీ బాలికలు ఉన్నత చదువులు చదవాలి : ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి

సూర్య ప్రతినిధి - వేంపల్లె



మైనార్టీ బాలికలు ఇంటర్ తర్వాత ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయిలో నిలబడాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ప్రారభించి విద్యార్థులు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ప్రయోజకులుగా చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఇంటర్ లో కూడ మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేయడం వలన గ్రామీణ విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు వలన విద్యార్థులకు సమయం వృధా కాకుండా ఉంటుందని చెప్పారు. పేద విద్యార్థుల ఆకలి తీర్చాలనే సంకల్పంతో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టడం జరిగిందని చెప్పారు. విద్య శాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు కూడ క్రమ శిక్షణతో ప్రణాళిక బద్ధంగా విద్యను నేర్చుకొని కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. విద్యార్థుల్లో మంచి నడవడిక అనేది ఉన్నప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు వీలు ఉంటుందని చెప్పారు. అనంతరం ఆర్ జెడి, కళాశాల ప్రిన్సిపాల్ రవి మాట్లాడుతూ ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. ఉత్తీర్ణత శాతం కూడ పెంచడం జరుగుతుందని చెప్పారు. ఉర్దూ కళాశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. అలాగే విద్యార్థుల కొరకు స్టడీ అవర్స్ పెట్టడం జరిగింది అన్నారు. ప్రతి విద్యార్థి మధ్యాహ్న భోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ కుళాయమ్మ, మండల స్పెషల్ ఆఫీసర్ అర్జునరావు, ఉర్దూ పాఠశాల హెచ్ఎం ప్రసాద్, టిడిపి నేతలు జివి రమణ, డివి సుబ్బారెడ్డి, జయచంద్రారెడ్డి, పోతిరెడ్డి శివ, ఏమిరెడ్డి కృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి, అధ్యాపకులు, టిడిపి నేతలు, విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష

### - ఎంపీడీవో వెంగముని రెడ్డి



సూర్య ప్రతినిధి - బ్రహ్మంగారి మఠం

బ్రహ్మంగారిమఠం మండలంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో అధికారులు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల అభివృద్ధి పరిచేందుకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంగముని రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి మండల పరిషత్ అధ్యక్షులు చిలేకాంపల్లి వీర నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలను గురించి చర్చించారు. అనంతరం ఈ సమావేశంలో మండల రెవెన్యూ ఆఫీసర్ (తహసిల్దార్) దామోదర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహించడం ద్వారా తమ దృష్టికి పలు రకాల భూ సమస్యలు వచ్చాయని వాటికి తొందరలోనే పరిష్కారం చూపిస్తామని తెలిపారు. కావున గ్రామ ప్రజలు రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీల గురించి వివరించి చెప్పారు. ఈ సమావేశంలో పరిపాలన అధికారి మల్లికార్జున రావు, ఈవో పి ఆర్ డి కుమార్ రంగయ్య, మల్లెపల్లె సర్పంచ్ చిలమల నారాయణ, ముడమాల సర్పంచ్ వేమిరెడ్డి మునిరెడ్డి, తోటపల్లి సర్పంచ్ లక్ష్మీదేవి మండలంలోని వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు సర్పంచులు, ముడమాల ఎంపిటిసి గురువిరెడ్డి, జౌకుపల్లె ఎంపీటీసీ పెద్దిరెడ్డి లు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## శేషాచలం అటవీ ప్రాంతంలో 12 ఎర్రచందనం దుంగలు స్వాధీనం.. స్మగ్లర్ అరెస్ట్

సూర్య ప్రతినిధి - తిరుమల



తిరుమల శేషాచలం అటవీ ప్రాంతంలో 12 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకుని, ఒకరిని టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణ మేరకు, టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీలు బాలిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, షరీఫ్ ల మార్గనిర్దేశంలో ఆర్ ఐ సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ ఎస్ ఐ విష్ణు వర్ధన్ కుమార్ టీమ్ శుక్రవారం రాత్రి నుంచి తిరుమల శేషాచలం అడవుల్లో కూంబింగ్ చేపట్టారు. శనివారం ఉదయం ఒక ప్రాంతంలో ఒక వ్యక్తి కనిపించాడు. అతను పారిపోయే ప్రయత్నం చేయగా పట్టుకున్నారు. అతనిని విచారించగా ఒక డంప్ లో దాచి ఉంచిన 12 ఎర్రచందనం దుంగలు చూపించాడు. అతనిని తమిళనాడు కు చెందిన వ్యక్తి గా గుర్తించి అరెస్టు చేశారు. అతనిని దుంగలతో సహా తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసులు స్టేషన్కు తరలించారు. సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అడవిలోని మరికొంత మంది స్మగ్లర్లు ఉన్నట్లు విచారణ లో తెలియడంతో వారి కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టారు.

## తొగటవీర క్షత్రియ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

సూర్య ప్రతినిధి - జమ్మలమడుగు

శ్రీమత్ పెద్ద అహోబిల క్షేత్ర తోగటవీర క్షత్రియసేవాసంఘం ఆధ్వర్యంలో జమ్మలమడుగు నియోజకవర్గంలోని 6 మండలాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు జనవరి 5వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు జమ్మలమడుగు పట్టణంలోని నాగులకట్ట వీధిలో శ్రీ చౌడేశ్వరి దేవి కళ్యాణ మండపంలో ప్రతిభా పురస్కారాలు అంద జేస్తున్నట్లు జమ్మలమడుగు తొగటవీర క్షత్రియ సంక్షేమ సంఘం అధ్యక్షులు మద్దకం ధనుంజయ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొగటవీర క్షత్రియ విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేసే కార్య క్రమంతోపాటు పదవ తరగతి చదువుతున్న తొగటవీర క్షత్రియ విద్యార్థినివిద్యార్థులకు ప్రతిభా పరీక్ష నిర్వహించబడు తుందని ఈ పరీక్షలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఆదివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి బహుమతుల ప్రధాన ఉత్సవ కార్యక్రమం కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అఖిల భారత తొగటవీర క్షత్రియ కుల గురువులు మరియు పుష్పాండజ మహర్షి ఆశ్రమ పీఠాధిపతులు దివ్య జ్ఞానానందగిరి స్వామి, సెంట్రల్ వాటర్ కమిషన్, పూణే డిప్యూటీ డైరెక్టర్ జి శ్రీనివాసులు మరియు కుల పెద్దలు, తొగట వీర క్షత్రియ సంఘం వారు యువకులు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. కావున ఉత్తమ ప్రజల కనపరిచిన విద్యార్థిని విద్యార్థులు తోట వీర క్షత్రియ కులస్తులు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని అధ్యక్షులు మద్యకం ధనుంజయ కోరారు.

## యూ.టీ.ఎఫ్.స్వర్ణోత్సవ మహా సభలు జయప్రదం చేయండి

సూర్య ప్రతినిధి - నందలూరు




యూ. టీ.ఎఫ్..ఉపాధ్యాయ సంఘం ఆవిర్భవించి 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వర్ణోత్సవ మహాసభలు ఈ నెల 5 నుంచి 8 వరకు 4 రోజుల పాటు కాకినాడ లో నిర్వహిస్తున్నట్లు నందలూరు నాయకులు షేక్ రౌఫ్ బాష, హరనాథ్,రమేష్, కృపానందం, సుధాకర్, తెలిపారు.ఈ ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్య మంత్రి వర్యులు, ఉప ముఖ్యమంత్రి వర్యులు హాజరు కానున్నారని తెలిపారు.ఈ సందర్భంగా వేలాది మంది ఉపాధ్యాయులతో ర్యాలీ, మహిళా చైతన్య సభ, ప్రతినిధుల సభ, విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వించనున్నట్లు పేర్కొన్నారు. నందలూరు నుండి 10 మంది హాజరవుతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా శనివారం నాడు నందలూరు హై స్కూల్ లో యూ. టీ .ఎఫ్ నాయకులు కాలమాని పట్టికలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ ,కిరణ్ బాబు,ఇమామ్ భాషా, రెడ్డన్న, నారాయణ మరియు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలలకు మధ్యాహ్న భోజన పథకం వర్మ లాంటిది

సూర్య - కలకడ



డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేయడం కళాశాలలకు వరము లాంటిదని టిడిపి సీనియర్ నాయకుడు బరకం శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం ఈ పథకాన్ని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడారు. కళాశాలకు వచ్చే విద్యార్థిని విద్యార్థులకు ఈ పథకం కడుపు నింపుతుందని ఉదయాన్నే ఇకనుండి క్యారియర్ కట్టుకోవాల్సిన అవసరం ఉండదని, ఎంపీడీవో అబ్దుల్ రహీం మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి లోకేష్, రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో విద్యాసామాగ్రిని అందజేయడం విద్యకు ప్రాధాన్యతను తెలియజేస్తుందని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తారకేశ్వర, శ్రీనివాసరెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ జయ భారతి వైస్ ప్రిన్సిపాల్ రమణయ్య మాజీ ప్రధానోపాధ్యాయులు రెడ్డి శేఖర తదితరులు పాల్గొన్నారు.

## అండర్ బ్రిడ్జి పనులు పరిశీలించిన వైసిపి నాయకులు


సూర్య ప్రతినిధి - రైల్వే కోడూరు



రైల్వే కోడూరు కే.బుడుగుం టపల్లిలోని అండర్ బ్రిడ్జి పనులను వైస్ ఎంపీపీ, ధ్వజ రెడ్డి, గుంతకల్ రైల్వేడి. ఆర్.యు.సి.సి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి, కే బుడుగుంట పల్లి సర్పంచ్ దార్ల చంద్రశేఖర్, పట్టణ కన్వీనర్ సిహెచ్ రమేష్, సర్పంచ్ సంఘనాయకులు హరిక్రిష్ణ రెడ్డి అనంతరాజంపేట ఎంపిటిసి మల్లి, వార్డ్ సభ్యులు కన్నయ్య, ఫరూక్, వైఎస్ఆర్సిపి నాయకులు. రైల్వే అండర్ బ్రిడ్జి పనుల స్థితి గతులను కాంట్రాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు.

## పిల్లలకు సమతుల్య ఆహారం అందివ్వాలి

సూర్య ప్రతినిధి - వేంపల్లె



పిల్లలకు సమతుల్య ఆహారం అందివ్వాలని ఐసిడిఎస్ సూపర్ వైజర్ స్వర్ణలత అన్నారు. శనివారం స్థానిక శ్రీరాంనగర్ కాలనీ లో అంగన్వాడీ కేంద్రంలో ఇసిసి ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు 6 సంవత్సరాలు వయస్సు వచ్చే వరకు మెదడు 85 శాతం అభివృద్ధి చెందుతుందని అన్నారు. కాబట్టి పిల్లలకు పౌష్టికాహారం ఇవ్వాలని కోరారు. గర్భిణులు కూడ ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. రక్తహీనతను నివారించేందుకు ఆకు కూరలు, పండ్లు ఎక్కువగా తినాలని, అంగన్వాడీ కార్యకర్తలు పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. పిల్లలకు ప్రతి రోజూ అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మావతి, అంగన్వాడీ ఉపాధ్యాయులు, హెల్పర్, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.



## ముక్కంటి అతిథి గృహంలో అపచారం- మద్యం సేవించి యువకుల వీరంగం

సూర్య ప్రతినిధి – శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయానికి అనుబంధంగా నెహ్రూవీధిలో గల వరదరాజస్వామి అతిథి గృహంలో అపచారం జరిగింది. అతిథి గృహంలోని ఓ గదిలో కొందరు యువకులు శనివారం పగలు మద్యం సేవించి వీరంగం సృష్టించారు. ఈ ఘటనపై ఆలయ అధికారులు శ్రీకాళహస్తి 1వ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ అన్నదాన విభాగంలో మాధవరెడ్డి అనే వ్యక్తి పొరుగు సేవల కింద పని చేస్తున్నాడు. ఈయన సమీప బంధువు ఇటీవల చనిపోయారు. ఈ నేపథ్యంలో శుక్రవారం కర్మక్రియలు చేశారు. ఈ కార్యక్రమం పురస్కరించుకుని మాధవరెడ్డి తన పేరున వరదరాజస్వామి అతిథి గృహంలో ఓ గది అద్దెకు తీసుకున్నాడు. ఈ గదిలో మాధవరెడ్డి కుమారుడు, ఆయన బంధువులు బస చేశారు. మాధవరెడ్డి కుమారుడు ఈ గదిలోకి మద్యం తెచ్చుకున్నాడు. తన స్నేహితులతో కలసి గదిలోనే మద్యం సేవించాడు. ఇది గమనించిన అతిథి గృహం సిబ్బంది అతనిని నిలదీశారు. దీంతో అతడు వారిపై దౌర్జన్యానికి దిగాడు. ఈ విషయమై ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డికి ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన తీవ్రంగా స్పందించారు. మద్యం సేవించిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు ఆలయ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు మద్యం సేవించిన వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. కాగా వరదుని అతిథి గృహంలో మద్యం సేవించిన ఘటన శ్రీకాళహస్తిలో చర్చనీయాంశంగా మారింది.

# సప్పగా సాగిన సర్వ సభ్య సమావేశం

- సమావేసానికి పలు వురు అధికారులతొ పాటు,నేతలు డుమ్మా
- సమావేశం మధ్యలోనే బయటికి వచ్చేసిన ప్రజా ప్రతినిధులు
- ఉపాధి నిధులపై లెక్క తే ల్చాలని డిమాండ్.

సూర్య–ప్రతినిధి కేవీబీపురం

ఇదివరకు అధికారులు ప్రతి నిధులు,వారిఅనుచరులు,వారి వారి అనుచరులతో సర్వ సభ్య సమావేశ ప్రాంగణంకి టకిట లాడేది.సర్పంచుల స్థా నంలో వారి కుటుంభ సభ్యు లు, అధికారి స్థానంలో వారి సిబ్బంది కూర్చుని గత ఐదే ళ్లు పబ్బం గడిపారు. కాని శ నివారం జరిగిన సర్వ సభ్య సమావేశంలొ సభా నియమా లు తూచా అమలు పరచడంలో అధికారులు ఏమాత్రం తగ్గలేదు. దీంతో కుర్చీలు తప్ప ప్రజాప్రతినిధులు, అధికారు లు, వచ్చారా అనే అనుమా నం కలిగేలా సమావేశం చప్ప గా సాగింది.సమావేశం ముగి యక ముందే ఒక్కొక్కరిగా సుమారు70శాతం ప్రజా ప్రతి నిధులు,పలు శాఖల అధికా రులు సభ నుండి బయటకు వెళ్లిపోవడం విమర్శలకు తా విస్తుంది.ఇది ఇలా ఉంటే మ హిళా ప్రజా ప్రతినిధుల స్థా నంలొ వారి కుటుంభ సభ్యు లకు అధికారులు చోటు ఇవ్వ క పొవడంతో చాలా మంది ప్ర తినిధులుఈ కార్యక్ర మానికి డుమ్మా కొట్టారన్న గుసగుస లు వినిపిస్తున్నాయ్.

**చర్చలు ఇవి :** పంచాయతీరాజ్ శాఖ జెఈ ప్రభాకర్



మాట్లాడుతూ తమ పరిధిలోని గ్రామాలలో వరదలకు కొట్టుకుపోయిన రోడ్లను గుర్తించామని, వాటితోపాటు, పూడి, కోవనూరు, వేమలపూ డి,ఆధవరం గ్రామాల మధ్య దెబ్బ తిన్న రోడ్లకు మరమ్మ త్తులు చేపడుతున్నామని తె లిపారు.రూ.8.60 కోట్లతో పూడి వంతెన నిర్మాణానికి లేక ప్రభుత్వానికి అందించా మని అనుమతులు వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తా మని తెలిపారు.పిచ్చాటూరు సీడీపీఓ శోభారాణి మాట్లాడు తూ మండలంలోని 61 అంగ న్వాడీ కేంద్రాలకు సంభందిం చి నమోదు కాబడిన గర్భిను లు,బాలింతలకు ప్రభుత్వం నుండి అందాల్సిన అన్నీ పథ కాలను అందిస్తున్నామని తె లిపారు.15 అంగన్వాడీకేంద్రా లకు మరుగుదొడ్లు,మరో 10 అం గన్వాడీలకు పోషణ పథ కంక్రిందఆకుకూరలు,కాయ గూరల చెట్లు సాగుకు రూ.ప ది వేలు మంజూరైనట్లు పేర్కొ న్నారు.ఎంపీడీఓ చొరవ చూ పితే ఆయా పంచాయతీ గ్రాం ట్ నిధులతో ఆయా పంచా యతీల అంగన్వాడీలను అ భివృద్ధిచేసేవి ధంగా కృషి చే యాలనీకోరారు.వ్యవసాయ శాఖ అధికారి మురళీ మాట్లా డుతూ తమ పరిధిలోని రైతు లకు ప్రభుత్వం నుండి వస్తు న్న ఎరువులు,సబ్సిడీ పథకా లపై అవగాహన కల్పిస్తున్నా మని తెలిపారు.ఉపాధి పథ కం ద్వారా ప్రస్తుతం మండ లం మొత్తం మీద సుమారు 600–700 మంది మాత్రమే 100 రోజుల పనిలో పాల్గొం టున్నారని ఏపిఓ కుమార స్వామిపేర్కొన్నారు. చనిపోయిన వారి పేర్లతో పాటు,ఏ ళ్ళ తరబడి పనులకు హాజ రు కానీ వారి పేర్ల తొలగింపు కు ప్రక్రియ ప్రారంబించామని, అనర్హులను ఆయా పంచాయతీ సెక్రటరీలే నిర్ధారిస్తారని తెలిపారు.ఇది ఇలా ఉంటే గత నలుగుగేళ్లుగా జరిగిన ఉపా ధిలో జరిగిన పనులు,చెల్లిం చిన బిల్లుల వివరాలపై మా ట్లాడకుండా ఏపిఓ సంభందం లేని వివరణ ఇస్తున్నారని ప లువురు సర్పంచులు మండి పడ్డారు.తక్షణమే ఆయా వివ రాలను ప్రతీ సర్పంచుకు అందించలని సర్పంచులు డిమాండ్ చేసారు. ఈ కార్యక్ర మంలో కేవీబీపురం ఎంపీపీ మునిలక్ష్మి, ఎంపీడీవో సుధారాణి పాల్గొన్నారు.

## ఇకపై ఇంటర్ విద్యార్థులకు క్యారియర్లో భోజనం తీసుకొచ్చే పని ఉండదు

### -మధ్యాహ్నం భోజన పథకం ప్రారంభోత్సవంలో ఎంఈఓ రవి

సూర్య ప్రతినిధి– సత్యవేడు



ఇకపై ఇంటర్ విద్యార్థులకు క్యారియర్లో భోజనం తీసుకొచ్చే పని ఉండదని తిరుపతి జిల్లా సత్యవేడు ఎంఈఓ రవి పేర్కొన్నారు.శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంచార్జి ప్రిన్సిపాల్ రాజేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఈఓ రవి మాట్లాడుతూ హై స్కూల్ తరహాలో ఇంటర్ విద్యార్థులు కూడా మధ్యాహ్న భోజనం పథకం అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.కళాశాల విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలన్న ఉద్దేశం ఇందులో భాగమే అన్నారు.ఈ నేపథ్యంలో ఇంటర్ విద్యను అభ్యసిస్తున్న నిరుపేద విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం ఒక వరం అన్నారు.ప్రస్తుతం ఇంటర్ కళాశాల సమీపంలోనే హై స్కూల్కు ఈ పథకాన్ని అనుసధానం చేశారన్నారు. ఇక్కడ సిద్ధం చేసిన మధ్యాహ్న భోజనాన్ని ఇంటర్ విద్యార్థులకు వడ్డించడం జరుగుతుందన్నారు.దీంతోపాటు విద్యార్థులకు రాగిజావా అందించడానికి కూడా ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్టు ఆయన గుర్తు చేశారు.అయితే ఇంటర్ విద్యార్థుల హాజరును బట్టి మధ్యాహ్నం భోజనం తయారవుతుందన్నారు. ఇంటర్ విద్యార్థులు కళాశాలకు హాజరుకు సంబంధించి ప్రత్యేక యాప్లో నమోదు చేయాల్సింది ఉంటుందన్నారు.కళాశాల తెలుగు అధ్యాపకులు సురేష్ మాట్లాడుతూ కళాశాలలో మధ్యాహ్నం భోజనం పథకం మళ్లీ పునరుద్ధరించడం వల్ల విద్యార్థుల హాజరు శాతం పెరిగే అవకాశం ఉందన్నారు.అలాగే అకాడమిక్ ప్రారంభంలో విద్యార్థులు అడ్మిట్ కూడా పెరుగుతుందన్నారు. తదనంతరం ఎంఈఓ రవి పలువురు టిడిపి నాయకులతో కలిసి మధ్యాహ్నం భోజనాన్ని పలువురు విద్యార్థులకు వడ్డించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షణ్ముగం,శివానందం,కృష్ణ చైతన్య, దిలీప్,మాజీ ఎంపీటీసీ మునిరత్నం,పృద్వి,కార్తీక్, కళాశాల అధ్యాపకులు సలీం,దస్తగిరి,కృష్ణవేణి,గీత, శివరామ్ పలువురు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక - ఎమ్మెల్యే

సూర్య ప్రతినిధి: వరదయ్యపాలెం



వరదయ్యపాలెంమండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.మధ్యాహ్నం భోజనం కార్యక్రమం ప్రారంభోత్సవం, త్వరలో వసతిగృహం కూడా అందుబాటులో వస్తుందని ఎమ్మెల్యే అన్నారు.ప్రభుత్వం విద్యార్థులు కోసం చేపడుతున్న కార్యక్రమాలు అద్భుతమైనవని అన్నారు.సుమారుగా 1500 అడుగులు పొడవైన ప్రహరీ గోడను,గేటును ప్రారంభోత్సవం చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మికంగా ప్రవేశ పెట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం కార్యక్రమంను ఎమ్మెల్యే ప్రారంభించారు. మండల అధ్యక్షులు యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ డొక్కా సీతమ్మ సేవలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టీడీపీ కూటమి ప్రభుత్వం గుర్తించి, కళాశాలలో మధ్యాహ్నం భోజనం పథకంకు డొక్కా సీతమ్మ పేరు పెట్టడం అభినందనీయం అని తద్వారా మండలంలో జూనియర్ కాలేజీకు వెళ్లే విద్యార్థుల పౌష్టీ హాహారాన్ని అందించే ఓ మంచి కార్యక్రమం చేపట్టిన ముఖ్యమంత్రి కి మన మండల తరుపున హృదయ పూర్వక ధన్యవాదములు అని అన్నారు. (మెరుగైన ప్రభుత్వ విద్య )విలువలతో కూడిన విద్యకు ఈ కళాశాలలో రాజీ లేకుండ ప్రతి విద్యారి మంచి మార్కులతో ఉతిర్నులు అవుతున్నారు అందులో జస్వంత్ అనే అబ్బాయి విద్యార్థి 934 మార్కులతో తిరుపతి జిల్లాలో ప్రధమ స్థానంలో రావడం, వరదయ్య పాలెం విద్యార్థికి విట్ వారు ఉచిత విద్యను అందిస్తున్నారని, ఇది వరదయ్యపాలెం కళాశాలకు గర్వకారణం అని అన్నారు. ఈ కళాశాల సుమారుగా 400 మంది విద్యార్థులు చదివే అవకాశం ఉందని స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ పద్మావతి విజ్ఞప్తి చేశారు.మాధకద్రవ్యాల గురించి విద్యార్థులకు తెలియజేసి,వాటికి దూరంగా ఉండాలి అని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ రాజశేఖర్,ఇంచార్జి ఎంపీడీఓ ప్రసాద్,ఎస్ ఐ మల్లికార్జున్,ఏఈ నాగభూషణం,మండల టీడీపీ అధ్యక్షులు యుగంధర్ రెడ్డి ఎన్టీఆర్ వెంకయ్య పండూరు నాగరాజు కరుణాకర్ నాయుడు బీజేపీ అధ్యక్షులు దిలీప్ రాయల్ జనసేన ఉమ్మడిచిత్తూరు జిల్లా కార్యదర్శి శ్రీను జనసేన అధ్యక్షులు చిరంజీవి సిద్దలయ్య జఫర్ మరియు మండల కూటమి నాయకులు పాల్గొనడం జరిగింది.

## సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తాం : ఎమ్మెల్యే కోనేటి

### -విద్యార్థినులకు దుప్పట్లు పంపిణీ



సూర్య ప్రతినిధి – పిచ్చాటూరు : ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. శనివారం సాయంత్రం పిచ్చాటూరు లోని బీసీ బాలికల సంక్షేమ హాస్టల్ కు ఎమ్మెల్యే చేరుకొని విద్యార్థినులకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ హాస్టల్ కు త్వరలో సీసీ రోడ్డు మంజూరు చేస్తామని, భవనానికి మరమ్మత్తు పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు చక్కగా చదువుకునేందుకు అన్నీ వసతులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.తానుకూడా చిన్న తనంలో సంక్షేమ హాస్టల్లో ఉండి చదువుకున్నానని, హాస్టల్ పరిస్థితులు, అందులో ఉన్న కష్టాలు తనకు తెలిసిందే అంటూ తన గతాన్ని ఎమ్మెల్యే గుర్తు చేసుకున్నారు.తమ పరిస్థితిని గుర్తించి, తక్షణం స్పందించి తమకు దుప్పట్లు పంపిణీ తో పాటు హాస్టల్ కు మెరుగైన వసతులు కల్పన, రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తున్నందుకు థాంక్యూ ఎమ్మెల్యే సార్ అంటూ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ గీత, ఏఎంసీ మాజీ చైర్మన్ డీ ఇలంగోవన్ రెడ్డి, ఆరణియర్ ఆయకట్టు సంఘం అధ్యక్షులు రవి రెడ్డి, తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు వాసు రెడ్డి, నాయకులు పద్దు రాజు, జయచంద్ర నాయుడు, ఎస్.ఎం సురేష్, రవి, రజని, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సూళ్లూరుపేటలో ఘనంగా డా.లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు

### - ఎన్.పి.ఆర్.డి అధ్యక్షురాలు నాదెళ్ల శాంతకుమారి సహకారంతో విద్యా సామాగ్రి పంపిణీ

సూర్యప్రతినిధి – సూళ్లూరుపేటటౌన్




ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్న డా.లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకల పట్టణంలోని భవిత పాఠశాల ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణంలోని భవిత పాఠశాల నందు ఉపాధ్యాయురాలు వి.టి.భార్గవి ఆధ్వర్యంలో ఎన్.పి.ఆర్.డి అధ్యక్షురాలు నాదెళ్ల శాంతకుమారి సాకారంతో డా.లూయిస్ బ్రెయిలీ 216వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యఅతిథిగా కంటి వైద్యులు డా.సాయిరాం, దంత వైద్యులు డా.నాగరత్నమ్మ, ఎంఈఓ లు శ్రీనివాసులు పాల్గొన్నారు. వారి చేతుల మీదుగా విద్యార్థులకు విద్యాసామగ్రి, దుప్పట్లు, ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. ముందుగా బ్రెయిలీ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు కంటి, పంటి వైద్య పరీక్షలు చేసి డాక్టర్ల చేతుల మీదుగా మందులు అందజేసి తగు సూచన ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని దివ్యాంగులగా ఉన్నామని బాధ వద్దని లక్ష్యంతో ముందుకు సాగి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి సాధించాలని కోరారు. నాదెళ్ల శాంతకుమారి చేస్తున్న సామాజిక సేవలను కొనియాడారు. అలాగే శాంతకుమారి మాట్లాడుతూ బ్రెయిలీ జయంతి వేడుకలను విద్యార్థులు నడుమ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. విచ్చేసిన అతిథులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, సూర్య కుమారి, దివ్యాంగుల ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ.తనుజా రెడ్డి ఆధ్వర్యంలో సర్వ సభ సమావేశం

సూర్య ప్రతినిధి – వెంకటగిరి టౌన్



తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల అధ్యక్షురాలు తంబిరెడ్డి తనూజారెడ్డి ఆధ్వర్యంలో సాధారణ సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు మండలంలోని పలు గ్రామాలలోని పలు సమస్యలపై మండల అధికారులతో చర్చించారు. ఎంపీపీ తనూజ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని పారిశుద్ధ్యపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కోటేశ్వరరావు, మండల తాసిల్దార్ రాంబాబు, ఎంపీటీసీ,లు గ్రామ సర్పంచ్,లు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## డక్కిలి మండంలో పేకాట రాయుళ్లు అరెస్టు

### గ్రామాలలో జూదాలు,కోడి వందెలు ఆడితే కఠిన చర్యలు తప్పవు :సబ్ ఇన్స్పెక్టర్ శివశంకర్ గౌడ్

సూర్య ప్రతినిధి డక్కిలి

తిరుపతి జిల్లా డక్కిలి మండలం దేవుళ్ళపల్లి గ్రామ శివారులో డంపింగ్ యార్డ్ వద్ద పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఎస్సై శివశంకర్, తన సిబ్బంది గురవయ్య, వెంకటేష్, మళ్ళి, తో కలిసి పేకాట స్దావరం పై దాడి నిర్వహించగా ఐదు మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 5,270 రూపాయలు నగదు సీజ్ చేసారు.ఈ సందర్భంగా ఎస్సై శివశంకర్ గౌడ్ మాట్లాడుతూ ముందుగా డక్కిలి మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిదంగా డక్కిలి మండలంలో సంక్రాంతి పండుగలకు కోడి పందెలు,జోధాలు,ఆడితే వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని,బయట ప్రాంతాలనుంచి వచ్చేవాళ్ళు వారి కుటుంబాలతో సంతోషంగా పండగలు జరుపుకోవాలని, పండగ సమయంలో చట్ట నిషేధమైన కోడి పందెలలో పట్టుబడితే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని డక్కిలి మండల ప్రజలకు సబ్ ఇన్స్పెక్టర్ శివశంకర్ గౌడ్ తెలియజేసేరు.



## వెంకటగిరి పట్టణంలో ఆక్రమ కట్టడాలును కూల్చివేత

### భారీగా పోలీసు బలగాలు మోహరింపు

సూర్య ప్రతినిధి – వెంకటగిరి టౌన్



ఆక్రమణలు కూల్చివేత అంటున్న అధికారులు, పక్కనే వున్న కట్టడాలు వదిలి తమవే కూలుస్తున్నారు అంటూ బాదితులు ఆందోళన ఇటీవల ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ చేసిన వ్యాఖ్యలు తో ఇప్పుడు భయాందోళన లో వైసిపి శ్రేణులు పట్టణంలో నీ 9 వ వార్డులో ఆక్రమణల తొలగింపులో తీవ్ర ఉద్రిక్తత, రాజకీయ కక్ష కారణంతోనే మా ఇల్లు తొలగిస్తున్నారంటు బాధితులు ఆవేదన చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని రోడ్ మార్జిన్ లో ఆక్రమించి కట్టిన అక్రమ కట్టడాలును జేసిబి సాయంతో కూల్చి వేసిన బిల్డింగులు, అధికారులు,బాదితులు నుండి ప్రతిఘటన ఎదురవుతుందనే ఉద్దేశ్యం తో భారీగా పోలీసు బలగాలు మొహరించి మరీ ఇళ్ళు కూల్చివేశారు, తమ చుట్టూ ఉన్న ఆక్రమణ లు కూల్చకుండా వైసీపీ పార్టీ వారిమనే కారణంతోనే తమ ఇళ్ళు కూల్చి వేస్తున్నారని బాధితులు అధికారులతో వాగ్వివాదానికి దిగారు, ఇటీవలే వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ వైసిపి పాలనలో ఐదేళ్లు టిడిపి పార్టీ కార్యకర్తలు నాయకులు తీవ్ర స్థాయిలో వేధింపులకు గురయ్యారని టిడిపి వారిని వేధించిన వారెవరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ఇప్పటికే వెంకటగిరి లో అక్రమ కట్టడాలు గుర్తించామని వాటిని త్వరలోనే కూల్చివేస్తామని ఎన్నికల్లో వైసీపీ పార్టీకి మద్దతు తెలిపిన వారు ఎవరు ఇప్పుడు టిడిపి పార్టీలో చేరేందుకు తన గడప తొక్కవద్దని సంచలన వ్యాఖ్యలు చేశారు,ఈ నేపథ్యంలో ఇప్పుడు వెంకటగిరి పట్టణంలో కూల్చివేతల మొదలు కావడం తో రాజకీయ కక్షలు మొదలయ్యాయని వైసిపి పార్టీ వారు ఆందోళన చెందుతున్నారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయశ్రీ

### - ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోరిక మేరకు డొక్కా సీతమ్మ పేరుపై మధ్యాహ్న భోజన పథకం

సూర్యప్రతినిధి – సూళ్లూరుపేటటౌన్



కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఇంటర్మీడియట్ విద్యార్థుల మధ్యాహ్న భోజనం పథకాన్ని సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ శనివారం సూళ్లూరుపేట జూనియర్ కాలేజిలో ప్రారంభించారు. ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన పథకం హై స్కూల్ కి పరిమితం కాకుండా ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఈ పథకం ద్వారా పోషక ఆహారాన్ని అందించడానికి, దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు పౌష్టికభోజన సౌకర్యం సరిగా ఉండక ఇబ్బంది పడుతూ ఉంటారని సదుద్దేశంతో ఇప్పుడు కొత్తగా మన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ముందుకు తీసుకువచ్చారు అని తెలిపారు.ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులు చుట్టుపక్కల దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఉదయాన్నే వచ్చి మధ్యాహ్నం భోజనానికి ఇబ్బంది పడతారు అని అంతేకాక వారి తల్లిదండ్రులు ఉదయాన్నే లేచి పనులకు వెళ్లిపోవడంతో వీరికి సరైన ఆహారం ఇవ్వలేరు అన్న ఉద్దేశంతో ఈ మధ్యాహ్నం భోజన పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది అని అన్నారు. ఇది మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయడం వల్ల పిల్లలు అందరు కూడా ధ్యాస చదువు మీద పెడతారని మంచి ఉద్దేశంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఈ పథకాన్ని రాష్ట్రం మొత్తం తీసుకొచ్చారు అని దానికి ఆయనకి అభినందనలు తెలియజేస్తున్నాను అని ఎమ్మెల్యే తెలిపారు. డొక్కా సీతమ్మ అనే ఆమె ఆకలితో వచ్చిన వారికి ఎల్లవేళలా భోజనం అందించేది కావున ఆమె పేరు ప్రజల్లో అలా ఉండాలి అనే గొప్ప ఉద్దేశంతో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం అని మన రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకానికి పేరు పెట్టింది మహోన్నత వాళ్ళ పేర్లు పెట్టాలని నాయకుల పేర్లు కాకుండా ఇలా గొప్ప వాళ్ళ పేర్లు పెట్టాలని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోరిక మేరకు నారా లోకేష్ బాబు అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ డొక్కా సీతమ్మ పేరు పెట్టి భోజన పథకాన్ని ముందుకు తీసుకువచ్చినందుకు ముందుగా వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని తెలియజేశారు. దీన్ని ఉపయోగించుకొని చదువుపై ధ్యాస ఉంచి నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు అని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఈ మధ్యన భోజన పథకాన్ని విద్యార్థులను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఆకుతోట రమేష్, కార్యదర్శి ఏజీ కిషోర్, తిరుమూరు సుధాకర్ రెడ్డి, శ్రీనివాసులు, శ్రీధర్ మాధవ నాయుడు అభిమానులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన సుగవాసి.బాలసుబ్రమణ్యం

సూర్య స్టాఫ్ రిపోర్టర్ – రాయచోటి


డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పటిష్టంగా అమలు చేయాలని రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి సుబ్రహ్మణ్యం విద్యాశాఖ, అధికారులను ఆదేశించారు. శనివారం రాయచోటి టౌన్, బంగ్లా దగ్గర ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని టీడీపీ ఇన్ ఛార్జి సుబ్రహ్మణ్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని పటిష్టంగా అమలు చేస్తోందని అధికారులందరూ ఈ పథకంపై ప్రత్యేక దృష్టిసారించి ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహార పదార్థాలను విద్యార్థులకు ఇవ్వాలన్నారు. విద్యార్థులు ఇష్టపడి భోజనం చేసేలా పథకాన్ని మరింత పటిష్టంగా అమలు చేయాలని సుబ్రహ్మణ్యం అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఉపాధ్యాయులు పాఠశాలల్లో మంచి పండుగ వాతావరణాన్ని ఏర్పాటుచేసి పిల్లలు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వంట సహాయకులు భోజనానికి ముందు వంట పాత్రలు, గిన్నెలు, గ్లాసులు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విద్యార్థులు భోజనం తిన్న తర్వాత గిన్నెలు, గ్లాసులు భోజనశాలను శుభ్రపచాలన్నారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం కళాశాల స్టూడెంట్స్ తో, ఉన్నత అధికారులతో, కాలేజ్ యజమానియంతో కలిసి భుజించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత అధికారులు,ఇంచార్జ్ కలెక్టర్, కాలేజ్ యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.



## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలి

- మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం ఇవ్వాలి
- రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

సూర్యప్రతినిధి – ములకలచెరువు



జిల్లాలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పటిష్టంగా అమలు చేయాలని రాష్ట్ర రవాణా, క్రీడా, యువజన సర్వీసుల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విద్యాశాఖ, అధికారులను ఆదేశించారు. శనివారం రాష్ట్ర మంత్రి మొలకలచెరువు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని పటిష్టంగా అమలు చేస్తోందని అధికారులందరూ ఈ పథకంపై ప్రత్యేక దృష్టిసారించి ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహార పదార్థాలను విద్యార్థులకు ఇవ్వాలన్నారు. విద్యార్థులు ఇష్టపడి భోజనం చేసేలా పథకాన్ని మరింత పటిష్టంగా అమలు చేయాలని మంత్రి అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.ఉపాధ్యాయులు పాఠశాలల్లో మంచి పండుగ వాతావరణాన్ని ఏర్పాటుచేసి పిల్లలు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పోషకాహార లోపాన్ని నివారించి, బడికి వస్తున్న పిల్లల సంఖ్యను పెంచేందుకు, పిల్లల మధ్య సామాజిక బంధాలను మెరుగుపరిచేందుకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేస్తున్నామని ఈ పథకంలో ఎటువంటి సమస్యలు వచ్చినా చర్యలు తప్పవని హెచ్చరించారు. వంట సహాయకులు భోజనానికి ముందు వంట పాత్రలు, గిన్నెలు, గ్లాసులు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విద్యార్థులు భోజనం తిన్న తర్వాత గిన్నెలు, గ్లాసులు భోజనశాలను శుభ్రపచాలన్నారు. వంట నిర్వాహకులు వంట నిర్వహణకు ముందు స్థానం చేసి యూనిఫామ్ ధరించి వంట చేయాలన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పటిష్టంగా అమలు చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు.



## పకడ్బందీగా పోలీసు కానిస్టేబుల్ నియామక దేహ ధారుడ్య పరీక్షలు

### - పర్యవేక్షించిన జిల్లా ఎస్పీవిద్యాసాగర్ నాయుడు

సూర్య క్రైం – కడప

పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా కడప ఉమ్మడి జిల్లా కు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు కడప నగర శివార్లలోని జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం(డి.టి.సి) లో దేహదారుడ్య పరీక్షలను అయిదవ రోజు శనివారం కడప జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పర్యవేక్షించారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షను పూర్తి చేసిన అభ్యర్థులకు ఫిజికల్ మెజర్ మెంట్, ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లకు ఉమ్మడి కడప జిల్లాలో 4,492 మంది అభ్యర్థులు పాల్గొంటున్నారన్నారు. అయిదవ రోజు శనివారం 600 మంది అభ్యర్థులకు గాను 373 మంది పరీక్షలకు హాజరయ్యారు. 229 మంది క్వాలిఫై అయ్యారు. ప్రతి రోజు అభ్యర్థులకు మొదటగా సర్టిఫికెట్స్ పరిశీలన, ఎత్తు, ఛాతీ వంటి ఫిజికల్ మెజర్ మెంట్స్ చేస్తారు. తర్వాత బయోమెట్రిక్ తీసుకుంటారు. దేహదారుడ్య పరీక్షలలో భాగంగా 1600 మీటర్లు, 100 మీటర్లు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహిస్తారన్నారు. దేహ దారుడ్య పరీక్షల దగ్గర ఎక్కడ కూడా ఎలాంటి ఆరోపణలు, పొరపాట్లకు తావు లేకుండా ఆధునిక ఆర్.ఎఫ్.ఐ.డి కంప్యూటరైజ్డ్ టెక్నాలజితో పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. డిజిటల్ గా, పారదర్శకంగా ఈవెంట్స్ నిర్వహిస్తున్నామన్నారు. దేహదారుడ్య పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు వెరిఫికేషన్ కోసం ఖచ్చితంగా ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరు కావాలని, నోటిఫికేషన్ వచ్చిన తర్వాత జారీ చేసిన లేటెస్ట్ కుల ధృవీకరణ సర్టిఫికెట్ , నాన్ క్రిమిలేయర్ సర్టిఫికెట్లు తీసుకురావాలన్నారు. వాటితో పాటు ఆధార్, స్టేజ్ -2, స్టడీ, మార్క్స్ లిస్ట్, అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు జిరాక్స్ సర్టిఫికెట్లు అటెస్ట్ చేసినవి తప్పనిసరిగా తీసుకుని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ప్రకాష్ బాబు , ఎఆర్ అడిషనల్ ఎస్పీ బి.రమణయ్య, డి.ఎస్పిలు, సి.ఐలు, ఆర్.ఐలు, ఎస్సైలు, ఆర్.ఎస్సైలు, ఐ.టి కోర్ టీమ్, డిపిఓ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.



## విద్యా ప్రమాణాల మెరుగుకు, సృజనాత్మకతకు నాణ్యమైన భోజనమే పునాది

- డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యార్థులందరూ వినియోగించుకోవాలి
- జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్

సూర్య ప్రతినిధి – రాయచోటి

విద్యా ప్రమాణాల మెరుగుకు, విద్యార్థులలో సృజనాత్మకతకు నాణ్యమైన భోజనమే పునాది అని జిల్లా సంయుక్త కలకల ఆదర్శ రాజేంద్రన్ పేర్కొన్నారు. శనివారం ఉదయం రాయచోటి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకాన్ని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ.... నూతన ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత విద్యా శాఖలో పెను మార్పులు వచ్చాయని అందులో భాగమే జూనియర్ కళాశాల విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందివ్వడం అన్నారు. చదువుకునే విద్యార్థులు బాగా చదువుకోవాలంటే నాణ్యమైన భోజనం ఎంతో అవసరమని దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిందని పేర్కొన్నారు. వారంలో ఆరు రోజుల పాటు ఈ భోజన పథకాన్ని అమలు చేస్తున్నామని, అందులో ఐదు రోజులు పాటు మధ్యాహ్నం పూట గుడ్డును విద్యార్థులకు అందజేయబడుతుందని, దానితోపాటు రాగి జావా కూడా అందించబడుతుందని పేర్కొన్నారు. రాయల సీమ, కోస్తా ఆంధ్ర తదితర ప్రాంతాల పిల్లలు తినే విధంగా అక్కడి పరిస్థితుల బట్టి భోజనాలను తయారు చేస్తున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం సరిగా అమలు అవుతోందా లేదా అనే పర్యవేక్షణ కోసం నూతనంగా ఏర్పాటు చేసిన మొబైల్ అప్లికేషన్ కూడా రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ అధికారులకు అందజేసిందని పేర్కొన్నారు. తాను చదువుకునేటప్పుడు ఇంటి నుంచి భోజనాన్ని తీసుకువచ్చే వాడినని అటువంటి ఇబ్బందులు ఏమీ లేకుండా రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని జూనియర్ కళాశాల విద్యార్థుల స్థాయి వరకు అందిస్తోందని పేర్కొన్నారు. ఈ పథకాన్ని విద్యార్థిని విద్యార్థులు అందరూ ఉపయోగించుకొని విద్యార్థులందరూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా సంయుక్త కలెక్టర్ స్వయంగా భోజనాన్ని వడ్డించి, కళాశాల లోనే భోజనం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి కృష్ణా నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేకతలు తీసుకుంటాం : రాష్ట్ర మంత్రి రాంప్రసాద్ రెడ్డి

సూర్య ప్రతినిధి – రాయచోటి రూరల్



రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, క్రీడా, యువజన సర్వీసుల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రామాపురం మండలం, కుమ్మరపల్లె గ్రామంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గ్రామంలో వేసిన బోరుకు నూతన మోటార్ బిగించి స్విచ్ ఆన్ చేసి గ్రామానికి నీటి సరఫరా చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... కుమ్మరపల్లి గ్రామంలో చాలా రోజులుగా నీటి సమస్య అధికంగా ఉండేదని దీంతో బోరు వేసి మోటార్ బిగించి నేడు గ్రామానికి నీరు సరఫరా చేయడం జరిగిందన్నారు. రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు మండలాలలో పర్యటించి నీటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించాలని వారికి సూచించడం జరిగిందన్నారు. దీంతో నీటి సమస్య ఉన్న గ్రామాలలో ప్రాధాన్యత క్రమంలో బోర్లు వేసి పైప్ లైన్ ద్వారా గ్రామాలకు నీటి సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో ప్రతి గ్రామంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

## మంత్రి సొంత నిధులతో రాజులకాలనీ నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

సూర్య ప్రతినిధి – రాయచోటి



రాష్ట్ర రవాణా, క్రీడా, యువజన సర్వీసుల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తమ సొంత నిధులతో రాయచోటి మండల పరిధిలోని రాజులకాలనీలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారు. రాయచోటి మండలం, చెన్నముక్కపల్లె, రాజులకాలనీలో నీటి సమస్య ఉందని ఆ గ్రామ ప్రజలు శనివారం మంత్రికి తెలపగా అప్పటికప్పుడే మంత్రి తమ సొంత నిధులతో గ్రామానికి పైపులైన్ వేసి శాశ్వత నీటి సమస్య పరిష్కరించడం జరిగింది. దీంతో రాజులకాలనీ గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత నీరస సమస్య పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్న మన్నారు. దీంతో ప్రాధాన్యత క్రమంలో ప్రతి గ్రామాలలో నూతన బోర్లు వేసి మోటర్లు బిగించి గ్రామాలకు నీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రాజులకాలనీలో చాలా రోజుల నుంచి నీటి సమస్య ఉందని తమ దృష్టికి తీసుకురావడంతో వెంటనే నీటి సమస్య పరిష్కరిస్తున్నామన్నారు. రానున్న రోజులలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో శాశ్వత నీటి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.


## ఉపాధి కల్పించాలని మంత్రి కి మహిళ వినతి - హామీ ఇచ్చిన మంత్రి

సూర్యప్రతినిధి – రామాపురం



రాష్ట్ర రవాణా, క్రీడా, యువజన సర్వీసుల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రామాపురం మండలం పర్యటన సందర్భంగా కుమ్మరపల్లి గ్రామానికి చెందిన ఓ మహిళ తన భర్త పూర్తి అనారోగ్యానికి గురి కావడంతో తమకు జీవనాధారం కష్టంగా ఉందని తనకు ఏదైనా ఉపాధి కల్పించాలని మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి ని కోరారు. దీంతో వెంటనే స్పందించిన మంత్రి ఆమెకు తప్పకుండా ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## నేటి నుంచి కుప్పంలో సీఎం చంద్రబాబు పర్యటన



సూర్య ప్రతినిధి – కుప్పం

ఏపీ సీఎం చంద్రబాబు ఆదివారం నుంచి 3 రోజులు కుప్పంలో పర్యటించనున్నారు. ఈ క్రమంలో నేటి నుంచి మూడు రోజులు(5,6,7 తేదీల్లో) సొంత నియోజకవర్గం కుప్పంలో సీఎం పర్యటన కొనసాగించనున్నారు. ఈ నేపథ్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. డ్వాక్రా సంఘాలతో సమావేశం కానున్నారు. ఈ క్రమంలో పలు ప్రారంభోత్సవాలు, యువతతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఈనెల 6న మధ్యాహ్నం 12 గంటలకు ద్రవిడియన్ యూనివర్సిటీలో స్వర్ణ కుప్పం విజన్ 2029 కార్యక్రమంలో పాల్గొననున్నారు. కుప్పంను 100 శాతం సోలార్ పవర్‌గా మార్చే ప్రణాళిక పై మాట్లాడనున్నారు. అలాగే ప్రకృతి వ్యవసాయం పై పైలట్ పాజెక్టులకు సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టనున్నారు. కుప్పం పర్యటన ముగించుకుని ఈ నెల 8వ తేదీన ప్రధాని పర్యటన లో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు.

## ఏకే సోలార్ ఏజెన్సీస్ ను ప్రారంభించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి



సూర్యప్రతినిధి – రాయచోటి టౌన్

రాష్ట్ర రవాణా, క్రీడా, యువజన సర్వీసుల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం రాయచోటి పట్టణంలోని జామియా మసీద్, తానా సర్కిల్ నందు నూతనంగా ఏర్పాటుచేసిన ఏకే సోలార్ ఏజెన్సీస్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... రాయచోటి పట్టణంలో సోలార్ ఏజెన్సీస్ ఏర్పాటు చేయడం ఎంతో శుభప్రధమన్నారు. ప్రజలు తమ ఇంటి పరిసర ప్రాంతాలలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసి సోలార్ విద్యుత్ ను వినియోగించాలన్నారు. సోలార్ విద్యుత్ వాడటం వల్ల ప్రతి ఒక్కరు డబ్బు ఆదా చేయవచ్చునన్నారు.

## మంత్రి లోకేష్ చొరవతో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం

### - అన్ని సౌకర్యాలతో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనపథకాన్ని ప్రారంభించిన చమర్తి

సూర్య ప్రతినిధి – రాజంపేట



రూ.1400కోట్ల రూపాయల వ్యయంతో కూటమి ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనపథకాన్ని నేడు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించింది. రాజంపేట ఉర్దూ జూనియర్ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అన్ని వసతులు కలిపించే ఉద్దేశ్యంతో పౌష్టికాహారం అందించాలని డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ప్రారంభించారన్నారు. విద్యార్థులకు భోజనం వడ్డించి,వారితో పాటు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెదేపా అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు,పట్టణ తెదేపా ప్రధాన కార్యదర్శి అబూబకర్ మండెం, రాజంపేట పార్లమెంట్ తెదేపా కార్యదర్శి కొవ్వూరు సుబ్రమణ్యం నాయుడు,పట్టణ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్.కె.కరీం, మల్లెల సురేంద్ర,గుల్జార్ బాష,ఉర్దూ స్కూల్ కమిటీ చైర్మన్ అబ్దుల్ వాహిద్,ముని బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి

- మధ్యాహ్న భోజన పథకాన్ని పగడ్బందీగా అమలు చేయాలి
- టిడిపి నేత డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

సూర్య ప్రతినిధి – రాయచోటి



డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పకడ్బందీగా అమలు చేయాలని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి. లక్ష్మీప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రాయచోటి పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాలలో టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని పటిష్టంగా అమలు చేస్తోందని మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం ఇవ్వాలన్నారు. వంట సహాయకులు భోజనానికి ముందు వంట పాత్రలు, గిన్నెలు, గ్లాసులు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విద్యార్థులు భోజనం తిన్న తర్వాత గిన్నెలు, గ్లాసులు భోజనశాలను శుభ్రపచాలన్నారు. వంట నిర్వాహకులు వంట నిర్వహణకు ముందు స్థానం చేసి యూనిఫామ్ ధరించి వంట చేయాలన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు విద్యాశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.

Printed and Published owned by Meegada Veerasatya Printed at Surya Publications D.No-60-3-28,Vaishnavi Elite, Road No.5 Bus route, Sunnapu Battila centre, Moghalarajapuram, Vijayawada-520010, AndhraPradesh. and Published from D.No-60-3-28, Road No.5 Bus route, Sunnapu Battila centre, Moghalarajapuram, Vijayawada-520010, RNI Regd No. APTEL/2008/22796, Editor:Meegada Veerasatya, Executive Editor : Kanneganti Sajjanarao, Email Id:Suryatelugudaily7@gmail.com,Ph:9948036048,Vijayawada.